మెయిల్ ఆది వారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
6-8-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 188 పేజీలు: 12 వెల: 6.50

ఆర్టికల్ 370 రద్దుకు ఐదేళ్లు పూర్తి

సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్ 9లో



## ప్రధాని షేక్ హసీనా రాజీనామా

### బంగ్లాదేశ్‌లో సైనిక పాలన

### మిలిటరీ హెలికాప్టర్‌లో దేశం వీడిన ప్రధాని

### పాలనా పగ్గాలు చేపట్టిన ఆర్మీ చీఫ్

**ఢాకా, ఆగస్టు 5:** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరవీరుల కుటుంబాల్లోని వారికి ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లపై అట్టుడికిపోయిన బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ అమలవుతోంది. రానురాను తీవ్రతరం కావడంతో బంగ్లాదేశ్‌లో ఆర్మీ చీఫ్ పాలన పగ్గాలుచేపట్టారు. తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించిన ఆర్మీచీఫ్ 45 నిమిషాలు గడువు ఇచ్చి షేక్ హసీనాను దిగిపోవాలని హుకుం జారీచేసారు. దీనితో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేసి తన సోదరితో కలిసి మిలిటరీ హెలికాప్టర్‌లో గుర్తుతెలీని సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయారు. ఆందోళన ప్రారంభంనుంచి నేటివరకూ 300 మందివరకూ చనిపోయారు. వందలాది మంది గాయాలపాలయ్యారు. దీనితో మిలిటరీ పాలన తప్పదని ముందుగానే ఊహిం చిన హసీనా ముందురోజే కర్ఫ్యూ విధించారు. ఇందుకోసం సైన్యాన్ని కూడా అప్రమత్తంచేసారు. >>2



సిఎం చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

## రిజర్వాయర్లు నింపేందుకు సమగ్ర ప్రణాళిక

### ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో మొదటి స్థానానికి రావాలి

### నదుల అనుసంధానం తప్పనిసరి: కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం జాతీయ స్థాయిలో మొదటిస్థానంలో ఉండాలని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం ఎపి సచివా లయంలో రెండురోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన వివిధ ప్రభుత్వరంగ శాఖలకు సంబంధించి సమీక్షను వరుసగా నిర్వహించారు. ఆయా అంశాలపై కలెక్టరు అత్యంత శ్రద్ధను చూపిస్తూ, ప్రతి అంశంపైన పూర్తి అవగాహనతో కార్యచరణ చేపట్టాలన్నారు. పలు రంగాలపై సోమవారం సాయంత్రం వరకు చంద్రబాబు సమీక్షలు వరుసగా నిర్వహిస్తూ ఆయా శాఖల అధికారుల ద్వారా కలెక్టర్లుకు సమగ్ర సమాచారాన్ని తెలిపారు. పెండింగులో ఉన్న రైల్వే క్రాసింగ్‌లు, పై ఓవర్ల నిర్మాణంపై దృష్టి పెట్టాలని 2014-19 మధ్య ఈజ్ ఆఫ్ డూయింగ్ లో మొదటి యేడాది తప్ప మిగతా 4 ఏళ్ల మొదటి స్థానంలో ఉన్నాం. రోడ్ల నిర్మాణానికి సంబంధించి అటవీ శాఖ నుండి ఎక్కువగా కాలయాపన జరుగుతోంది.

అడవులు తవ్వుకుపోయినప్పుడు స్తబ్దుగా ఉన్నారు. రోడ్ల నిర్మాణం కోసం ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటు న్నారు. పరిశ్రమలకు కేటాయించాల్సిన భూము లను ప్రచారం కోసం ఇళ్ల స్థలాల కేటాయించారు. ఏపీఐఐసీలోనూ అక్రమాలు జరిగాయి. పోర్టుల నిర్మాణంలో టిడిపి హయాంలో పిపిపి తీసుకొస్తే గత ప్రభుత్వం ఇపిపి విధానం తీసుకొచ్చింది. పోర్టులు త్వరితగతిన పూర్తవ్వాలి. 9 ఫిషింగ్ హార్బర్లు పూర్తి చేయాలి. 4 కొత్త పోర్టులు వస్తు న్నాయి. మరో 3 విమానాశ్రయాలు వస్తాయి. మొత్తం 10 ఎయిర్ పోర్టుల నిర్మాణం పూర్తవ్వాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో నెంబర్ వన్ గా ఉండాలి. గత ప్రభుత్వ దుర్మార్గ చర్యలతో రాష్ట్రానికి చెందిన వారు కూడా పెట్టుబడులు పెట్టకుండా పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. ఏ ప్రాజెక్టైనా ఆలస్యం అయితే ఖర్చు అదనం అవుతుంది. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ఉండకూడదు. విద్యుత్ సంస్కరణలు తెచ్చింది టిడిపినే. కొరత విద్యుత్‌ను అధికమించి మిగులు విద్యుత్ సాధించాం. కానీ తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలతో మళ్లీ కోతలు వచ్చాయి. పగటి పూటే రైతులకు విద్యుత్ అందించాలి. విద్యుత్ వాహనాలు వినియోగం పెరగాలి. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారులకు సంబంధించి ఒక్క ఫిర్యాదు కూడా నాకు రాకూడదు. హ్యాండ్లూమ్స్‌ను ప్రమోట్ చేయాలి. ఈ నెల 7వ తేదీన చేనేత దినోత్సవాన్ని చీరాలలో నిర్వహిస్తాం. టాటా సంస్థతో మంగళగిరి చేనేతలు ఒప్పందం కుదుర్చుకుని విక్రయాలు చేస్తున్నారు. ప్రతి నీటి బొట్టును మనం వినియో గించు కోవాలి, తక్కువ నీటి వినియోగం, ఎక్కువ దిగుబడిని ఇచ్చే పంటలను ప్రోత్సహించాలి. ప్రతి ఎకరాకు నీరు అందాలి.

**నదుల అనుసంధానం జరగాలి**

జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 ముఖ్య నదులైన కృష్ణా గోదావరి, పెన్నా, నాగావళి, వంశధారలు >>2



బాబు సిఐడి పిటిషన్‌పై

## సుప్రీం విచారణ వాయిదా

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ 'స్కాం కేసులో టిడిపి అధినేత .అప్పటి విపక్షనేత,ఇప్పటి సిఎం నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలంటూ ఎపి సిఐడి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ సాగింది. ఈ కేసులో తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది న్యాయస్థానం ప్రభుత్వం తరపు న్యాయవాది మారినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు న్యాయ వాదులు. ప్రభుత్వం నుంచి తగిన సూచనలు తీసుకోవాల్సి ఉన్నందున విచారణ వాయిదా వేయాలని కోరారు చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా. లూథ్రా విజ్ఞప్తితో తదుపరి విచారణ రెండు వారాల పాటు వాయిదా వేసింది జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతోకూడిన ధార్మసనం. కాగా, గత ప్రభుత్వ హయాంలో ఎపి స్కిల్ వ్యవహారంలో చంద్రబాబుపై ఎపిసిఐడి కేసులు నమోదు చేసింది. ఆ కేసులో అరెస్ట్ అయిన చంద్ర బాబు 50రోజు లకు పైగా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ కొన్ని రోజుల తర్వాత పూర్తిస్థాయి బెయిల్ మంజూరుచేసింది ఎపి హైకోర్టు.దీంతో చంద్రబాబుబెయిల్‌ను రద్దు చేయా లంటూ ఎపిసిఐడి సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



## పరారీలోనే గనుల శాఖ ఎండి

### వెంకటరెడ్డి కోసం గాలిస్తున్న ప్రత్యేక బృందాలు

### రూ.1200 కోట్లు ఎన్‌ఒసిపై ఎసిబి ఆరా


### మాతృసంస్థకు సమాచారమిచ్చిన ప్రభుత్వం

**రాజంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త :** గనుల శాఖలో అవినీతి పాల్పడినట్లు గుర్తించిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసినప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన ఆ శాఖ ఎండి వెంకట్‌రెడ్డిని గాలించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అదేవిధంగా ఈ శాఖలో అవినీతి ఏమేరకు జరిగిందన్న అంశంపై లోతుగా దర్యాప్తును ఎసిబి అధికారులు చేపట్టారు. ఇప్పటికే రికార్డులు స్వాధీనం చేసుకున్న అధికారులు వెంకటరెడ్డి హయాంలో జరిగిన లావాదేవీలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా ఒక సంస్థకు వందల కోట్ల రూపాయల అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు.

ఈ సంస్థ వల్ల ఎపిఎండిసికి సుమారు 12వందల కోట్లు నష్టం కలిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అయితే ఇన్ని అవకతవలకు పాల్పడిన సంస్థ గుత్తేదారులకు ఎన్‌ఒసి ఇవ్వడంపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఈ సంస్థతో జరిపిన లావాదేవీల్లో వందల కోట్లు చేతులు మారాయని అధికారులు అనుమానిస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో కొందరు రాజకీయ ప్రతినిధుల ప్రాబల్యంతో వెంకటరెడ్డి అవినీతికి పాల్పడినట్లు అధికారులు సమాచారాన్ని సేకరించారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తే అనేక కుంభకోణాలు బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. గనుల శాఖలో అవినీతి భారీ ఎత్తున జరిగిందన్న సమాచారం అందటంతో రాష్ట్ర ప్రభుత్వం వెంకటరెడ్డి సస్పెండ్ చేసింది. ఇసుక తవ్వకాలు, విక్రయాలు, టెండర్లు, ఒప్పందాలు ఇలా అన్ని దశల్లోనూ అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు లభించాయి. ప్రైవేటు సంస్థలకు కావలసినంత లబ్ధి చేకూర్చడం ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం కలిగించారన్న కారణాలతో ఆయనను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ గత బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇండియన్ కోస్టుగార్డులో సివిలియన్ స్టాఫ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న వెంకటరెడ్డిని గత ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటేషన్‌పై ఆంధ్రకు రప్పించి ఎపి గనుల శాఖ డైరెక్టర్ నియమించింది. అతి తక్కువ కాలంలోనే ఆయనను ఏకంగా గనుల శాఖ ఎండీగా పోస్టింగ్ ఇచ్చింది. వాస్తవానికి వెంకటరెడ్డి డిప్యూటేషన్ గత నెల 31వ తేదీతో ముగుస్తుంది. దీనితో ఆయననను తిరిగి కొనసా గించడం కాని, లేక మాతృసంస్థకు రిపోర్టు చేయాలని గాని ఆదేశించాలి. ఈ తరుణంలో ఆయన అవినీతికి పాల్పడినట్లు గుర్తించి సస్పెండ్ చేయడంతో ఆయన తిరిగి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ఆయన ప్రభుత్వ శాఖలో అవినీతికి పాల్పడినట్లు గుర్తించామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కోస్టు గార్డ్సు డిజీకి లేఖ రాశారు.

కాగా రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఉల్లంఘన పై రాష్ట్ర ప్రభుత్వం గత బుధవారమే సుప్రీం కోర్టులో అఫడివిట్ దాఖలు చేసింది. అనేక రీచ్‌లలో జరి గిన అక్రమాలు, ప్రభుత్వ ఉల్లంఘనలు నిజమవ డంతో గనుల శాఖ ప్రభుత్వానికి నివేదికకు అఫడవిట్ జత చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గనుల్లోను. ఇసుక రీచ్‌లలో జరి గిన అక్రమాలతో వెంకట్‌రెడ్డికి ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక వివరాలు సేకరించినట్లు సమాచారం. నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిన దృష్ట్యా హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇసుక నుంచి ముగ్గురాయి తవ్వకాల వరకు ప్రతి అంశంలోను అవి >>2



పవన్ కల్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

## వికసిత్ ఆంధ్రప్రదేశ్‌కు సహకరించండి

### ప్రజలకు అధికారులు జవాబుదారులుగా ఉండాలి

### కలెక్టర్ల సదస్సులో ఉప ముఖ్యమంత్రి పవన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఎటువంటి సందర్భంలోనైనా తమకు అండగా ఉంటుందనే బలీయమైన విశ్వాసం ప్రజల్లో ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలు మనపై పెట్టు కున్న నమ్మకానికి తగిన న్యాయం చేయాలన్నారు. వారికి ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయ డంలో ప్రభుత్వానికి అధికారులు అండగా నిలవాలన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నామన్నారు. ఎపి సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్ల సదస్సు సోమవారం ప్రారంభమైంది.ఈ సదస్సులో పవన్ కల్యాణ్ సందేశమిస్తూ వ్యవస్థలను బతికించాలనే ఉద్దేశంతోనే >>2



## వయనాడ్‌లో 365కు పెరిగిన మరణాలు

**తిరువనంతపురం, ఆగస్టు 5:** వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ విషాదంలో మృతుల సంఖ్య 365కు చేరుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మృతుల్లో 30 మంది చిన్నారులున్నారు. మరో 206 మంది గల్లంతయ్యారని, వారిని వెతికేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఆరో రోజు సహాయక చర్యల్లోనూ మృతదేహాలు లభ్యమవుతున్నాయే తప్ప సజీవంగా ఎవరూ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు 148 మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. గాలింపు చర్యలను సోమవారంతో ముగిస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. 93 పునారావాస కేంద్రాల్లో 10 వేల మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. కాగా, కేరళలో వరద, భారీ వర్షాలు ఇంకా భీభత్సం సృష్టిస్తున్నాయి. సూచిపారా ప్రాంతంలో వరదలో చిక్కుకుపోయిన అయిదుగురు వ్యక్తులను కాపాడినట్లు వాయుసేన తెలిపింది. వయనాడ్ విషాదం గురించి పోలీసులు, అగ్నిమాపక శాఖ, విపత్తు నిర్వహణ విభాగాలకు తొలుత సమాచారం అందించిన మహిళ నీతూ జోజో కూడా వరదలో కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించడం సాధ్యం కాదని బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వి.మురళీ ధరన్ అన్నారు. కేంద్ర మంత్రి సురేష్ గోపి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## రెవెన్యూ ప్రక్షాళన తప్పదు

### 'గిరిజన' స్థితిగతులపై సమగ్ర సర్వే

### 80% భూ సంబంధిత ఫిర్యాదులే

### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ.ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతున్న రెండు రోజుల జిల్లా కలెక్టర్ల సదస్సులో సోమవారం రెవెన్యూ, స్టాంపులు,రిజిస్ట్రేషనుల మంత్రి అనగాని సత్యనారా యణ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న సమస్యల్లో 80శాతం రెవెన్యూ సంబంధిత అంశాలేనన్నారు.రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసారన్నారు.మొత్తం వ్యవస్థను మార్చు కోవాల న్నారు. స్వార్థం కోసం గత పాలకులు ఎన్నో అరాచకాలు చేసారన్నారు.అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు.నిర్వీర్యమైన వ్యవస్థలను చక్కదిద్దాల్సిన అవసరముందన్నారు. ప్రజల హక్కులన్నీ నిర్వీర్యం చేసేలా తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.ఈ నెలలోనే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తున్నామన్నారు.

రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజాహితమైన పరిపాలన చేస్తామన్నారు.జిల్లా పరిపాలన నిర్వహణలో పట్టుగొమ్మలు కలెక్టర్లు అన్నారు.ఇటీవలే 7శ్వేతపత్రాలు విడుదల చేయడం జరిగిందన్నారు.జిల్లాల్లో ఫ్రీహోల్డ్(యాజమాన్య హక్కులు కల్పించిన) భూముల రిజిస్ట్రేషన్స్ (గిఫ్ట్, సేల్) పరిశీలించాలన్నారు.అసైన్డ్ భూములు,ఇనాం సర్వీస్ తదితర భూములపై గత ప్రభుత్వం పాటిం చిన విధానాలను పునఃపరిశీలించాలన్నారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖల అధికారుల మధ్య సమ న్వయం ఉండాలన్నారు.

అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఒక్క రోజులోనే 90శాతంకుపైగా పంపిణీ చేసామన్నారు. వ్యవస్థను పాడు చేస్తే ఆ వ్యవస్థే వారిని తినేస్తుంది. అన్నదానికి గత పాలకుడే సాక్ష్యం అన్నారు.క్షేత్రస్థాయిలో అన్ని సమస్యలు పరిష్కరించుకుని ముందుకెల్దామన్నారు. భూముల సమస్యల పరిష్కారించుకుని ముందుకు వెళ్దామ న్నారు. రాబోయే తరాల గుర్తించి ఆలోచించే రాజ నీతిజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ న్నారు. ఆయన మార్గదర్శనంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలుస్తోందన్నారు. ఏపీలో జిల్లాకలెక్టర్లు సదస్సు ప్రారంభ >>2



## భద్రతపై హైకోర్టులో జగన్ పిటిషన్

**విజయవాడ,ఆగస్టు5,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత భద్రతపై హైకోర్టులో మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. తనకు గతంలో ఉన్నట్లుగానే సెక్యూరిటీని కొనసా గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని జగన్ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో కోరారు.కూటమి ప్రభుత్వం తన వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏకపక్షంగా తొలిగించిందని తెలిపారు. తనను అంతమొందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పిటిషన్‌లో జగన్ ఆరోపిం చారు. తనకు ప్రాణహని ఉన్న అంశాన్ని పరిశీ లించకుండా ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిం చిందని హైకోర్టులో దాఖలు చేసిన ఫిర్యాదులో వివరించారు.తనకు భద్రతను తొలిగించడాన్ని బట్టి గమనిస్తే తనపై ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా కక్షసాధింపు చర్యలను ప్రేరేపిస్తోందని అభియోగిం చారు.తనకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ కారు సరిగ్గా లేదని వివరించారు. జగన్ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.

మద్రాస్ ఐఐటికి కృష్ణా చివుకుల భూరి విరాళం 9లో

# హసీనా రాజీనామా

>> అయినా కూడా ఆందోళనకారులు మరింతరెచ్చిపోయి హసీనా ప్యాలెస్‌వైపు దూసుకురావడం, ఆమె నివాసాన్ని కూడా ధ్వంసంచేయడం, తగులబెట్టడం వంటి పనులకు పాల్పడటంతో పరిస్థితి చేజారిపోతోందని గ్రహించిన ఆర్మీచీఫ్ అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించిన తర్వాత హసీనాను గద్దెదిగిపోవాలని కోరారు. అందుకు అనుగుణంగానే ఆమె రాజీనామాచేసి వెళ్లిపోవడం జరిగింది. ప్రధాని అధికారిక నివాసం గనభబన్‌నుంచి వెళ్లిపోయారు. 76 ఏళ్లప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌లో అప్రతిహతంగా పాలన కొనసాగించారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరుల కుటుంబాల్లోని వారికి 30శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపైనే ఈనిరసనలు వెల్లువెత్తాయి. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగాపోరాడి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం తెచ్చినవారికి ఈ రిజర్వేషన్లు ఉంటాయని షేక్ హసీనా ప్రకటించారు. నిరసనకారులు అధికార పార్టీ ఆవామి లీగ్‌పార్టీ కార్యాలయాన్ని కూడా దగ్ధం చేసారు. ప్రస్తుతకోటాకు భిన్నంగా మెరిట్ ఆధారిత రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళన కారులు డిమాండ్‌చేస్తున్నారు.

**ఏమిటీ కోటా...?**

వాస్తవానికి ఈ రిజర్వేషన్ల కోటా 1972లోనే ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రద్దుచేసి మజల్లీ 2018లో పునఃప్రారంభించారు. ఈ రిజర్వేషన్ వల్ల ఆవామీ లీగ్ మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ఇతర అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు రావడంలేదని, రానీయడంలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రధాని హసీనా చేసిన బహిరంగ సభల్లో వ్యాఖ్యలు ఇందుకు మరింత ఆజ్యంపోసాయి. దీనితో నిరసనకారులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేసారు.కోటా వ్యతిరేక ఉద్యమం కాస్తా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారిపోయింది. ఈ ఉద్యమానికి అన్ని రంగాలు మద్దతిచ్చాయి. దీనితో హసీనా రాజీనామాచేయాలన్న డిమాండ్‌కూడా మరింతపెరుగుతూ వచ్చింది. 2009 నుంచి బంగ్లాదేశ్‌ప్రధానిగా కొనసాగుతున్న హసీనా వరుసగా నాలుగో సారి కూడా ఎన్నికయ్యారు. ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ ఎన్నికలను బహిష్కరించింది. ప్రభుత్వ సంస్థలు, విభాగాలను తొక్కిపెట్టి అణిచివేస్తున్నదని, ఎన్నికలు ఏకపక్షమని నిరసన తెలుపుతూ బహిష్కరించింది. రానురాను ఆందోళతీవ్రతరం కాసాగింది. ఢాకా మార్చ్‌తో మరింత ఉధృతంగా మారింది. ప్రజాప్రతిని ధుల ఇళ్లు, 20 అవామీ లీగ్ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై దాడులుచేసారు. అవామీలీగ్ నాయకులు, మద్దతు దారులు, నిరసనకారులమధ్య హింసాత్మక ఘర్షణలు పెచ్చుమీరాయి. దీనితోప్రభుత్వం నిరవధిక కర్ఫ్యూ విధించింది. అయినా కూడా నిరసనకారులు హైవేలన్నింటినీ బ్లాక్‌చేసారు. సహాయనిరాకరణ ఉధృతంచేసారు. 4జిసేవలను స్తంభింపచేసారు. ఇంటర్నెట్ పూర్తిగా కట్‌చేసారు. సుప్రీంకోర్టు కోటాను రద్దుచేయడంతో కొంతమేర ఉపశమనం కలిగినా నిరసనలు మాత్రం మళ్లీ ఉధృతం అయ్యాయి. దీనితో ఇక ప్రధాని హసీనా రాజీనామాచేయడం, అదృశ్య ప్రాంతానికి వెళ్లిపోవడం అనివార్యం అయింది.

## హిండన్ ఎయిర్‌బేస్ నుంచి లండన్‌కు హసీనా

**న్యూఢిల్లీ,ఆగస్టు 5:** బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా భారత్ మీదుగా లండన్ వెళ్లేందుకు మార్గం సులభతరంచేసుకున్నారు. ఢాకా నుంచి ఆమె బయలుదేరిన ఆర్మీ హెలికాప్టర్ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఉన్న హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగింది. అక్కడినుంచే ఆమె నేరుగా లండన్‌కు ప్రత్యేక విమానంలో వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. 76 ఏళ్ల హసీనా కోటా రిజర్వేషన్ మంటలతో రాజీనామా ఆపై దేశం వీడిన సంగతి తెలిసిందే. హిండన్ ఎయిర్‌బేస్‌లో దిగిన తర్వాత కొద్దిసేపు మాత్రమే ఆగిన ప్రధాని షేక్ హసీనా వెనువెంటనే లండన్‌కు వెళ్లనున్నట్లు అధికారులు సైతం చెపుతున్నారు. ఇదిలా ఉంటే ప్రధానిగా షేక్ హసీనాకు 45 నిమిషాలుమాత్రమే గడువు ఇచ్చి రాజీనామా చేయాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకర్ ఉజ్ జమాన్ ఆదేశాలుఇవ్వడంతో ఆమె రాజీనామాచేసి నివాసంనుంచే నేరుగా హెలి కాప్టర్‌లో సురక్షిత ప్రాంతానికి ఆమెసోదరి షేక్ రెహానాతో కలిసి వెళ్లిపోయారు. అక్కడి నుంచి హిండన్ ఎయిర్‌బేస్‌కు చేరుకున్నారు. తదనంతరం అక్కడినుంచే లండన్‌కు వెళ్లిపోయారని అంచనా. పాలన పగ్గాలుచేపట్టిన ఆర్మీచీఫ్ వకర్ ఉజ్ జమాన్ మాట్లాడుతూ అన్ని ప్రతిపక్ష నేతలతో మాట్లాడానని, తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని, ప్రజల ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణకు కట్టుబడిపనిచేస్తామని ఆర్మీచీఫ్ బదులిచ్చారు. అయితే ఆందోళనకారులు హింసను వీడాలని, వారి డిమాండ్లను భర్తీచేస్తామన్నారు.



సోమవారం ఫిజి పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎయిర్‌పోర్టులో స్వాగతం చెబుతున్న దృశ్యం

# సమగ్ర ప్రణాళిక

>> న్నాయి. 35 చిన్న నదులున్నాయి. అదే విధంగా 38,422 మైనర్ ఇరిగేషన్ వనరులున్నాయి.మొత్తంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో 4 కోట్ల ఎకరాల ఆయకట్టు ఉంది. రిజర్వాయర్లు, చెరువులను నింపేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి.ప్రస్తుత వర్షాకాల/ వరద సీజన్‌లో ముందుగా వరద నీటిని వృథా కాకుండా మనం రిజర్వాయర్లను, చెరువులను నింపేందుకు సిఇలు, ఎస్ఇలతో సమీక్షించాలి. వరద నీటిని ఒడిసినట్టి తక్షణమే ఎగువన ఉన్న రిజర్వాయర్లను నింపాల్సిన అవసరం ఉంది. కాలువలకు నీటి విడుదల ప్రక్రియను కలెక్టర్లు సునిశితంగా పరిశీలించాలి. తదనుగుణంగా సకాలంలో నిర్ణయిలు తీసుకోవాలి. ఈ ప్రక్రియలో నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్, ఆర్ డబ్ల్యూఎస్ తదితర శాఖలు పాలు పంచుకోవాలి. డ్రోన్‌లను పెట్టి కెనాల్స్, ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి.ఏ ఒక్క వ్యక్తి తప్పు చేసినా విఫలం అయినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులకు చురకలు అంటించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇక, అటవీ శాఖ అధికారుల తీరుపై చంద్రబాబు ఆసక్తికర కామెంట్లు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో అటవీ శాఖ అధికారుల తీరును ప్రస్తావిస్తున్నానన్న సీఎం. అటవీ శాఖ వద్ద భారీ ఎత్తున ఫైళ్లు పెండింగులో ఉన్నాయన్నారు. అటవీ సంపదను దోచుకెళ్తోంటే చూస్తూ ఉంటున్న అటవీ అధికారులు..ఓ రోడ్ నిర్మించాలంటే మాత్రం అనుమతులివ్వడం లేదన్నారు. విద్యాశాఖ సమీక్షలో నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్రాప్ అవుట్ సంఖ్య జీరోకు చేరాలి. బడి బయల పిల్లలను బడిలో చేర్పించాలి. కిట్ల పంపిణీలో 2,3 నెలల ఆలస్యం అయింది. సకాలంలో పంపిణీ చేయడంలో విఫలమైన సంబంధిత ఏజెన్సీని పక్కనబెట్టాలి. ఉన్నత విద్యాశాఖలో ఏపీఏఆర్ చేస్తే మన రెగ్యులర్ అకాడమిక్ స్కిల్స్ పై ఒక ఐడియా వస్తుంది. స్థానిక జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపరచాలి. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్, టెక్నికల్, యూనివర్సిటీలు, హయ్యర్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్, ఎలిమెంటరీ తదితర విద్యా సంస్థలుఉన్నాయి. వీటిని భావితరాల భవిష్యత్ కేంద్రాలుగా తయారు చేయాలి. గతంలో మా హయాంలో ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టాం ఇంటరాక్టివ్ విద్యా విధానం తీసుకొచ్చాం. అయినప్పటికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న ఉత్తమ విద్యావిధానాలు అవలంభించాలి. విద్యార్థుల్లో స్కిల్స్ మరింత మెరుగుపరచాలి. అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం విజన్ 2047 వికసిత్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటును విడుదల చేస్తుందని రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్‌తెలిపారు. దీనికి సంబంధించిన కార్యాచరణ గురించి కలెక్టర్ల సదస్సులో ఆయన వివరించారు. ప్రస్తుతానికి ఈవిజన్ డాక్యుమెంటుకు వికసిత్ ఆంధ్రప్రదేశ్ అనుకుంటున్నామని దీనికి ఇంకా మంచి పేరు ఎవరైనా సూచించవచ్చన్నారు.

# డెత్ ఛాంబర్లుగా కోచింగ్‌సెంటర్లు

## ఢిల్లీ ఘటనపై సుప్రీం తీవ్ర వ్యాఖ్యలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనను సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్‌బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన సంచలనంగా మారింది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన న్యాయస్థానం అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండి పడింది. 'ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో ఢిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్‌ఛాంబర్‌లుగా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింద్ని అంటూ జస్టిస్ సూర్యకాంత్, జిస్టష్ ఉజ్వల్ భయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధన ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలంటూ కేంద్రం, ఢిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా, సెంట్రల్ ఢిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్‌స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచనలంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి.నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్య వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల అధికారుల తీరును ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలు చేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారి తీస్తుందని పేర్కొంది. ఈ కేసును సీబీఐకి బదిలీ చేసింది.ఈ క్రమంలోనే ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సమోటోగా స్వీకరించింది.




మహారాష్ట్రలోని సంగ్లీ జిల్లా సూర్యవంశి కాలనీలో వరద సహాయక చర్యలు చేపట్టిన ఆర్మీ సిబ్బంది

# మోడీ ప్రభుత్వంపై ప్రియాంక ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** బ్రాడ్‌కాస్ట్ బిల్లు ద్వారా బిజెపి డిజిటల్, సోషల్‌మీడియాలను అణచే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా ఆరోపించారు. బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (రెగ్యులేషన్) బిల్లు మాట్లాడే స్వేచ్ఛకు, మీడియా స్వేచ్ఛకు విఘాతం అని శుక్రవారం కాంగ్రెస్ ఆరోపించింది. మోడీ ప్రభుత్వం డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఒటిటి ప్లాట్‌ఫాంలను గగ్గోలెత్తించే ప్రయత్నం చేస్తోందని, కాని దేశం అటువంటి చర్యలను సహించదని సోమవారం ప్రియాంకా అన్నారు. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సోషల్ మీడియాలో మాట్లాడుతూ, "మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ మాట్లాడే స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛల గురించి ఉదహరించిన విషయాలను పంచుకొన్నారు. "మన పౌరులు మాట్లాడే స్వేచ్ఛను, పత్రికా స్వేచ్ఛను పొందలేదు, కోటానుకోట్ల ప్రజలు వీటి కోసం సంవత్సరాల నుండి పోరాడుతున్నారు" అన్నారు. ఆ మాటల గురించి ప్రియాంకా సోషల్‌మీడియాలో తెలిపారు. పౌరుల స్వేచ్ఛ, పత్రికాస్వేచ్ఛ అనేవి స్వాతంత్ర్య పోరాటాలు జరిపిన అమరవీరుల వారసత్వం అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో, పౌరుల స్వేచ్ఛ అణచబడుతుందన్న విషయాన్ని ఏ ప్రభుత్వం ఆలోచించడం లేదని ప్రియాంకా అన్నారు. ఈనాడు అధికార వినియోగం ఏకపక్షంగా ఉందని, మీడియా మొత్తం ప్రభుత్వానికి మౌత్‌పీస్‌గా మారిందని, మరోవైపు బిజెపి ప్రభుత్వం డిజిటల్ మీడియా, సోషల్ మీడియా, ఒటిటి ప్లాట్‌ఫాంలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇది ఆమోదించదగ్గ విషయంకాదని, దేశం ఇటువంటి చర్యలను సహించదని ఆమె స్పష్టం చేశారు. ఇది ప్రభుత్వ దౌర్జన్యం అని, దీనిపై గొంతు విప్పాలని కాంగ్రెస్‌మీడియా అండ్ పబ్లిసిటీ డిపార్ట్‌మెంట్ హెడ్ పవన్‌ఖేరా ప్రజలను కోరారు. "సోషల్‌మీడియాలో చాలామంది ప్రజలు ఈ విషయంపై వారి అభిప్రాయాలను తెలిపారని, బిల్లు ఇంకా ప్రాథమిక దశలోనేఉందని, వాటాదారులు సంప్రదింపులు జరుపుతున్నారని" ప్రభుత్వం తెలిపింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-
Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 404420
2nd Prize Rs.7000/- 49089
3rd Prize Rs.3500/-
16754 20532 54081 60536 62621
71745 75351 79551 86304 89001
4th Prize Rs.200/-
0095 0208 3284 4093 4704
4835 6211 7371 9045 9830
5th Prize Rs.100/-
0789 2162 2399 3160 4018
4028 4088 6373 7475 9053
6th Prize Rs.50/-
0043 1392 3049 4474 6835 8171
0067 1504 3148 4564 6840 8173
0177 1658 3171 4652 6907 8359
0181 1725 3220 4742 6969 8500
0471 1729 3241 4861 6971 8502
0541 1762 3250 5104 6974 8543
0570 1821 3372 5183 7133 8912
0791 1921 3496 5541 7302 9502
0981 2016 3701 5546 7479 9504
0984 2092 3760 5717 7610 9527
0999 2099 4005 5980 7649 9537
1043 2287 4074 5996 7698 9581
1064 2508 4105 6053 7797 9671
1197 2514 4165 6218 7809 9860
1276 2771 4255 6429 7853 9992
1314 2819 4449 6744 8065
1363 2930 4471 6760 8130

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 560757
2nd Prize Rs.7000/- 70416
3rd Prize Rs.3500/-
12127 12143 17222 17703 18820
21223 43772 47993 68011 79220
4th Prize Rs.200/-
1512 1746 2380 4672 5577
7084 7096 7963 8788 9707
5th Prize Rs.100/-
2411 4680 5043 5328 5331
5845 6954 9053 9319 9692
6th Prize Rs.50/-
0128 2060 3354 4980 7213 8696
0308 2248 3496 5177 7336 8749
0398 2274 3532 5279 7346 8781
0481 2275 3618 5422 7372 8818
0586 2408 3711 5820 7522 8851
0589 2464 3763 6080 7647 9056
0744 2537 3852 6244 7782 9071
0768 2618 3987 6333 7786 9079
0779 2673 4211 6448 8218 9128
0881 2751 4223 6469 8261 9149
1080 2904 4318 6610 8392 9169
1121 3176 4520 6613 8396 9328
1186 3179 4542 6655 8399 9585
1258 3275 4725 6763 8400 9589
1493 3294 4819 7128 8534 9832
2017 3304 4842 7177 8543
2043 3327 4892 7191 8691

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 996542
2nd Prize Rs.7000/- 97973
3rd Prize Rs.3500/-
01519 05263 23540 37859 54670
59923 84472 86106 91253 93316
4th Prize Rs.200/-
0425 0987 1581 1858 2922
6643 7691 8209 9538 9846
5th Prize Rs.100/-
1457 4313 5839 6147 6796
6868 7764 8053 8268 9821
6th Prize Rs.50/-
0101 2020 4050 5486 7137 8611
0173 2048 4136 5526 7337 8635
0284 2153 4161 5544 7405 8681
0294 2164 4301 5561 7442 8918
0316 2216 4321 5634 7497 8952
0444 2312 4324 5749 7706 8953
0782 2369 4489 5824 7760 9033
0944 2663 4642 6083 7858 9035
0945 2690 4645 6090 8032 9057
1062 2819 4684 6162 8052 9066
1097 2847 4690 6234 8092 9104
1323 3076 4807 6350 8134 9394
1458 3364 4917 6442 8232 9636
1568 3394 5142 6450 8280 9810
1683 3434 5240 6494 8389 9906
1812 3647 5248 6707 8535
1898 4020 5394 6866 8595

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 112824
2nd Prize Rs.7000/- 86345
3rd Prize Rs.3500/-
05128 13974 23476 28712 28750
42476 50946 70735 77476 91463
4th Prize Rs.200/-
0063 1266 1653 4165 5037
5855 6833 7247 7439 8319
5th Prize Rs.100/-
0232 0770 3692 4215 4290
4873 5575 6212 7226 7931
6th Prize Rs.50/-
0046 1700 3548 5553 7305 8836
0061 1756 3654 5567 7367 9016
0089 1874 3657 5630 7555 9123
0094 1896 3690 5692 7661 9127
0464 2018 4048 5900 7662 9224
0466 2022 4106 5958 7720 9227
0605 2119 4167 5993 7948 9297
0636 2319 4181 6095 7965 9410
0711 2395 4422 6368 7978 9641
0730 2399 4503 6569 8066 9737
0741 2906 4775 6690 8090 9749
0839 2923 4969 6715 8120 9808
0999 2970 5017 6745 8218 9836
1045 3023 5018 6832 8508 9957
1091 3078 5312 6855 8741 9961
1533 3124 5344 6886 8818
1656 3369 5362 7087 8829

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-
Bodoland Territorial Council Secretariat KOKRAJHAR

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 774201
2nd Prize Rs.7000/- 61070
3rd Prize Rs.3500/-
04656 09051 13181 32064 32618
47600 81998 87517 90468 91756
4th Prize Rs.200/-
0107 2628 3217 3765 4479
4701 5753 6465 7140 7386
5th Prize Rs.100/-
0949 1251 1586 2327 2331
2507 2567 7144 7243 8579
6th Prize Rs.50/-
0077 1662 3444 4912 6326 8086
0167 1712 3496 4967 6422 8215
0319 1859 3561 4991 6430 8220
0436 1972 3601 5091 6584 8299
0455 2302 3779 5183 6596 8348
0611 2319 3806 5304 6605 8398
0854 2406 3943 5335 6623 8429
0994 2509 3966 5346 6782 8507
1086 2591 4247 5442 6854 8683
1087 2683 4279 5524 6933 9235
1089 2731 4355 5806 7048 9414
1274 2893 4377 5933 7501 9465
1288 3006 4461 5944 7534 9502
1319 3010 4634 5984 7645 9528
1488 3026 4766 6108 7862 9792
1509 3097 4835 6202 8007
1510 3275 4843 6264 8082

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 734230
2nd Prize Rs.7000/- 04918
3rd Prize Rs.3500/-
37262 49080 50872 51432 55234
60141 68667 69584 74461 86284
4th Prize Rs.200/-
0658 2018 2063 2276 2809
3036 6371 7012 7493 9635
5th Prize Rs.100/-
0391 3755 5624 6159 6302
6456 7507 7610 8269 9191
6th Prize Rs.50/-
0077 2316 4133 5362 6156 7959
0552 2358 4172 5467 6296 8121
0744 2490 4383 5497 6384 8196
0950 2491 4412 5524 6457 8227
1129 3027 4454 5540 6486 8851
1168 3047 4710 5547 6487 9320
1230 3125 4724 5549 6686 9406
1276 3314 4786 5599 6736 9413
1712 3388 4824 5723 6773 9494
1728 3431 4848 5727 6825 9723
1741 3604 4876 5836 6898 9724
1801 3689 4976 5858 6946 9781
1948 3813 5041 5896 7029 9826
2010 3842 5249 5917 7227 9943
2079 3861 5252 6037 7757 9963
2295 3996 5307 6133 7895
2312 4042 5340 6145 7897

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 833549
2nd Prize Rs.7000/- 69933
3rd Prize Rs.3500/-
20660 21920 23697 34502 47366
68540 80388 90328 93405 96329
4th Prize Rs.200/-
0007 0981 4183 4841 7937
8079 8317 8808 9359 9577
5th Prize Rs.100/-
2712 3300 4997 5003 6164
6538 6549 6939 7432 7997
6th Prize Rs.50/-
0010 2159 3286 4625 6226 9010
0029 2182 3375 4747 6323 9049
0074 2258 3472 4755 6407 9076
0163 2362 3477 4881 6521 9256
0330 2401 3600 4927 6593 9314
0441 2476 3836 5070 7210 9342
0696 2494 3862 5506 7241 9344
0854 2760 3909 5543 7305 9346
0858 2762 3950 5549 7455 9447
1149 2781 3955 5551 7493 9458
1163 3024 4049 5702 7724 9535
1378 3073 4215 5713 7861 9545
1453 3082 4284 5748 7950 9574
1704 3089 4294 6034 8073 9746
1748 3107 4459 6124 8259 9881
1753 3244 4487 6187 8718
1770 3260 4624 6215 8882

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 658768
2nd Prize Rs.7000/- 21532
3rd Prize Rs.3500/-
01735 13853 34423 46003 65495
71989 79349 86088 93502 94854
4th Prize Rs.200/-
1823 1900 2225 2699 3494
3588 4809 5999 8002 9816
5th Prize Rs.100/-
0579 2677 4489 4712 5696
7300 7321 7924 8619 9074
6th Prize Rs.50/-
0123 2077 3063 4381 5841 7839
0185 2331 3109 4611 5842 7849
0278 2342 3152 4652 5957 7894
0531 2407 3234 5025 6051 8113
0577 2412 3448 5106 6094 8163
0610 2423 3452 5117 6376 8168
0787 2427 3473 5130 6523 8700
0807 2437 3708 5247 6655 8948
0989 2444 3720 5299 6673 8953
1090 2563 3837 5306 6818 8963
1216 2623 3847 5338 6987 9025
1326 2634 3848 5353 7022 9111
1354 2658 3926 5373 7180 9353
1382 2717 3987 5423 7305 9623
1390 2841 4029 5538 7437 9856
1496 2915 4089 5587 7497
1772 2980 4215 5816 7729

THE GOVERNMENT OF BODOLAND
Results of 05/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 514375
2nd Prize Rs.7000/- 14527
3rd Prize Rs.3500/-
25821 36201 47234 58184 58454
69240 69810 71724 93320 93569
4th Prize Rs.200/-
0145 0375 0436 1338 2483
3766 3897 5650 6596 8346
5th Prize Rs.100/-
0455 2275 3511 3891 5151
5226 5437 8491 8881 9770
6th Prize Rs.50/-
0005 1737 3196 5382 7303 9010
0085 1769 3220 5556 7331 9072
0176 1770 3570 5567 7491 9116
0183 1790 3595 5690 7622 9205
0191 1845 3628 5728 7644 9318
0245 2014 3634 5758 7786 9401
0294 2151 3643 5780 7982 9449
0302 2206 3836 5799 8090 9478
0492 2329 3847 5877 8200 9503
0498 2378 4417 6356 8281 9523
0873 2381 4691 6382 8349 9579
0995 2608 4803 6552 8495 9741
1181 2672 4934 6581 8620 9758
1272 2723 4938 6659 8636 9774
1526 2812 5116 6800 8746 9894
1596 3009 5189 7096 8921
1624 3144 5206 7217 9000

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 946160
2nd Prize Rs.7000/- 68957
3rd Prize Rs.3500/-
13102 24427 35198 35831 46730
57778 68533 79545 81995 92128
4th Prize Rs.200/-
0598 1033 1405 2952 3992
5059 5655 6919 8682 9675
5th Prize Rs.100/-
0495 1445 1842 5522 6072
7363 8062 8348 9662 9735
6th Prize Rs.50/-
0086 1846 3574 5150 6757 8923
0107 1971 3695 5202 6935 8949
0151 2092 3705 5329 7027 8983
0152 2342 3736 5393 7141 9018
0200 2347 3756 5523 7179 9064
0383 2355 4072 5754 7201 9263
0435 2395 4150 5803 7207 9280
0475 2414 4162 5850 7468 9520
0725 2416 4204 5981 7561 9633
0822 2637 4297 6018 7628 9637
0838 2650 4469 6057 7635 9644
0851 2837 4526 6200 7682 9661
0859 2961 4548 6208 7747 9691
0953 3016 4560 6517 7772 9751
1094 3156 4642 6644 7872 9858
1628 3312 4682 6682 7885
1650 3335 4736 6744 8066

# ప్రక్షాళన తప్పదు

>> మైంది. అన్ని జిల్లా కలెక్టర్లు,వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సదస్సుకు హజరయ్యారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్,ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ ఇతర శాఖమంత్రులు కందుల దుర్గేష్,సత్యకుమార్,యాదవ్, కొలసు పార్దసారధి,కోల్లురవీంద్ర, బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత,సాంఘిక సంక్షేమ,స్త్రీ,శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఇతర మంత్రులు హాజరయ్యారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా, అక్కడి ప్రజల స్ధితిగతులపై సమగ్ర సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆయా ప్రాంతాల్లో ఆధార్, రేషన్‌కార్డులు, నివాసగృహాలు, మంచి నీటి వసతులు, రహదారులు, వ్యవసాయం సహా అన్ని వివరాలను సేకరించనుంది. ఇందు కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోంది. ఆగస్టు7న సర్వే ప్రారంభించి 20వ తేదీలోపు పూర్తి చేయనుంది.

# ఆంధ్రప్రదేశ్‌కు సహకరించండి

>> అన్ని తట్టుకుని నిలబడ్డామన్నారు. బలోపేతమైన వ్యవస్థలను గత ప్రభుత్వం ఆటబొమ్మలుగా మార్చింది. పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు.పాలన ఎలా ఉండకూడదో గత అయిదేళ్ల పాలన తెలియజేసిందన్నారు.గ్రామ పంచాయతీలను బలోపేతం చేసే దిశగా ముందుడగు వేస్తున్నామన్నారు.ఒకే రోజు రాష్ట్రంలో 13,236 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హమీ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో మొదటగా ఈ కార్యక్రమాన్ని ఫైలెట్ ప్రాజెక్ట్‌గా చేపడతామన్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించామన్నారు. వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులను సైతం గత ప్రభుత్వం అవమానించింది. వ్యవస్ధలను బలోపేతం చేయడం కోసం దెబ్బలు తిన్నాం, భరించామన్నారు. ఉమ్మడి ఎపిలో కూడా ఏనాడు ఇటువంటి ఇబ్బందులు పడలేదన్నారు. మా కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. వ్యవస్ధలను బలోపేతం చేయడం కోసం దెబ్బలు భరించామన్నారు. మా కూటమిని ప్రజలు ఆశీర్వదించారు. అధికారం కట్టబెట్టారు,164 అసెంబ్లీ స్థానాలు,21 ఎంపీ స్థానాలతో మంచి ఓటింగ్ శాతంతో చారిత్రాత్మక విజయం సాధించామన్నారు. వ్యవస్థలను బతికించాలని, బలోపేతం చేయాలని అధికారంలోకి వచ్చాం.ప్రజాక్షేత్రంలో నిలబడి పోరాడాం గెలిచామన్నారు.మంచి పాలన అందించేందుకు సిద్దంగా ఉన్నాం,మీ సూచనలు చాలా ముఖ్యమన్నారు ఎపి అనేది ఒకప్పుడు ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఉండేది. గత అయిదేళ్లుగా పనిచేసిన ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది.ఒక రాష్ట్రం ఎలా ఉండకూడదో అన్నదానికి ఉదాహరణగా ఎపి నిలిచిందన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడానికి మేమంతా సిద్దంగా ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి విజన్ కోసం మేము కష్టపడుతామన్నారు. మా తరపున ఏమైనా తప్పులు ఉంటే అధికారులు తెలియజేయాలన్నారు. మేము సరిదిద్దుకుంటామం, ప్రత్యుకించి మా మంత్రుల శాఖలో ఏమైనా లోపాలు కనిపించినా, మా దృష్టికి తీసుకురండి. మేము వాటిని పరిష్కరిస్తామన్నానరు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామన్నారు. 5,40, 000 మంచి నీటి కుళాయిలను కుటుంబాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్కిల్ సెన్సెస్ కోసం అధికారుల సలహాలు, సూచనలు అవసరమన్నారు.

వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం అధికారుల సూచనలు చాలా ముఖ్యమన్నారు.ఈ సమావేశానికి హాజరైన డి. సిఎం పవన్ కల్యాణ్‌ను ఎపి రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా పుష్పగుచ్ఛం అందజేసి,సత్కరించారు.

# పరారీలోనే గనుల శాఖ ఎండి

>> నీతి కొనసాగిందని అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా గనుల శాఖకు సుమారు 1200 కోట్లు నష్టం కలిగించిన ఒక సంస్థకు మాజీ డైరెక్టర్ వెన్నుదన్నుగా నిలిచి అక్రమాలకు ప్రోత్సహించినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ సంస్థ గుత్తేదారులకు ఎన్ఒసిలు ఇవ్వడమే కాకుండా ఈ వ్యవహారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించారు. చివరకు ప్రభుత్వానికి. సుప్రీంకోర్టుకు ఇచ్చిన నివేదికల్లో కూడా మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని గుర్తించారు. ప్రస్తుతం వెంకట్‌రెడ్డి అందుబాటులో లేకుండా పోవడంతో ప్రభుత్వం మరింత సీరియస్‌గా ఈ వ్యవహారంపై దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఎసిబి డిజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో గనుల శాఖలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేస్తున్నారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన ఎసిబి సినియర్ అధికారులు రికార్డుల పరిశీలన, క్షేత్రస్థాయి దర్యాప్తు వంటివి కొనసాగిస్తున్నారు.

ఈ వ్యవహారంలో గనుల శాఖలో పనిచేసిన కొందరు అధికారులు కూడా భాగస్వాములుగా ఉన్నట్లు ఎసిబి గుర్తించింది. వీరిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా అక్రమాలకు సహకరించిన గత ప్రభుత్వ నేతలకు కూడా ఉచ్చు బిగించే అవకాశం ఉంది. దీనితో గనుల శాఖ అవినీతి ఊడలు ఎవరెవరి మెడలకు చుట్టుకుంటాయన్న అంశం ప్రస్తుతం ఆసక్తికరంగాను, చర్చనీయంగాను మారింది.

## వారం - వర్జ్యం

తేది : 06-08-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
విదియ రా.7.52
మఖ సా.5.43
వర్జ్యం రా.2.38-4.26
దు.ఉ.8.30-9.21, 1) రా.11.55-12.46
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.3.00-4.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుని ఎంతటి పనినైనా సాధిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**కర్కాటకం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**సింహం:** ముఖ్యమైన విషయాలలో నిదానంగా వ్యవహరించటం మంచిది. బంధువుల కలయిక.

**కన్య :** తొందరపాటు నిర్ణయాలు తగదు. జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**తుల :** బంధు మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వస్తువుల సేకరణ.

**వృశ్చికం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. అరుదైన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**కుంభం :** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నూతన మద్యం పాలసీకి కసరత్తు

## - అక్టోబర్ నుండి అమలు

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ తీసుకొచ్చే విధంగా కూటమి సర్కారు కసరత్తు చేస్తోంది. ఇందుకోసం పలు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న మద్యం పాలసీ విధానాలను అధ్యయనం చేయనున్నది. ఈ అధ్యయనాలు చేయడానికి నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది చంద్రబాబు ప్రభుత్వం. రాజస్థాన్, యూపీ, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఎక్సైజ్ పాలసీలపై అధ్యయానికి అధికార బృందాలను పంపింది. అక్కడి బార్లు, మద్యం ధరలు, కొనుగోలు, నాణ్యత, చెల్లింపుల విధానం, డిజిటల్ పేమెంట్ అంశాలపై ప్రభుత్వానికి ఈ నెల 12లోగా అధికారులు నివేదికలు ఇవ్వనున్నారు. అక్టోబర్ 1నుంచి కొత్త ఎక్సైజ్ విధానం తెచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ నివేదికలన్నింటిపై మంత్రి ఒక సమావేశం నిర్వహించి చర్చించనున్నారు. ఈ చర్చల తరువాత కొత్త మద్యం విధానాన్ని సిద్ధం చేయనున్నారు. ఆదాయం కోణంలో కాకుండా ఎక్కడ అవకతవకలకు అవకాశం లేని విధంగా నూతన మద్యం విధానాన్ని సిద్ధం చేయాలి. దీని కోసం ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న అత్యుత్తమ ఆచరణను అధ్యయనం చేయాలి. లొసుగులు లోటుపాట్లు ఉండని మద్యం విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులకు ఆదేశించినట్లు సమాచారం. గత ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది. నాణ్యత అన్న అంశాన్నే మరిచి తయారు చేసిన మద్యాన్ని ప్రజలకు అందించి వారి ప్రాణాలకే ముప్పు వచ్చేలా చేసింది. అలాంటి నాణ్యత లేని కల్తీ మద్యం మళ్లీ మన రాష్ట్రంలో కనిపించడానికి వీల్లేదు అన్నట్లుగా సమాచారం. మద్యం నాణ్యత విషయంలో రాజీపడొద్దు, గత ప్రభుత్వం అడ్డగోలుగా రేట్లు పెంచి పేదలను దోచుకుంది. దీంతో మద్యం కొనలేక అనేక మంది గంజాయి, నాటుసారా, కల్తీ మద్యానికి అలవాటు పడ్డారు. ఆరోగ్యాలను నాశనం చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి నాణ్యమైన మద్యం అందుబాటు ధరలకే లభించేలా నూతన విధానం ఉండాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. అదే విధంగా మద్యానికి బానిసలైపోయిన వారిని వ్యసనపరులను విముక్తులను చేయడానికి వారి పునరావాసానికి వీలుగా కూడా ప్రత్యేక విధానం తీసుకుని రావాలని కూడా సీఎం చంద్రబాబు సూచించినట్లు తెలిసింది. వ్యసనాలకు విము క్తులను చేయడానికి కూడా ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి విధానాలు ఉన్నాయో అధ్యయనం చేయాలి. వైద్యఆరోగ్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అక్టోబరు 2కల్లా విధానాన్ని అమలు చేయాలని, నాటు సారా, కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ప్రత్యేక క్యాం పెయిన్ రన్ చేయాలని పొరుగు రాష్ట్రాల మద్యం మన రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలి. గంజాయి, మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.



జిల్లా కలెక్టర్ల సమావేశంలో అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు

# పేదరిక నిర్మూలనకు అధిక ప్రాధాన్యం

**- ప్రతి నెలా ఒకటో తేదిన 'పేదల సేవలో' కార్యక్రమం**
**- ఎపి బ్రాండ్ ఇమేజ్‌కు జాతీయ,అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవాలి**
**- జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రసంగించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ,.ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఈ విషయంలో అధికారులు పూర్తిస్థాయి సహకారం అందివ్వాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఇకపై ప్రతి నెలా ఒకటవో తేదిన" పేదల సేవలో" కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు. ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజలతో కలిసి, వారి సమస్యలను వింటూ పరిష్కరిస్తూ, ఆయా అంశాల్లో భరోసా నివాన్వలన్నారు. వెలగపూడి సచివాలయంలోని సమావేశ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్ల సదస్సును సోమవారం ఉదయం సీఎం చంద్రబాబు ప్రారంభిం చారు. ఆయన అనంతరం సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్లు లేచి నిలబడి అభివాదం చేసారు. సీఎం చంద్రబాబును సమావేశంలో పుష్పగుచ్ఛం అందజేసి ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన కీలకంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో విధ్వంసం చోటు చేసుకుంది. అన్ని వర్గాల ప్రజలు ఆ పాలనలో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ దశలో అధికారంలో ఉన్న తవ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్ నిర్మాణ దిశలో చర్యలు తీసుకుంటుందన్నారు. అనేక ప్రణాళికలతో పేదరిక నిర్మూలనకు ముందుకు వెళ్ళుతుందన్నారు. ఇందు అను గుణంగా ప్రభుత్వానికి అధికారులు సహకరిం చాలన్నారు. పేదరిక నిర్మూలనకు జిల్లా కలెక్టర్లు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలన్నారు. పార్టీ కార్యాలయానికి తాను వెళ్ళేటప్పుడు పెద్ద ఎత్తున ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. 5 వేల ఫిర్యాదుల్లో సగం భూసమస్యలేనన్నారు. జగన్ పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు అవకతవకలు జరిగాయన్నారు. సర్వే రాళ్ళు, పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫోటో వేసుకుకోవాలన్న దుర్మార్గపు ఆలోచన గతంలో చూసామని వివరించారు. ఇసుక మైనింగ్ వ్యవహారాల్లో ఇబ్బందులు తొలిగించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఉచిత ఇసుక విధానం అమల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కేవలం ఇసుక తవ్వకం రవాణాకే చార్జీలు వసూలు చేయాలన్నారు. రవాణా చార్జీలు పెరగకుండా అతి దగ్గరగా ఇసుక రీచ్ పెట్టాలన్నారు. ఎప్పటికప్పుడు రవాణా ధర ప్రజలకు తెలియాలన్నారు. అధికారులెవరైనా సరైన నిర్ణయం తీసుకోకపోతే వారిని అక్కణ్నుంచి తప్పిస్తానన్నారు. సచివాలయంలో ఇసుకబుకింగ్ చేస్తే రవాణా చార్జీలే చెల్లించేలా ఉండాలన్నారు. ఇసుక రీచ్ నుంచి ఇంటి వరకు తక్కువ చార్జీతో ఇసుక వచ్చేలా ఉండాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకుని వచ్చే విధంగా ఎవ్వరు వ్యవహరించవద్దన్నారు. గత ప్రభుత్వ హయంలో సహజ వనరుగా వచ్చిన ఇసుకను ఇష్టానుసారంగా దోపిడీ చేసారన్నారు. సుప్రీం కోర్టు చెప్పినా మభ్య పెట్టే ప్రయత్నం చేసారు. ఇసుక విషయంలో అక్రమాలు జరిగాయి. వాటిపై సీఐడీ విచారణ చేస్తున్నా మన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తా మన్నారు. భూగర్భ జలాలను పెంచుకునేలా మనం ప్రయత్నం చేయాలన్నారు. చెక్ డ్యామ్‌లకు మరమ్మత్తులు చేయాలన్నారు. ముందుగా రిజర్వాయర్లు, చెరువులను పూర్తిగా నింపండన్నారు. గత ప్రభుత్వం గేట్లు మరమ్మత్తులకు డబ్బులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజల రాజధాని అమరావతిని ఉపాధికల్పన, సంపదసృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని తెలిపారు. గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు. గత ప్రభుత్వ వికృత చేష్టలు, విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు. సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది. ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది. గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను, వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు. ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు.. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు, అంతర్గత దారుల స్థితి దారుణంగా మారిందన్నారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు.

# తిరుమల సమాచారం

## ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు శ్రీవారి దర్శనం



**- చెన్నై రోటరీ క్లబ్ ఔదార్యం**

**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** వాళ్ళంతా పలురకాల ఇబ్బందులు పడతున్న దివ్యాంగ పిల్లలు. అయితే వీరికి తమిళనాడు చెన్నైలోని రోటరీ క్లబ్, చెన్నై స్థానిక సలహా కమిటీ సభ్యులు 1008మంది ప్రత్యేక ప్రతిభావంత పిల్లలకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనమ్ కల్పించారు. చెన్నై నుండి రైళ్ళో తిరుపతికి చేరుకున్న వీరంతా ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకున్నారు. వీరికి టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ అధికారులు ప్రత్యేకంగా చక్కటి దర్శనం చేయించారు. కాళ్ళు, కళ్ళు దివ్యాంగులైనా తమకు స్వామివారి దర్శనభాగ్యం కలిగిందని ప్రత్యేక ప్రతిభావంత పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. మానవసేవే మాధవసేగా భావించి రోటరీక్లబ్ తీసుకున్న మంచి నిర్ణయం అభినందనీయమని టిటిడి తెలిపింది. సోమవారం ఉదయం ఈ పిల్లలందరూ స్వామివారి దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నై రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహావీర్‌బోత్రా, ఈవెంట్ ఛైర్మన్ పంకజ్ కంకారియా తదితరులు ఉన్నారు. కాగా వీరికి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రత్యేకంగా బస్సులు సమకూర్చి తిరుమలకు పంపారని తెలిపారు.

## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

**తిరుమల, ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలని, అన్నీ శుభాలు కలగాలని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీప్రముఖులు శ్రీముఖి, తదితరులు స్వామివారిని దర్శించు కున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ప్రతిభావంతులైన విద్యార్థులకు లోకేష్ ప్రోత్సాహం

**విజయవాడ,ఆగస్టు 5,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యారంగంలో ప్రతిభను కనబరుస్తున్న వారికి మానవవనరులశాఖా మంత్రి నారా లోకేశ్ అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా ఐటిటిల్లో, ఇతర ఉన్నత కోర్సులలో సీటు వచ్చిన విద్యార్థులకు ఆయన ఫీజుల విషయంలో పూర్తి భరోసాను ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలికి చెందిన విద్యార్థి నాగబసమయ్య ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూ ఐఐటీలో సీటు సాధించారు. అయితే ఐఐటి చెల్లించాల్సిన సాధారణ ఫీజు స్తోమత ఆ విద్యార్థికి లేదు, సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ ఈ విషయమై స్పందించారు. నాగబసమయ్య ఫీజు చెల్లింపుల్ని తాను చూసుకుంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. "మీరు లఖ్‌నవూ ట్రిబుల్ ఐటీలో చదువుతారు. మీ కలల్ని సాకారం చేసుకుంటారు. ఫీజు సంగతి నేను చూసుకుంటాను. ఆల్ ది బెస్ట్ బసవయ్య" అని ఎక్స్‌లో లోకేశ్ పేర్కొ న్నారు. "ఐఐటీ జామ్-2024లో నాకు 930 ర్యాంకు వచ్చింది. లఖ్‌నవూ ట్రిబుల్ ఐటీలో డేటా సైన్స్ కోర్సులో సీటు సాధించా. దీనికి గాను రూ.4 లక్షల వరకు ఫీజు అవుతుంది. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నా చదు వుకు సాయం చేయండి" అని లోకేశ్‌ను అభ్య ర్థిస్తూ బసవయ్య చేసిన పోస్టుపై ఆయన పై విధంగా స్పం దించారు.



విద్యారంగానికి సంబంధించి మంచి ప్రతిభ ఉన్న ఏ విద్యార్థికి ఉన్నత విద్యా వకాశాలను చేజారనివ్వమని నారాలో లోకేష్ స్పష్టం చేసారు.

# పెట్టుబడిదారులకు విస్తృత అవకాశాలు

**- విద్యుత్ రంగంలో పెట్టుబడి పెట్టే సంస్థలతో చర్చలకు సిద్ధం**
**- ప్రవాస భారతీయులకు పిలుపు : మంత్రి గొట్టిపాటి**

**అద్దంకి, ఆగష్టు 5, ప్రభాతవార్త** నారా చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సన్‌రైజ్ స్టేట్‌గా అవిర్భవిస్తుందని విద్యుత్‌శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రవాస భారతీయులు ఎపిలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు నిచ్చారు. ఎపి పెట్టుబడులు పెట్టేందుకు విస్తృత అవకాశాలు వున్నాయని, విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టే సంస్థలతో చర్చిస్తామని, ఎనర్జీ ఆసోసియేషన్‌తో సమావేశాలకు విద్యుత్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రెన్యూబుల్ ఎనర్జీలో పెట్టుబడు దారులకు ఎపి ప్రభుత్వం రెడ్ కార్పెంట్‌తో అహ్వానం పలుకుతుందని, మంత్రి పెర్కొన్నారు. రాష్ట్రంలో గత 5ఏళ్ళ వైసిపి ప్రభుత్వం పెట్టుబడు దారులను భయపెట్టిందని తద్వారా పెట్టుబడులు శున్యం అయ్యాయని మంత్రి విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిస్థితులు దేశంలో ఏరాష్ట్రానికి లేవని, మంత్రి వివరించారు. రాష్ట్రంలో రాజకీయంగా స్థిరత్వంతో కూడిన ప్రభుత్వం వున్న నేపద్యంలో పెట్టుబడు దారులు పరిశ్రమ ఏర్పాటుకు నిశ్చంతగా ముం దుకు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అహ్వా నించారు. అమెరికాలోని ప్రవాస భారతీయులతో మం త్రి గొట్టిపాటి రవికుమార్ వర్చువల్‌గా సమావేశం అయ్యారు. పెట్టుబడు దారు లకు కావాల్సిన వసతులను కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం అన్నీ విధాల సిద్ధంగా వుందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాల వలన పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి రావాలంటేనే భయపడ్డారని, రాజకీయంగా వేదించడం వలన చాల సంస్థలు పెట్టుబడులు ఒప్పందాలను రద్దుచేసుకోవడం తోపాటు కొత్తగా పెట్టుబడులు కూడ రాలేదన్నారు. రాబోయే 5ఏళ్ళకు సంబంధించి దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని ఎపి ప్రభుత్వం పెట్టుదారుల కోసం తీసుకరానున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ప్రధానంగా విద్యుత్ రంగంలో పెట్టు బడులు పెట్టే వారికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి బరోసా ఇచ్చారు. సోలార్, విండ్ ఎనర్జీలకు సంబం ధించి, పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. గత ప్రభుత్వంలో దీ నేషనల్ సోలార్ ఎనర్జీ ఫౌండేషన్, ఇండియన్ విండ్ పవర్ ఆసోసియేషన్, ఆసోఛాయ్ లాంటి ఆసోసియేషన్‌ల సలహాలకు విజ్ఞప్తిలకు ప్రాధాన్యత దక్కలేదని, ఆయన అన్నారు.

గత ప్రభుత్వ నిర్ణయాల వలన, ఎపిలో విద్యుత్ రంగం పూర్తిగా నష్టం పోయినట్లు మంత్రి పెర్కొన్నారు.



## వేగంగా సాగుతున్న ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం!



**తిరుమల,ఆగస్ట్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లోని తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టడంతో వాటికి ఛార్జింగ్ అవసరాలకు బాలాజీనగర్‌లో బస్‌స్టేషన్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. గతనెలలో ఏకంగా ఆర్టీసి ఎండి, ప్రస్తుత డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు తిరుమల సందర్శనలో ఈ స్థలాన్ని పరిశీలించారు. స్థలంఅనువుగా ఉండటంతో చకచకా నిర్మాణ పనులు మొదలు పెట్టారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 70వరకు విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. కాలుష్యరహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రయోగాత్మకంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు వినియోగించారు. దీనివల్ల కాలుష్యశాతం తిరుమల ఘాట్‌రోడ్లపై తగ్గిందనే శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇప్పుడు తిరుమల ఘాట్‌రోడ్లపై 70వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. నిర్వహణ ఖర్చుకూడా బాగా తగ్గడంతో ఆ దిశగా ఆర్టీసి ముందుచూపుతో వ్యవహరిస్తోంది. ఏకంగా తిరుమలకు 150వరకు విద్యుత్ బస్సులు నడిపితే అందుకు తగ్గట్లు ఆర్టీసి డిపోను కూడా ఎలక్ట్రిక్‌గా మార్పుచేసే పనులు మొదలుపెట్టింది. బాలాజీనగర్‌కు పక్కన అవసరమైన సుమారు 2.86ఎకరాల స్థలంలో ఎలక్ట్రికల్ బస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతోంది. ఈ స్థలంలో ఆర్టీసి అవసరమైన నిర్మాణాలు, మార్పులు చేపట్టింది. ఇప్పటికే తిరుమలలో డీజిల్‌తో నడిచే వాహనాలను కూడా క్రమంగా తగ్గిస్తున్నారు. పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను కొండకు అనుమతించాలనే ఆలోచన ఉంది. తిరుమలడిపోకు చెందిన సుమారు 60వరకు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు తమిళనాడు, కర్నాటక,తిరుపతి ప్రాంతాల మధ్య నడుస్తున్నాయి. ఈ బస్సులన్నిటినీ విద్యుత్‌తో నడిచేవి తీసుకువచ్చేలోపు అందుకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ కూడా నిర్మించి, పూర్తిస్థాయిలో గ్యారేజీ, పరికరాలు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు తదితర సౌకర్యాలను సమకూర్చుకోనుంది. రానున్న అక్టోబర్‌నెలలోపు ఈ పనులు పూర్తయి మరిన్ని విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని ఆర్టీసి సిద్దంగా ఉంది.

# అధికారం ఉందని తండ్రీ కొడుకులు దోచేసుకున్నారు

**- మంత్రి రాంప్రసాద్‌రెడ్డి**

**పుంగనూరు,ఆగస్టు 5 ప్రభాతవార్త** ప్రశాంతమైన పుంగనూరు నియోజకవర్గం గత పాలనలో తండ్రీకొడుకులు మొత్తం దోచేసుకున్నారని, నియోజకవర్గం మొత్తం అల్లకల్లోలమైపోయిందని, ఈ నియోజకవర్గంలో జరిగిన అక్రమాలు, అవినీతి నిర్మాణాలు, ఆక్రమణలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు అవసరమని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి రాంప్రాద్‌రెడ్డి అన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం జడ్పీవిశ్రాంతి భవనంలో జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన స్థానిక తెలుగుదేశం ఇన్‌చార్జి చల్లాబాబుతో సహా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్ళలో రాష్ట్రంలో రాక్షసపరిపాలన సాగితే, గత పదేళ్ళుగా పుంగనూరు నియోజకవర్గంలో దుర్గార్మపు పరిపాలన జరిగిందన్నారు. నాయకులనే పేరుతో దొరికినదంతా దోచేసుకుని అడ్డగోలుగా వ్యవహరించి పుంగనూరులో అల్లకల్లోలం రేపారన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటూ ప్రభుత్వభూములు, కొండలు, గుట్టలు దారులను స్వాహాచేసిన వారిపై సమగ్ర దర్యాప్తునకు జిల్లా యంత్రాంగం వెంటనే చర్యలు ప్రారంభిం చాలన్నారు. నియోజక వర్గాల్లో ప్రజలచే రాళ్ళదెబ్బలు తప్పవని దాక్కుంటున్న ఇపుడు తండ్రీకొడుకులకు పట్టిన దౌర్భాగ్యం ముఖ్య మంత్రి చంద్ర బాబు నేతృత్వంలో శాంతి, అభివృద్ధిల అజెం డాగా ప్రజాపాలన సాగు తుం దన్నారు. చిత్తూరు జిల్లాలలో ఇరిగేషన్ భూ ములు, మైనింగ్ భూ ములు, ఎక్సైజ్, జీయాలజీశాఖల అధి కారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభు త్వ, ప్రజల భూముల, ఆస్తులపై దౌర్జన్యాలకు సహకరించిన వారు అధికారు లైనా, నాయకు లైనా ఏవరినీ ఉపరేక్షించేది లేదన్నారు. పుంగనూరు పట్టణంలోని రాయలచెరువు వంక పోరంబోకు ఇరిగేషన్ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ కిందకు వచ్చే వంక పోరంబోకు భూమిలో నిబంధనలకు వ్యతిరేఖంగా ఇచ్చిన పటా ్టలపై దరా ్యప్తు చేయాలన్నారు. తెలుగుదేశం నాయకులు సివి రెడ్డి, పోలీస్‌గిరి, వెంకటరమణరాజు, సయ్యద్ సుహేల్‌బాషా, సుకుమార్‌బాబు కొత్తఇండ్లు సత్య నారాయణరాజు, రామకృష్ణమ రాజులతో పాటూ పలు మండలాల నుంచి వేలాదిగా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత అయిదేళ్లలో అమలుకాని హామీలు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలకు వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం రోజురోజుకూ వస్తున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు ఏడుకొండలపైకి ఉన్న రెండు ఘాట్‌రోడ్లు విపత్తులను తట్టుకోలేకపోతే ప్రత్యామ్నా యమార్గంగా మోనో,ట్రామ్‌రైల్ నడపాలని గత ఐదేళ్లలోని ధర్మకర్తలమండలి నిర్ణయించింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ, విపత్కర సమయం లోనూ తిరుమలకు ప్రస్తుతం ఉన్న ఘాట్‌రోడ్డులు అనుకూలంగా లేకపోతే వైఖానస ఆగమానికి ఆటంకం లేకుండా రోడ్డుపై వెళ్ళే మోనో,ట్రామ్‌రైల్ తరహాలో నడిపితే ఎలా ఉంటుందనే అభిప్రాయం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన సాగిన పాలకమండలి నాలుగు సంవత్సరాల క్రిందట ప్రతిపాదన చేసింది. 2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై టిటిడి ఛైర్మన్‌గా తొలిసారి బాధ్యతలు చేపట్టిన వైవి సుబ్బారెడ్డి 2020 ఫిబ్రవరి 23న తిరుపతిలో మీడియాతో తన అభిప్రాయం వెల్లడించారు. ఎట్టిపరిస్థితుల్లో నూ శేషాచలంలో తిరుమలకొండకు తీగలపై నడిచే రైలు వంటి(రోప్‌వే)జోలికి వెళ్ళబో మని కూడా స్పష్టం చేశారు. గతంలోనే ఇదే విషయంగా హైదరాబాద్ మెట్రో ఎండి ఎన్‌విఎస్‌రెడ్డితో చర్చించి నివేదిక కూడా తెప్పించుకుంటామని తెలిపారు. నివేదిక ప్రకారం ఆగమపండితులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటా మని వెల్లడించారు. అయితే ఈ హామీ పూర్తిగా నెరవేరలేదు. ఆస్ట్రియాలో ఎత్తయిన కొండలపైకి మోనో రైలు వెళుతోందని, దానిని మోడల్‌గా తీసుకుని తిరుమలకు రైలు ఏర్పాటును పరిశీలిస్తామని చెప్పారు. గత ఐదేళ్ళలో ఈ ప్రతిపాదనపై ఊహాగానాలు తప్ప కనీసం ప్రతిపాదనలు వరకు కూడా వెళ్లలేదు. శేషాచలంఅడవు ల్లో వెలసిన తిరుమల క్షేత్రంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా మోనోరైలు ప్రతిపాదన కొంతవరకు ఉపయోగపడు తుందని కూడా భావించారు.


**pnb Housing Finance Limited** నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 K.G మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com

బ్రాంచ్ కార్యాలయం : GB ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరుండల్‌పేట్, 4వ లేన్, గుంటూరు-522002

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

అది ఇలా ఉండగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క ఎన్‌ఫోర్స్‌మెంట్ యొక్క నిబంధన 8(1) యొక్క అనుగుణంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొన్న తేదీ(లు)న సంబంధిత రుణగ్రహీత/లు ప్రతీ ఖాతా ఎదురుగా పేర్కొన్న రుణ బాకీ సొమ్మును సదరు నోటీస్/లు అందిన తేదీ నోటీస్(లు) నుండి 60 రోజులలో తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేసారు. రుణగ్రహీత/లు రుణ బాకీ సొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు ప్రతీ ఖాతాకు ఎదురుగా పేర్కొనబడిన తేది(లు) ప్రకారం సదరు నిబంధనల యొక్క నిబంధన 8తో చదువబడే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ల క్రింద అతనికి/ఆమెకు సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో వివరించబడిన ఆస్తి(లు) స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయడమైనది. రుణగ్రహీత(లు) ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తి(లు)తో ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించరాదు. ఎటువంటి లావాదేవీలు నిర్వర్తించినా రుణ ఒప్పందం ప్రకారం మొత్తం సొమ్మును దాని వడ్డీతోసహా PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జికి లోబడి ఉండునని తెలియచేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

| క్ర. సం. | రుణ అకౌంట్ నెం. | రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారు | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనం చేసుకున్న తేది | తనఖా ఆస్తి యొక్క వివరణ |
|---|---|---|---|---|---|---|
| 1. | HOU/ GNTR/ 0223/ 1078328 B.O: గుంటూరు | శ్రీ బిస్వాస్ శంకర్ S/o గలాక్ బిస్వాస్, 25 183, సంబారు, గుంటూరు, సంబారు, ఆంధ్రప్రదేశ్-522508 శ్రీ బిస్వాస్ శంకర్ S/o గలాక్ బిస్వాస్, వార్డ్ సం.13, మరివాద MV 24, మల్కాన్‌గిరి, ఒడిషా-764045 శ్రీమతి బిస్వాస్ మినాతీ, W/o బిస్వాస్ శంకర్ 25 183, సంబారు, గుంటూరు, సంబారు, ఆంధ్రప్రదేశ్-522508 | 07-02-2024 | రూ. 19,26,176/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఇరవై ఆరు వేల ఒక వంద మరియు డెబ్బై ఆరు మాత్రమే) | 31-07-2024 (భౌతికంగా) | గుంటూరు జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, కొప్పురావూరు గ్రామ పంచాయితీ ప్రాంత పరిధి కొప్పురావూరు గ్రామం, ఇ.నం.73/B, ఎక.3.48 సెంట్లు విస్తీర్ణంలో ఎక.2.50 సెంట్లు ప్లాట్స్‌గా విభజించబడినది దాని ప్రకారం ప్లాట్ నం.13, 262 చ.గజాలు విస్తీర్ణంతో, ప్లాట్ నం.14, 76 చ.గజాలు విస్తీర్ణంతో మొత్తం 338 చ.గజాల యొక్క విస్తీర్ణ స్థలం పడమర వైపు 169 చ.గజాల స్థలంలో 76 చ.గజాల స్థలం, ఇ.నం.6-99/16తో, Asst నం.1133తో RCC భవనం. సరిహద్దులు ఈ విధంగా: ఉత్తరం: దెంగలశెట్టి రమణకు చెందిన ఆస్తి 33.6 అడుగులు. దక్షిణం: ప్లాట్ నం.12 కొంత వరకు మరియు వలపాక వెంకట లక్ష్మీకు చెందిన ప్లాట్ కొంత వరకు. తూర్పు: దెంగలశెట్టి కోటికీకు చెందిన ఆస్తి 20.5 అడుగులు. పడమర: 33 అడుగులు వెడల్పు రోడ్ 76 చ.గజాలు లేదా 63.54 చ.మీటర్లకు సమానం విస్తీర్ణ సరిహద్దులతో స్థలం, అన్ని సౌకర్యాలతో RCC భవనంతో. ఇందుమూలముగా డిపాజిట్ చేయబడిన ఆస్తి మొత్తం అదంతా. |
| 2. | HOU/ GNTR/ 0921/ 913744 B.O: గుంటూరు | శ్రీమతి తంబులూరి జ్యోతి W/o తంబులూరి కోటేశ్వరరావు, ఇ.నం.4 68, పండరిపురం, 1వ లైన్, ITC గోడౌన్, గుంటూరు, AP 522616 శ్రీమతి తంబులూరి జ్యోతి W/o తంబులూరి కోటేశ్వరరావు, ఇ.నం.1 36, మెయిన్ రోడ్, గోపాలం వారి పాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522626 శ్రీ తంబులూరి కోటేశ్వరరావు S/o రామయ్య, ఇ.నం.1 36, మెయిన్ రోడ్, గోపాలం వారి పాలెం, గుంటూరు, AP-522626 MS. జ్యోతి ఓల్డ్ ఐరన్ స్క్రాప్ ట్రేడర్స్ దాని యజమాని శ్రీమతి తంబులూరి జ్యోతి, ప్రాతినిధ్యం, ఇ.నం.4 68, పండరిపురం, 1వ లైన్, ITC గోడౌన్, గుంటూరు, AP 522616 | 23-03-2024 | రూ. 37,93,127.00/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల తొంభై మూడు వేల ఒక వంద మరియు ఇరవై ఏడు మాత్రమే) | 31-07-2024 (భౌతికంగా) | గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, బందారుపల్లి గ్రామ పంచాయితీ ప్రాంత పరిధిలోని బందారుపల్లి గ్రామం, ఇం.నం. 443/A1A దానిలో 323 చ.గజాల యొక్క విస్తీర్ణం ఇం.నం: 5-10తో, పాత అస్సెస్‌మెంట్ నం.410, కొత్త అస్సెస్‌మెంట్ 529 యొక్క RCC దాబా. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు : బజార్-34 అడుగులు. దక్షిణం: గుంటుపల్లి నాగేశ్వరరావు యొక్క ఆస్తి-78 అడుగులు. పడమర : గుంటుపల్లి నాగేశ్వరరావు యొక్క ఆస్తి 38-6 అడుగులు. ఉత్తరం : సొసైటీ భవనం-87.6 అడుగులు. ఈ సరిహద్దులతో 323 చ.గజాలు లేదా 270.00 చ.మీటర్లు యొక్క స్థలం మరియు నిర్మించబడిన ఒక RCC దాబా ఇల్లు SC నెం. 151210 2000081 మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో. |
| 3. | HOU/ GNTR/ 0322/ 966058 B.O: గుంటూరు | శ్రీ బి సూర్యనారాయణ S/o శ్రీ బి. వెంకట రమణ, 47 81ఎ, గ్రౌండ్ ఫ్లోర్, రిలయన్స్ మార్కెట్ వెనుక, మంగళదాస్ నగర్, 1వ లైన్, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. వద్ద కూడా అందుబాటులో: ఇ.నం.8 24 37, ఫస్ట్ ఫ్లోర్, షాప్ నం.139, 140, 41, 42, వైష్ణవి హోల్ సేల్ క్లాత్ మరియు రెడీమేడ్ సొసైటీ, గుంటూరు, AP 522001. శ్రీమతి బి. మహాలక్ష్మి, W/o బి. సూర్యనారాయణ, 47 81ఎ, గ్రౌండ్ ఫ్లోర్, రిలయన్స్ మార్కెట్ వెనుక, మంగళదాస్ నగర్, 1వ లైన్, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. M/S. లక్ష్మీ శ్రీనివాస ట్రేడర్స్, 47 81ఎ, గ్రౌండ్ ఫ్లోర్, రిలయన్స్ మార్కెట్ వెనుక, మంగళదాస్ నగర్, 1వ లైన్, కొత్తపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001. | 12-04-2024 | రూ. 29,15,727/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పదిహేను వేల ఏడువందల మరియు ఇరవై ఏడు మాత్రమే) | 31-07-2024 (సింబాలిక్‌గా) | ఒక నిర్మించవలసిన సెమి-ఫినిష్డ్ ఫ్లాట్ నం.501. 1000 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో ఉన్న "ఏసుగంటీస్ సిండెరిల్లా" యొక్క నాల్గవ అంతస్తులో ఉన్నది (కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) పైనే పైన పేర్కొన్న స్థలం యొక్క వాటా కొరకు మొత్తం నిర్మాణంలో కేటాయించబడింది అది. సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: బహిరంగం, కామన్ కారిడార్ మరియు బహిరంగం, దక్షిణం: బహిరంగం, పడమర: బహిరంగం, ఉత్తరం: ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.502కు మధ్య బహిరంగం ఈ సరిహద్దులలో ఒక నిర్మాణం చేయవలసి ఉన్న సెమి-ఫినిష్డ్ ఫ్లాట్ నం.501 సదరు ఏసుగంటీస్ సిండెరిల్లా యొక్క నాల్గవ అంతస్తులో ఉన్నది. మరియు అన్ని కామన్ అనుభవ సౌకర్యాలతో మరియు జాయింట్ హక్కులు మరియు ఈజ్‌మెంట్ హక్కులు మరియు అనుబంధాలు వగైరాల అన్నింటితోసహా స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ ఏరియాలో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో సహా. |
| 4. | NHL/ GNTR/ 0919/ 748416 B.O: గుంటూరు | శ్రీ మూతదుగు పట్టాభి రామారావు S/o శ్రీనివాసరావు వెంకట మూతదుగు, ఇ.నం.19,15, 317/8, 9వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. శ్రీమతి మూతదుగు ధనమ్మ W/o నరసింహా తటవర్తి ఇ.నం.19,15, 317/8, 9వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు, AP 522003. శ్రీమతి ప్రియాంక మోదదుగు C/o శ్రీనివాసరావు మోదదుగు, ఇ.నం.19 15 317/8 9వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు, AP 522003. వద్ద కూడా అందుబాటులో: ప్లాట్ నం.588, ఇ.నం.19-15-317/8, IPD కాలనీ, సంగడిగుంట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. M/s MPరామారావు & కంపెనీ C/o మూతదుగు పట్టాభి రామారావు, ఇ.నం.19 15 317/8 9వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు, AP 522003. | 13-05-2024 | రూ. 35,88,667.82 (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందల అరవై ఏడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే) | 31-07-2024 (సింబాలిక్‌గా) | ఇ.నం.1151 నుండి 1153 కలిగిన ఇల్లు, Asst నం.58449 భూమి 88.0 చ.గజాల విస్తీర్ణం బిల్టప్ ఏరియాతో కొలతల విస్తీర్ణం, ఇ.నం.19-15-315 (పాత) వద్ద ఉన్న 69-15-1121 (కొత్త) 8వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు 522003 పొందినది అది, దానిని గుంటూరు (RO) గుంటూరు SRO వద్ద సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.4112/2015 తేది: 23.04.2015 ద్వారా రిజిస్టర్డ్ అయినది అదే. మరియు సరిహద్దులు ఈ విధంగా: (డాక్యుమెంట్ నం.3136/2002 ప్రకారం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌చే అమలు జరపబడిన పూర్వపు షెడ్యూల్ పేర్కొనబడిన ఆస్తి) ఉత్తరం: పరాంకుశం సాంబయ్యకు చెందిన 443 నెం. కలిగిన ప్లాట్ 40.0 అడుగులు, దక్షిణం: బోసుమర్తి వీరభద్రాచారికు చెందిన 444 నెం. కలిగిన ప్లాట్ 40.0 అడుగులు, తూర్పు: షేక్ సుభానికి చెందిన 462 నెం. కలిగిన ప్లాట్ 20.0 అడుగులు, పడమర: 40.0 అడుగుల వెడల్పు రోడ్ 20.0 అడుగులు. |

ప్రదేశం:- గుంటూరు, తేది:- 05.08.2024 అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సంపద ఉప్పునీరు లాంటిది. ఎంత తాగితే అంత దప్పిక పెరుగుతుంది. సంపదకు అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలూ వరుసగా ఉత్పన్నమవుతాయి.

-గోల్డ్‌స్మిత్

# ప్రభుత్వాన్ని కూల్చివేసిన 'కోటా' మంటలు!

ప్రస్పరదాడులతో మధ్యప్రాచ్యం అట్టుడికి పోతుంటే ఇపుడు నిరసనలు ఆందోళనలతో పొరుగుననే ఉన్న బంగ్లాదేశ్‌ప్రభుత్వం కుప్పకూలింది. బంగ్లాదేశ్‌లో ఉవ్వెత్తున ఎగిసిపడిన నిరసనలు, ఆందోళనలు చివరకు దేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామాకు దారితీసేంతవరకూ ఆగలేదు. తాత్కాలికంగా సైనిక పగ్గాలు చేపట్టిన వాకర్ ఉల్ జమాన్ 45 నిమిషాలు మాత్రమే గడువు ఇచ్చి దిగిపోవాలని స్పష్టంచేయడంతో బంగ్లాప్రధాని హసీనా రాజీనామాచేయడం, ఆపై మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్యప్రాంతానికి వెళ్లిపోవడం వంటివి క్షణాల్లో జరిగిపోయాయి. అసలు ఏమిటీ విపరీత ధోరణులు? ఎందుకింత రాద్ధాంతం? 300 మందికిపైగా చనిపోయారు. మరో వెయ్యిమందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. సాక్షాత్తూ ప్రధాని అధికారిక నివాసాన్ని కూడా ధ్వంసంచేసారు. ఎందుకింత హింస ప్రజ్వరిల్లింది. కేవలం రిజర్వేషన్లు ఒక్కటే సమస్యా? మరేదైనారాజకీయ కోణం ఉందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. నిరసనకారులు, ఆందోళనకారుల్లో ఉగ్రవాదులున్నారని, దేశం మొత్తం కర్ఫ్యూవిధించి కఠినంగా అణిచివేయాలని ముందురోజే ప్రధాని హసీనా ఆదేశాలు జారీచేసారు. అనుకున్నట్లుగానే సైన్యం వీధుల్లోకి రావడం ఎక్కడికక్కడ కట్టడిచేయాలని యత్నించినా నిరసనకారులు ఆగలేదు. సరికగా మరింతగా వేలాదిమంది ఆందోళనలో పాలు పంచుకున్నారు. అసలు ఎందుకింత ఆందోళన, ఏమిటీహింసఅనే లోతుల్లోకి వెళితే 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం జరిగిన పోరాటంలో పాల్గొన్న అమరవీరుల కుటుంబాల్లోని వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ షేక్ హసీనా ప్రభుత్వం ఉత్తర్వులు అమలులోకి తెచ్చింది. ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలన్న ఆందోళనలు అప్పటినుంచే ప్రారంభం అయ్యాయి. అయినా కూడా హసీనా ప్రభుత్వం మొండిగా ఈ విధానం అమలుచేయాలని తలపోయడంతో ఇందుకు ప్రతిపక్షాలు కూడా తోడయ్యాయి. ఇదే అదనుగా చూసుకుని ఆందోళన ఉధృతం కావడంతోపాటు రాజకీయ రంగు పులుముకుంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ ఎన్నికలను సైతం బహిష్కరించింది. మరికొన్ని ఇతర విపక్షాలు కూడా ఈ ఆందోళనలో పాలుపంచుకోవడంద్వారా మొత్తం ఆందోళన హింసాత్మ కంగామారింది. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్లను ఐదుశాతానికి కుదిస్తూ తీర్పు వెలువరించింది. సుప్రీం ఆదేశాలను అంగీకరించినట్లే కనిపించినా ప్రభుత్వం తన తీరు మార్చుకోలేదని అదే రిజర్వేషన్లు అమలుచేస్తున్నదని నిరసనకారుల ఆక్రోశం. ఆందోళనలు తగ్గుతాయని భావించిన ప్రభుత్వానికి చుక్కెదురయింది. ప్రధాని రాజీనామా డిమాండ్‌తో ఆందోళనలు ఉగ్రరూపం దాల్చాయి. ప్రభుత్వం తన పంథానుమార్చుకోకుండా 30శాతం అమలుచేస్తామని ప్రకటించడంతో, ఈ వ్యవస్థ వల్ల అధికార అవామీ లీగ్ కార్యకర్తలు, మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని, ప్రతిభ కలిగినవారు నష్టపోతున్నారనే నిరసనలు బయలుదేరి రానురాను హింసాత్మకంగా మారిపోయాయి. ఐదోసారి పాలన పగ్గాలుచేపట్టిన షేక్ హసీనాకు ఈసారి రోజులు కలిసి రాలేదు. గత జనవరిలోనే ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. మార్చినుంచే ప్రారంభం అయిన ఈ ఆందోళన తీవ్రరూపం దాల్చడంతో పాలన చేపట్టిన ఆర్నెల్లకే ప్రభుత్వం కూలిపోయిన పరిస్థితి ఏర్పడింది. కేవలం రిజర్వేషన్లు ఒక్కటేనా అంటే కారణం కానేకాదని అక్కడి రాజ్యాంగ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా ఇందుకు తోడయింది. ఐదుసార్లు ప్రభుత్వం ఏర్పాటుచేసిన అవామీలీగ్‌కు అధికార దర్పం పెరిగిందని, ఏకపక్ష పాలనవల్ల బంగ్లాదేశ్‌లో సామాన్యుల బతికేపరిస్థితి లేదన్న నిరసనలు పెరిగాయి. ఇవన్నీ పేరుకునిపోతూ ఇపుడు రిజర్వేషన్ల రూపంలో ఒక్కసారిగా ప్రజా వ్యతిరేకత పెల్లుబికింది. సినీ నటులు, పారిశ్రామిక రంగం, ఒకటేమిటి అన్ని రంగాలు కూడా రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి మద్దతిచ్చాయి. దీనితో ఒక్కసారిగా హింస కూడా ప్రజ్వరిల్లింది. కట్టలు తెంచుకున్న ప్రజాగ్రహానికి అవామీలీగ్‌ప్రభుత్వం తలవంచక తప్పలేదు. ప్రజలను దేశాన్ని సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత తాత్కాలిక ప్రభుత్వంపై ఉందని, ఆర్మీచీఫ్ పాలన పగ్గాలుచేపట్టినందున శాంతియుత వాతావరణం నెలకొంటుందని ఆశిస్తున్నట్లు హసీనా కుమారుడు సాజిద్ వాజెద్‌జాయ్ చేసినవ్యాఖ్యలుచూస్తుంటే ఇక బంగ్లాదేశ్‌కు మిలిటరీ పాలన ఒక్కటే శరణ్యం అన్నట్లుకనిపిస్తోంది. పాకిస్తాన్ చెరనుంచి భారత్ మద్దతుతో విముక్తి పొంది తూర్పుపాకిస్తాన్ కాస్తా బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్త కర్ఫ్యూ అమలుచేయడంతో పాటు సైన్యాన్ని రంగంలోకి దించుతూ ఉత్తర్వులు జారీచేసారు. కానీ అప్పటికే పరిస్థితి అదుపు తప్పింది. పొరుగుననే ఉన్న శ్రీలంకలో వెల్లువెత్తిన నిరసన తరహాలోనే ప్రభుత్వంపై ఆందోళన కారులు తిరగబడ్డారు. పరిస్థితి చేయిదాటిపోకముందే ఆర్మీ చీఫ్ మొత్తం పాలనను తన అదుపులోకి తీసుకోవడం, ఆందోళనలను అదుపుచేసే కార్యాచరణకు దిగడంతో కొంతవరకూ ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఈ ఉద్రిక్తతలు ఇంకెంత కాలం కొనసాగుతాయో చెప్పలేనిపరిస్థితి ఉంది. ప్రస్తుతం రాజ్యాంగ సంక్షోభంతో సతమతం అవుతున్న బంగ్లాదేశ్‌కు సమీపభవిష్యత్తులో మంచిరోజులు వస్తాయని ఆశించడం కూడా కష్టమే.

మాట్లాడడానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

విజయం వల్ల లాభాలు ఆశించేవారు, ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

# ప్రజావాక్కు



### తెలుగు భాషకు గ్రహణం

ముఖ్యంగా తెలుగు సబ్జెక్టు కూర్పు విషయంలో వృత్తిలోకి కొత్తతరం ఉపాధ్యాయులు ప్రవేశించాక పాత పాఠ్యాంశ పద్ధతులకు తిలోదకాల్చి బోధనా పద్ధతిని సులభతరం చేస్తున్నామనేపేరుతో ఏనాటినుంచోపాఠ్యాంశాల్లో ప్రథమ తాంబూలమందుకున్న పద్యభాగాన్ని నిర్వీర్యం చేయడం జరిగింది. పాఠ్యాంశాల్లో భాగమైన శతకాలు, భారత, భాగవత పద్యాలు కనుమరుగయ్యాయి. తెలుగు సంస్కృతిని, సంప్రదాయబద్ధమైన, ధర్మబద్ధమైన జీవితాన్ని విద్యార్థి దశలోనే వంటబట్టించుకునేందుకు ఉద్దేశించి పద్య, అర్థ, తాత్పర్యసహితమైన పాఠ్యాంశాలు ఆనాడు రూపొందించబడ్డాయి. కాలక్రమేణా పాలకుల ఆలోచనా విధానాలు, సంకుచిత ధోరణులతో భాష కూడా రాజకీయ చట్రంలో ఇరుక్కుని ఆ ప్రభావంతో పదాలన్నీ కుంచించుకుపోయి పెదాలు తడబడుతున్నాయి. ప్రభుత్వ అంకెలలో ఎలా ఉన్నా నేర్చుకునే వారిని చూస్తే తెలుగు భాషను నాల్గవ చివరి స్థానానికి దిగజార్చారు.

-జోస్యుల లక్ష్మీకాంత్, విజయవాడ

### అభివృద్ధికి దూరంగా నూతన మండలాలు

ఇటీవలి కాలంలో నూతనంగా ఏర్పడిన మండల కేంద్రాలు సరైన వసతులు లేకఅభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కనీసం కొన్నిమండల కేంద్రాలకు సరైనరోడ్డు మార్గాలు లేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా లేని పరిస్థితులున్నాయి. ఈ మండల కేంద్రాల నుండి గ్రామాలకు సరైన రోడ్డు మార్గాలు లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. చాలా నూతన మండల కేంద్రాలలో సొంత ఆఫీసులు కూడా లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. నూతనంగా ఏర్పడిన మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### కొత్త వైరస్‌లను అరికట్టాలి

గతంలో కొవిడ్ మహమ్మారి దేశంలో లక్షలాది మంది ప్రాణాలను హరించింది. అప్పుడు నిర్లక్ష్యమే కొవిడ్ విస్తరణకు దారితీసి అనర్థానికి హేతువైంది. ఇప్పుడు కొత్తగా కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో నిఫా, చాందీపుర అనే రెండు వైరస్‌లు ప్రవేశించాయి. ఈ వైరస్‌ల కట్టడికి కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖలు తగు చర్యలు తీసుకొని వీటి నివారణకు పూనుకోవాలి.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### పెన్షన్ పెంచాలి

కేంద్రప్రభుత్వం, ప్రైవేట్ రంగంలో దశాబ్దాలుగా పనిచేసే పదవీ విరమణఅయిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ 1995 కింద గత రెండు దశాబ్దాలుగా ఎదుగుబొదుగు లేని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే వస్తున్నది. కేంద్ర ప్రభుత్వానికి అనేక సార్లు విన్నపాలు చేసినా, ఎంపిలు పార్లమెంట్‌లో ప్రతీ సెషన్‌లోనూ ప్రస్తావించినా ఎలిన వారి కఠిన హృదయం కరుగ లేదు. మొన్నప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇపిఎస్ 95 కింద వచ్చే పెన్షన్ పెరుగుదల ప్రకటన ఆర్థిక మంత్రి ప్రకటిస్తారని ఎదురు చూశారు. ఈ బడ్జెట్‌లో కూడా నిరాశే మిగిలింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏ ఉద్యోగం చేయనివారికి కూడా వృద్ధాప్య పింఛను నాలుగువేలు ఇస్తున్నాయి. ఈ విషయంలో కేంద్రం ఆలోచించాలి. పెన్షన్ పెంచాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించాలి

మాజీ మంత్రి పెద్దిరెడ్డి భూకబ్జా బాధితులు వందల సంఖ్యలో అర్జీలు ఇవ్వడం ఆశ్చర్యం కలిగించడం లేదు. నిజానికి గత ఐదు సంవత్సరాలుగా పాలకపక్ష నేతలు రాష్ట్రవ్యాప్తంగా అనేక విధాలుగా భూఆక్రమణలకు పాల్పడ్డారు. ఇళ్లస్థలాలకు సేకరించిన భూముల్లో కూడా కోట్లాది రూపాయలు దోచుకున్నారు. ప్రభుత్వ భరోసా ఇస్తే నష్టపోయిన వారు వేల సంఖ్యలో ఫిర్యాదులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రభుత్వం ఈ తరహా అర్జీల స్వీకరణ నియోజకవర్గాల వారీగా చేపట్టాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సత్వర నిర్ణయాలు తీసుకోవాలి..

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బీమా సౌకర్యం కల్పించాలి

రోడ్డుపైన వ్యాపారాలు చేసుకునే వ్యాపారులకుజీవిత బీమా సదుపాయం కల్పించడం ముఖ్యం. ఇటీవల చేపలు అమ్ముకునే మహిళ వైపు కారుదూసుకొని రావడంతో మృత్యువాతపడడం గమనించవచ్చు. అలా ఒకేసారి కుటుంబ యజమానులను కోల్పోయి రోడ్డున పడకుండా బీమా కల్పించడం ద్వారా కొంత రక్షణ కల్పించినట్టు అవుతుంది. దేశంలో తొంభైశాతం మంది ప్రజలు అస్థిర రంగంలోనే ఉన్న నేపథ్యంలో ఎల్ఐసితో కలిసి ప్రజలు ప్రభుత్వం 70:30 నిష్పత్తిలో బీమా సౌకర్యం కల్పించే ఏర్పాటు చేయాలి. అస్థిరరంగంలో ఉన్న వారికి అందరికి బీమా సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యమే ప్రజలకు శాపం!

***సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్రబడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలాఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి.***



కె.శ్రీనివాస్

ఇవల కురిసిన భారీ వర్షాలకు ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లోని ఏలూరు, భద్రాది కొత్తగూడెం జిల్లాల పరిధిలో ఉన్న మీడియం ఇరిగేషన్ పెదవాగు ప్రాజెక్టుకు భారీ గండి పడింది. ఏలూరుజిల్లా వేలేరుపాడు మండలంలోని 12 గ్రామాలను తుడిచిపెట్టింది. ఇళ్లు, వాకిళ్లు అన్ని కొట్టుకుపోయాయి. వేలాది కుటుంబాల ప్రజలు నిరాశ్రులయ్యారు. రోడ్లు దెబ్బతిని వేలూరుపాడు మండలంలో 30 గ్రామాల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వందల ఎకరాల్లో ఇసుక మేటలు వేసి పంటలు పండించుకునే అవకాశం లేకుండాపోయింది. పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆస్తినష్టం అంచనా రూ.150కోట్లు పైనే. ఇక్కడ రైతులు, ప్రజల బాధలు వర్ణనాతీతం. పెదవాగు ప్రాజెక్టు గండితో రాష్ట్రం ఉలిక్కిపడింది. ఈ ప్రాజెక్టు నిర్వహణకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు 85:15 నిష్పత్తులు నిధులు ఖర్చు చేయాలి. 1981లో పూర్తి చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టు పరిధి 16వేల ఎకరాలుగా ఇందులో ఏలూరుజిల్లా పరిధిలోని వేలేరుపాడు మండలంలో 13640 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో అశ్వరావుపేట మండలంలో 2360 ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది. ఈ ప్రాజెక్టు నిర్వహణ పనులకు రూ.100 కోట్లు ప్రతిపాదనలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.85 కోట్లు, తెలంగాణ రూ.15 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ప్రాజెక్టు గేట్లు నిర్వహణ లేకపోవడం, గట్టు బలహీనంగా ఉండడం వలన భారీ నష్టానికి కారణమైంది. మూడు భారీగండ్లు, 25 చిన్న గండ్లుపడడంతో నాలుగువేల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. ఇళ్లు, పంటలు, పశువులు, సామాగ్రి అన్నీ కోల్పోయారు. పాలకుల నిర్లక్ష్యానికి రైతులు, ప్రజలు బలైపోయారు. ఒక్క పెదవాగు ప్రాజెక్టే కాదు. అర టిఎంసి వాటర్ స్టోరేజీ సామర్థ్యం కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిని పెంచి సాగువిస్తీర్ణం పెంచే అవకాశం ఉన్నా ఆ దిశగా ప్రణాళికలు కానీ, నిధులు కేటాయింపుకానీ లేకపోవడం అన్యాయమే. ప్రాజెక్టు పరిధి పెంచడం సంగతి అలా ఉంచితే కనీసం గేట్లకు గ్రీజు పెట్టడానికి నిధులు ఇవ్వలేదంటే ఇంతకంటే నిర్లక్ష్యం ఏముంది. ఒకవైపు ప్రభుత్వాధినేతలు రైతు బాంధవులుగా, అపర భగీరథులుగా ప్రచారం చేసుకోవడం తప్ప ఆచరణ శూన్యం. ఏలూరు జిల్లా పరిధిలోని మిగిలిన ముఖ్యమైన జలాశయాల పరిస్థితి ఇదే. పెదవాగు ప్రాజెక్టు ఘటనతోనైనా పాలకులు కళ్లుతెరవాలి. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాల్సిన అవసరం ఉంది. బుట్టాయిగూడెం మండలంలో గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయం 217 మీటర్ల నిల్వ సామర్థ్యంతో ఉంది. దీని నిర్వహణకు రూ.28 లక్షల ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ఐదువేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టు నిర్వహణ చర్యలు చేపట్టడం లేదు. గేట్ల తలుపులకు చిల్లులు పడి వాటర్ లీక్ అవుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. గట్టు బలహీనంగా ఉంది. కాలువల్లో పూడికలు తీయకపోవడంతో తూడు, గుర్రపు డెక్కతో పేరుకుపోయాయి. ప్రాజెక్టు పరిధి పెంచి ఎక్కువ సాగు విస్తీర్ణానికి సాగునీరు అందించే అవకాశం ఉన్నా ముందు నిర్వహణకే దిక్కులేదు. ఎర్రకాలువ నది ఉమ్మడి పశ్చిమ



గోదావరి జిల్లాలో దుఃఖదాయనిగా పేరుగాంచింది. వరదల నుండి రక్షణకోసం జంగారెడ్డి గూడెం మండలం కొంగువారి గూడెం వద్ద కరాటం కృష్ణమూర్తి జలాశయం నిర్మించారు. నాలుగు టిఎంసిల నీరు నిల్వ సామర్థ్యం ఉంది. ప్రాజెక్టులు గట్లు బలహీనంగా ఉండడంతో మూడు టిఎంసిలు వాటర్ వస్తేనేగేట్లు ఎత్తేస్తున్నారు. ఏలూరుజిల్లా పరిధిలో కొయ్యలగూడెం మండలం, తూర్పుగోదావరిజిల్లా పరిధిలో నల్లజర్ల, నిడదవోలు మండలాల్లో పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని తాడేపల్లిగూడెం, తణుకు, భీమవరం తదితర మండలాల్లో వరద ముంపుతో వేలాది ఎకరాల్లో ప్రతియేటా పంటలు దెబ్బతింటున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్వహణకు రూ.15 కోట్లు నిధులు ప్రతిపాదన ఉన్నాయి. కానీ నిధులు మంజూరు కాలేదు. ఈ ప్రాజెక్టు పరిధిలో అత్యధిక భాగం మెట్ట ప్రాంతంగా ఉంది. బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో అన్నదాతల సాగునీటి కష్టాలు వర్ణనాతీతం. అనేక సందర్భాల్లో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. ప్రాజెక్టు విస్తృతిని పెంచి సాగు విస్తీర్ణం పెంచేందుకు మెట్ట ప్రాంతంలో ఎర్రకాలు నది వాటర్ ద్వారా చెరువులు నింపేందుకు అవకాశాలు ఉన్నాయి. పోలవరం మండలం ఎల్.ఎన్.డి పేట వద్ద కొవ్వాడ ప్రాజెక్టుఉంది. దీని నిల్వసామర్థ్యం 90.5 అడుగులు. గేట్లకు గ్రీజుకు కూడా నిధులు లేవు. ఎత్తేన మోటార్లు సైతం పాడైపోయాయి. ప్రాజెక్టు నిర్వహణకు రూ.30 లక్షలు ప్రతిపాదనలు ఉన్నా నిధులు కేటాయింపు లేదు. భారీ వర్షాలకు వరద వచ్చి చేరడంతో నిర్వహణ లోపాలతో ప్రజలు, రైతులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితి. గండ్లు పడితే వేలాది ఎకరాలు రైతులు పంటలు నష్టపోతారు. ఈ ప్రాజెక్టు పరిధి పెంచే అవకాశం ఉంది. ఈ నీటి ద్వారా చెరువులు నింపుకునే విధంగా చర్యలు తీసుకుంటే మరింతగా సాగు ఆయకట్టు పెరుగుతుంది. చింతలపూడి మండలం పరిధిలో నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు ప్రాజెక్టు నిర్మాణం చేశారు. నిల్వ సామర్థ్యం మూడు టిఎంసిలుకాగా 1.7 టిఎంసిలు వాటర్ రాగానే గేట్లుఎత్తివేసే పరిస్థితి ప్రాజెక్టు మెట్టు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. తమ్మిలేరుకు వరద పెరిగితే ఏలూరు నగరంతోపాటు వేలాది ఎకరాల పంటలు ముంపునకు గురవుతాయి. నిర్వహణ పనుల కోసం రూ.15 కోట్లు ప్రతిపాదన చేయగా నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ నిధుల విడుదల చేయలేదు. బుట్టాయిగూడెం మండలం చింతలగూడెం వద్ద రూ.70కోట్లతో పోగొండ రిజర్వాయర్ నిర్మాణం చేశారు. ఈ రిజర్వాయర్ నిర్వహణకు నిధులు లేవు. కాలువలు పూర్తిగా తవ్వలేదు. కోట్లు ఖర్చు పెట్టినా కాలువల తవ్వకం జరగకపోవడంతో రైతులకు సాగునీరు అందే పరిస్థితిలేదు. ఈరకంగా ఏలూరు జిల్లా పరిధిలో ఉన్న సాగునీటి జలాశయాలు నిధుల కొరతతో, పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా నిర్వహణ లోపాలతో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేశామని పాలకులు గొప్పగా చెబుతుంటారు. ఆచరణలో అందుకు విరుద్ధంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్వహణ ఉంది. కొత్తగా ప్రాజెక్టుల నిర్మాణం సంగతి అలా ఉంచితే ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ సక్రమంగా లేదు. గిరిజన ప్రాంతాల్లో కొండ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉండటం వలన వీటిని పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధి చేయవచ్చు. సాగునీరు, తాగునీరు అవసరాలకే కాదు యువతకు ఉపాధి, ప్రభుత్వాలకు ఆదాయ మార్గాలుగా కూడా ఈ జలాశయాలు ఉపయోగించుకోవచ్చు. ఆహ్లాదకరంగా ఉండే కొండలు, అటవీ ప్రాంతాల్లో ఈ జలాశయాలు ఉన్నాయి. కేరళ రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా ప్రతి సాగునీటి జలాశయం ఒక పర్యాటక ప్రాంతంగా ఉంటుంది. అదే తరహాలో ఈ జలాశయాలను కూడా పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలి. ప్రాజెక్టు నిర్వహణ లోపాలను సరిచేయాలి. నిర్వహణకు అవసరమైన నిధులు ప్రభుత్వాలు కేటాయించాలి. పెదవాగు ప్రాజెక్టు నేర్పిన గుణపాఠంతోనైనా పాలకుల వైఖరిలో మార్పు రావాలి. మైనర్, మీడియం సాగునీటి ప్రాజెక్టుల నిధులు కేటాయింపులు, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ●

# ప్రకృతి విపత్తులకు కారణం ఎవరు?

ఐ.ప్రసాదరావు


అనాదిగా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి తన ప్రభావాన్ని చూపుతుంది. ఆస్తి, ప్రాణ, నష్టానికి కారణం అవుతుంది. తుఫానులు, భూకంపాలు, సునామీలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం, అడవుల్లో కారుచిచ్చు, అగ్నిప్రమాదాలు, కరవులు ఇలా వివిధ రూపాల్లో మానవునిపై ప్రకృతి ప్రకోపం చూపెడుతుంది. అయితే ఇటీవల కాలంలో దాదాపు ప్రతీ దేశం ప్రకృతి ప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణ నష్టానికి గురవటం పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. టొర్నోడోలు, మంచు తుఫానులతో యూరప్ దేశాలు, సునామీలతో జపాన్, ఇండోనేషియా వంటి దేశాలు, తుఫానులు, వరదలతో భారత్, పాకిస్థాన్, చైనావంటి దేశాలు తరచూ ప్రకృతిప్రకోపానికి గురి అవుతూ ఆస్తి, ప్రాణనష్టాలను చవిచూస్తున్నాయి. గత 110 సంవత్సరాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల పైబడి ప్రజలు ఈ ప్రకృతి ప్రకోపానికి అకాల మరణానికి గురైనట్లు సమాచారం. అయితే ఇటీవల కాలంలో జరుగుతున్న ఈ ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం మానవ తప్పిదాలు, ప్రభుత్వ యంత్రాంగం, సంస్థలు ఫెయిల్యూర్ అని తెలుస్తోంది. గతంలో కంటే ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. టెక్నాలజీ అభివృద్ధి చెందింది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ, జాతీయ అంతర్జాతీయ స్థాయినుంచి శాటిలైట్, మాధ్యమాలద్వారా అందుతున్న సమాచారం లభ్యం అవుతున్నా, ముఖ్యంగా మన దేశంలో ప్రతీ సంవత్సరం అనేక విపత్తులు సంభవించడం, కోట్ల రూపాయలు ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగుతుంది. వాతావరణ శాఖ, విపత్తు నివారణ సంస్థ పనితీరు, సామర్థ్యంపై పలువురు పెదవి విరుస్తున్నారు. ప్రస్తుతం వయనాడ్ కొండచరియలు విరిగిపడడం ద్వారా వందలమంది మరణించడం ద్వారా విలయనాడుగా మారి ఇది ప్రకృతి ప్రకోపమా? లేక మానవ తప్పిదమా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 41 దేశాలు ఎక్కువప్రకృతి విపత్తులకు గురవుతున్నట్లు, వీటిలో మన భారతదేశం ఉండుట ఆందోళన కలిగిస్తోంది. ప్రతి యేటా దేశ జిడిపిలో రెండుశాతానికి సమానమైన ఆదాయం ఈ ప్రకృతి విపత్తుల ద్వారా నష్టం వాటిల్లుతుందని నివేదికలు చెబుతున్నాయి. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాల్లో ఈ కొండచరియలు విరిగిపడటం, భూప్రకంపనలు, వర్షాలు వరదలతో నష్టపోతుంటే, మరికొన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ తమిళనాడు వంటి తీరప్రాంత రాష్ట్రాలు తుఫానులు వరదలతో నష్టపోతున్నాయి. ఇక మిగిలిన రాష్ట్రాల్లో కరవు తదితరకారణాలతో సతమతం అవుతూఉన్నాయి. కొన్ని సంఘటనలు ప్రకృతి విపత్తులు కాగా, మరికొన్ని మానవ తప్పిదాలు. భారత వాతావరణ శాఖ ఏర్పడి ఇప్పటికే దాదాపు 150 సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ పూర్తిస్థాయిలో కరెక్ట్‌గా ముందస్తు వాతావరణం అందించుటలో విఫలం చెందుతుంది. దీంతో తరచూ అనేకచోట్ల ఆస్తి ప్రాణనష్టం జరుగుతుంది. ప్రమాదాలు జరిగిన తరువాత కూడా నష్టనివారణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విపత్తు నివారణ సంస్థలు కూడా సమర్థవంతంగా పనిచేయడంలేదు. ప్రమాదాలుజరిగినప్పుడు హడావుడి చేస్తున్నారుతప్పా భవిష్యత్తు కార్యాచరణ, ప్రణాళిక రూపకల్పన చేసి, అమలు చేయడం లేదు. దీంతో ప్రతియేటా అనేక చోట్ల ఇటువంటి విపత్తులు జరిగి ప్రాణాలు కోల్పోవటం జరుగుతుంది. పర్యాటకరంగం అభివృద్ధికి, విద్యుత్ ఉత్పత్తి కొరకు, మైనింగ్ పేరుతో కొండలు గుట్టలు ఇష్టానుసారం తవ్వేయడం, అడవులు నరికివేయడంతో ప్రకృతి విపత్తులకు ప్రధాన కారణం అని ఇకనైనా గుర్తించాలి. 1992లో కేంద్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో విపత్తు నివారణ సంస్థ, 10వ పంచవర్షప్రణాళికలో విపత్తు నివారణకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. కే.సి పంత్ ఆధ్వర్యంలో కమిటీ వేశారు. ఈకమిటీ ఇచ్చిన సూచనలు ఏమీ పాటించలేదు. తదుపరి 2005నుంచి జాతీయ విపత్తు నివారణ సంస్థ ఏర్పాటు, అదేవిధంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలోను విపత్తు నివారణ సంస్థలు ఏర్పాటు చేశారు. అయినా వీటిని ఎదుర్కోవటంలో విఫలం చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాలు, సంస్థలు ఈ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా వాతావరణశాఖను బలోపేతం చేయాలి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి వాటిని అందచేయాలి. విపత్తు నివారణకు అధిక నిధులు కేటాయించాలి. ●

# అందరికీ ఒకే చట్టం వర్తించే న్యాయపాలన అవసరం!



బి. వరుణ్

పాత శాసనాలు పాత న్యాయ స్మృతుల స్థానంలో కేంద్రం ప్రవేశపెట్టిన కొత్త న్యాయ చట్టాలు ఈ నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చాయి. వీటిలో విచిత్రమైన అంశాలతోపాటు మంచి విషయాలున్నాయి. మరికొన్ని నిబంధనలను సమూలంగా మార్చాల్సి ఉంది. బ్రిటిష్ కాలపుభారత శిక్షాస్మృతి (ఐపీసీ)కి బదులుగా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)ను కేంద్రం ఇటీవల అమలులోకి తెచ్చింది. నేర న్యాయ స్మృతి (సీఆర్‌పీసీ)స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్)ను ప్రవేశపెట్టారు. భారత సాక్ష్యాధారాల చట్టానికి బదులు భారతీయ సాక్ష్య అధినియమ్ (బిఎస్ఏ) అమలులోకి వచ్చింది. వలస పాలన నాటి మనస్తత్వాన్ని, ధోరణులను వదిలించడానికే కొత్త న్యాయ చట్టాలను తీసుకొచ్చినట్లు కేంద్రం చెబుతోంది. కానీ ఐపీసీ స్థానంలో వచ్చిన భారతీయ న్యాయ సంహితలోని 90 శాతం నిబంధనలు పాత చట్టం నుంచి అరువు తెచ్చుకున్నవే. పాత ఐపీసీ మౌలిక చట్రాన్ని మార్చకుండా బిఎన్ఎస్‌ను ప్రవేశపెట్టామని ఘనంగా చెప్పుకొన్నారు. ఇలా పేరుకు కొత్త చట్టాన్ని తెచ్చామని చెప్పుకొనే కన్నా పాత చట్టానికే తగిన మార్పులుచేర్పులు చేస్తే సరిపోయేది. ఐపీసీలో అత్యంత దుర్వినియోగమైన క్లాజు ఏదైనా ఉందీ అంటే అది రాజద్రోహానికి సంబంధించిన నిబంధనే. యువతీయువకులు ఏదో మామూలుగా చేసిన ట్వీట్లను సైతం ఆధారంగా చేసుకొని రాజద్రోహం కేసులు పెట్టిన సందర్భాలున్నాయి. వలస పాలన అవశేషం లాంటి ఈనిబంధనను రద్దు చేస్తామనే అభిప్రాయాన్ని ప్రజలకూ, సుప్రీంకోర్టుకూ కల్పించినా, చివరకు అది మిథ్యగా తేలిపోయింది. బిఎన్ఎస్‌లో 152వ సెక్షన్ రాజద్రోహాన్ని ఇదివరకటికన్నా తీవ్రమైన నేరంగా పరిగణిస్తోంది. మరింత తీవ్రమైన శిక్షలను విధిస్తోంది. ఈ నిబంధన దుర్వినియోగమయ్యే ప్రమాదం ఎక్కువే. కొద్ది రోజుల క్రితం పాలస్తీనా జెండాను ఊపినందుకు కొందరు వ్యక్తులను అరెస్టు చేశారు. తరువాత రాజద్రోహానికి పాల్పడ్డారంటూ బిఎన్ఎస్ 152వ నిబంధన కింద కేసు పెడితే అడ్డేముంది? నూతన నేర న్యాయ చట్టాల్లో మంచి అంశాలు ఉన్నాయి. అయితే వాటి విషయంలోనూ కొన్ని సందిగ్ధతలు నెలకొన్నాయి. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్‌ఎస్‌ఎస్)లో 185వ సెక్షన్ అలాంటిదే. సోదాలు, స్వాధీనాలు జరిగే సమయంలో ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లోవీడియో తీయడాన్ని ఈ సెక్షన్ తప్పనిసరి చేస్తోంది. ఇది పోలీసు దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేస్తుందని చెబుతున్నారు. అయితే దీనికి అనుసరించాల్సిన ప్రామాణిక పద్ధతిగురించి చట్టంలో



స్పష్టంగా పేర్కొనలేదు. బిఎన్‌ఎస్‌ఎస్‌లోని సెక్షన్ 37 ప్రకారం అరెస్టయిన వ్యక్తుల జాబితాను, ఫొటోలను పోలీసు స్టేషన్‌లో విధిగా ప్రదర్శించాలి. అంతవరకు బాగానే ఉంది. కానీ ఒక వ్యక్తిని అరెస్టు చేసినా దాన్ని రికార్డుల్లో చూపకపోతే ఇది వర్తించదు. మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసుల్లో 60 యేళ్లపైబడిన నిందితులను అరెస్టు చేయకూడదని 35వ సెక్షన్ నిర్దేశిస్తోంది. అయితే నిందితుడి వయసు నిర్ధారణకు ఏ పద్ధతిని అనుసరించాలో స్పష్టం చేయలేదు. ఏదిఏమైనా కొత్త చట్టాలకింద మూడేళ్ల లోపు శిక్షలుపడే కేసులన్నింటిలో బెయిల్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) ప్రకారం ఒక ఉగ్రవాదసంస్థలో సభ్యత్వం కలిగి ఉండటం నేరమే. సదరు సంస్థ సభ్యుడెవరైనా ఉగ్రదాడికి పాల్పడితే, మిగిలిన సభ్యులను శిక్షించవచ్చన్నమాట. చట్టప్రకారం ఎవరినైనా అరెస్టు చేసే అధికారం ఇప్పటికే పోలీసులకు ఉంది. దాన్ని వారు దుర్వినియోగం చేస్తున్నారని తరచూ ఆరోపణలు రావడం మనకు తెలిసిందే. స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిష్ హయాంలో పోలీసులు జవాబుదారీ లేకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తించేవారు. ఇదే ఇప్పటికీ కొనసాగడం శోచనీయం. దీన్ని సరిదిద్దడానికి కొత్త చట్టాల్లో ప్రయత్నం జరగలేదు. బోగస్ అరెస్టులు, బోగస్ ఎన్‌కౌంటర్లకు పోలీసులను జవాబుదారీగా చేయాలి. బెయిల్ మంజూరుకు సంబంధించి బిఎన్‌ఎస్‌ఎస్ 480 సెక్షన్‌లో వాడిన పదజాలంసందిగ్ధంగా ఉంది. దీంతో హత్యారోపణకు గురైన వ్యక్తికి బెయిలు నిరాకరించే వీలు ఏర్పడుతోంది. హత్యానేరం కింద ఒకవ్యక్తిని అరెస్టు చేసిన 40రోజుల్లో ఎన్ని సార్లయినా అతడిని మళ్లీ కస్టడీలోకి తీసుకోవచ్చని ఈ సెక్షన్ పేర్కొంటోంది. అంటే నిందితుడిని ఏకపక్షంగా 40 రోజులు ఊచల మధ్య ఉంచే అవకాశాన్ని ఇది కల్పిస్తోందన్నమాట. బిఎన్ ఎస్ఎస్ 173వ సెక్షన్ జీరో ఎఫ్ఐఆర్ నమోదుకు వెసులుబాటు కల్పిస్తోంది. కానీ నేరం జరిగిన ప్రాంతంలోని పోలీసు స్టేషన్‌కు సదరు ఎఫ్ఐఆర్‌ను వెంటనే బదలీ చేయాలనే నిబంధన ఏదీలేదు. మణిపూర్‌లో ఇద్దరుమహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు జీరో ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసినా, దాన్ని సంబంధిత పోలీసుస్టేషన్‌కు బదలీ చేయడానికిరెండు వారాలు పట్టింది. ఆ ఆలస్యం ఎంత నష్టం కలిగించిందో అందరికీ తెలుసు. కొత్త చట్టాల్లో ఇలాంటి సందిగ్ధ నిబంధనలు మరెన్నో ఉన్నాయి. వాటిపై న్యాయవాదులు రోజుల తరబడి వాదించగలుగుతారు. దాంతో ట్రయల్ కోర్టులు, హై కోర్టులకు పని భారం పెరిగిపోతుంది. కొన్ని కేసులను పాత చట్టాల కింద పరిష్కరించాల్సి ఉంటుంది. అదేమీ తేలికైన విషయంకాదు. ఫలితంగా అంతటా అయోమయం అలముకొని, పెండింగ్ కేసులు మరింత పెరిగిపోతాయి. ఇది బాధితులకు ఏ మాత్రం ఉపయుక్తం కాదు. ఇలాంటి వాటన్నింటినీ సరిదిద్దాలి. లేదంటే అధికార, ధన సంపన్నులకు ఒక చట్టం, సామాన్యులకు మరో చట్టం వర్తిస్తుంది. అందరికీ ఒకేచట్టం వర్తించే న్యాయ పాలనను సాధించాలి. ●

(రచయిత: హైకోర్టు న్యాయవాది)

గుంటూరు వార్త

## అన్నా క్యాంటీన్లను పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 5,ప్రభాతవార్త :** గుంటూరు తూర్పులో ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన అన్నాక్యాంటీన్‌లో ఆకలి తీరుతుందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.సోమవారం గుంటూరు నల్లచెరువు,బస్టాండ్ సెంటర్లో ఏర్పాటుచేసే అన్నా క్యాంటీన్లను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు.అనంతరం నసీర్ మాట్లాడుతూ ప్రతి పేదవాని ఆకలి తీర్చేందుకు 2014లో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కార్మికులు,



కూలీలుచ,ఆటోడ్రైవర్లు, దూర ప్రాంతాలనుంచి వచ్చిన రైతులకుసమాయానికి భోజనం అందించాలనే సదుద్దేశ్యంతో రూ.5లకే అన్నంపెట్టే అన్నా క్యాంటీన్‌ను ఏర్పాటుచేస్తే గత ప్రభుత్వంలో సైకో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వాటిని తొలగించి నిర్వీర్యం చేసి కక్షసాధింపు దిశగా పేదవాడి కడుపు కొట్టారని ఎమ్మెల్యే నసీర్ అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నాలుగో సంతకంగా అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభానికి పూనుకొని చేశారని ప్రభుత్వం ఏర్పాటు చేసిన 45రోజుల్లోనే ఈ మహాకార్యానికి శ్రీకారం చుట్టి ఈనెల ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా రూ.5లకేఅన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేద కార్మికులకు అన్నం పెడతామని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు.అలాగే అన్నా క్యాంటీన్ల పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర వేముల జ్యోతి,మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య,చల్లా ఆంజనేయ ప్రసాద్, వేల్పూరు కిరణ్,ఏడుకొండల ,కొనకళ్ళ సత్యం, ఖుద్దూస్,సాదిక్, కనకారావు,రాజేష్, మౌలాలి,ఈఈ కోటేశ్వరరావు, ఏఈ సునీల్ ఇతర అధికారులు, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేజర్ కాలువకు మరమ్మతులు చేయాలి: ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** మండలంలోని వీరాపురం గ్రామం వద్ద మేజర్ కాలువను సోమవారం ఎమ్మెల్యే యరపతినేని పరిశీలించారు. కాలువలో గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి కాలువకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని విడుదల చేసిన తరువాత నీరు కలుషితం కాకుండా మంచినీటికి, సాగుకు అనుకూలంగా ఉండాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో వైరస్ సోకి దెబ్బతిన్న పత్తిపొలాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, వీరాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

**తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని**



పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో గల లెనిన్ నగర్‌లోని స్థూపం వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పట్టణంలోని అంగన్‌వాడీల ఆధ్వర్యాన తల్లిపాల వారోత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమానికి గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు హాజరై ప్రీ స్కూల్ కిట్లకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సీడీపీవో రుక్సానాబేగం, అంగన్‌వాడీ టీచర్లు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

**సత్తెనపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు విధులను బహిష్కరించారు. కోర్టు ఆవరణలో న్యాయదేవత విగ్రహం వద్ద పోలీస్ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనీల్‌కుమార్, న్యాయవాదులు పూజల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావులు మాట్లాడుతూ న్యాయవాదులపై



పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు సయ్యద్ అబ్దుల్ రహీం, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, రాజవరపు నరసింహారావు, సూరె వీరయ్య, కెఎన్విహెచ్ పి.హరిబాబు, బూతుకూరి రామిరెడ్డి, చవల బాలకోటయ్య, చావ బాబురావు, ఆర్.గోపాలకృష్ణమూర్తి, లేళ్ళ సాంబిరెడ్డి, దోగిపర్తి సాంబశివరావు, తవ్వ హరినాథ్, రామాంజనేయులు, విజయ్, భరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొరవడిన పోలీసు నిఘా..

### - తరచూ చోటు చేసుకుంటున్న దొంగతనాలు

**తెనాలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శాంతి భద్రత పరిరక్షణ, అసాంఘీ కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపే కార్యచరణ, ట్రాఫిక్ నియంత్రణ, దోపిడీలు, దొంగతనాలు అరికట్టే కార్యచరణకు చెక్ పెట్టి పోలీసు వ్యవస్థలో కొరవడిన నిఘా కారణంగా అనేక అసాంఘీక కార్యకలాపాలు, రాత్రి వేళ్ళల్లో దొంగతనాలు, పగలు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ప్రజలను తీవ్రంగా వెంటాడుతున్నాయని చెపాల్పి. ప్రధానంగా ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించే విధానం కనుమరుగైంది. ఈ క్రమంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ అధ్యక్షతన నిర్వహించగా పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం నాయకులు పట్టణంలోని వివిధ సమస్యలపై సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని, వివిధశాఖల సమన్వయంతో ఏర్పాటు చేయాలనే డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షులు దర్శి శివకోటేశ్వరరావు మాట్లాడుతూ అసాంఘీ కార్యకలాపాలకు ప్రధాన కారణం విచ్చల విడి గంజాయి విక్రయాలేనని అన్నారు. పట్టణంలో నిఘా విభాగానికి సంబంధించిన సిసి కెమెరాల పనితీరు సుస్పష్టంగా లేకపోవడంతో ఎటువంటి కార్యకలాపాలు జరిగినా సరైన ఆధారాలు లభించడం లేదన్నారు. సంఘ విద్రోహ చర్యలను అరికట్టేందుకు అవసరమైన మౌలిక వసతులు లేకపోవడం, మరో వైపు రాత్రి వేళ్ళల్లో పోలీసు నిఘా అటకెక్కిందని ఆరోపించారు. గతంలో బ్లూకాట్స్ వ్యవస్థ ఉండేదని వారు తరచూ వార్డుల్లో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండేవారని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఘోరంగా తయారైందన్నారు. వీటన్నిటికి పోలీసు సిబ్బంది కొరత ఉందన్నది వాస్తవమైనా దానిని సరిదిద్దుకుని పట్టణ ప్రజలకు భద్రతగా పోలీసు వ్యవస్థ వ్యవహరించాల్సిన అవసరం ఉందని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ఆర్.యస్.శంకరరావు, సోమయ్యశాస్త్రి చక్రపాణి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీరామనామ క్షేత్రంలో మొక్కలు నాటిన హిందూ ఫార్మసీ విద్యార్థులు

**గుంటూరు విద్య,ఆగస్టు 5,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల జాతీయ సేవాసంస్థ (ఎన్ఎస్ఎస్) విద్యార్థులు గుంటూరు సంపత్‌నగర్‌లోని శ్రీరామనామక్షేత్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన "అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో" భాగంగా మొక్కలు నాటినట్లు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు తెలిపారు.కార్యక్రమంలో మామిడి,తులసి,మారేడు,దానిమ్మ లాంటి మొక్కలను నాటారు,కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.సీతారామయ్య,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,ఫార్మాస్యూటిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం.రామయ్య,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమానికి అన్ని విషయాల్లో సహకరించిన శ్రీరామనామ క్షేత్ర నిర్వాహకులకు,వారి సహచరులకు కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అభినందనలు తెలిపారు.

## నాగార్జునసాగర్ 16 గేట్ల ద్వారా నీటి విడుదల

**విజయపురిసౌత్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు 16 క్రస్టుగేట్లను ఐయిదు అడుగుల మేర ఎత్తి దిగువకు అధికారులు నీటిని విడుదల చేశారు. మొదటగా మధ్యాహ్నం 11.45 గంటలకు 6 గేట్లు, అనంతరం 8 నుంచి 10 గేట్లు, ఆ తర్వాత సాయంత్రానికి 16 గేట్లు 5 అడుగులు ఎత్తి దిగువకు లక్ష అరవైవేల క్యూసెక్కుల నీటిని



విడుదల చేస్తున్నారు. ప్రస్తుత సాగర్ నీటిమట్టం 584 అడుగులకు పెరిగింది. లోతట్టు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రాజెక్టు అధికారులు ఇప్పటికే పోలీసు శాఖ వారికి పలు సూచనలు చేశారు. అధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసు శాఖ వారు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. స్థానిక మత్స్యకారులకు హెచ్చరికలు చేశారు. శ్రీశైలం జలాశయం నుంచి మూడు లక్షల ఇరవై మూడు వేల క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, తల్లి, బిడ్డల ఆరోగ్యం కోసం పాలు ఇచ్చే తల్లులందరికీ మద్దతు ప్రకటిద్దామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆరవ వార్డు లిఖిత్‌సాయి అమర్ కంటి, పిల్లల వైద్యశాల(శ్రీలత హాస్పిటల్) ఆధ్వర్యంలో ఏర్పాటు



బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తదితరులు

చేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం కూడా తల్లి, బిడ్డల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అంగన్‌వాడీల ద్వారా పెద్ద ఎత్తున పౌష్టికాహారాన్ని కూడా అందిస్తుందన్నారు.ప్రతి తల్లి బిడ్డకు పాలిచ్చేవిధంగా చైతన్యం కలిగి ఉండాలన్నారు. అనంతరంపలు పోషకాలతో కూడిన పోషకాహారాన్ని బాలింతలకు అందజేశారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మన్నె సాయిబాబు మాట్లాడుతూ తమ వైద్యశాలలో తల్లిబిడ్డల సంక్షేమం కోసం ప్రతి ఏటా ఇలాంటి ఉత్సవాలు నిర్వహించి చైతన్యం తెస్తున్నామన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మన్నె శ్రీలత, వైద్యశాల సిబ్బంది, నాయకులు చెన్నుపాటి భాస్కర్, ఆరె ప్రసాద్, గురుబాలు, గోవాడ వెంకటకృష్ణారావు, పఠాన్ అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌ను కలసిన గరుడాచల పాలెం బాధితులు

**గుంటూరు విద్య,ఆగస్టు 5,ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం గరుడాచలపాలెం గ్రామంలో జూన్ 4న జరిగిన ర్యాలిలో ఇరువురు దళిత మహిళలను జుట్టుపట్టుకొని కొట్టి,ముగ్గురు ప్రాణాలు తీస్తామని పుస్తెలు తెగ్గోస్తామని,కులం పేరుతో దూషించి పైశాచికంగా దాడిచేసిన సంఘటన పట్ల సిఐడి విభాగం ద్వారా విచారణ జరిపించాలని బాధితులు జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌ను కలసి విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు జరిగిన సంఘటన విషయాలను డైరెక్టర్ కు విన్నవించారు.నెలరోజులపాటు స్థానిక పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేశారని వాపోయారు.జూన్ 8వ తేది నుండి 40కుటుంబాల దళిత మహిళలను సాంఘీక బహిష్కరణకు గురిచేశారని,తమ వర్గానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కోరబండ రవీంద్రను జూన్ 14వ తేదీన చంపబోయారని,తమ వర్గానికి చెందిన కాళ్ళ సాగర్‌ను జూన్ 16వ తేదీన కొట్టి చంపబోయారని ఇలా నాలుగు సంఘటనలు జరిగితే ఒక్కసంఘటన పైనే కేసు నమోదు చేసి,10మంది నిందితులను అరెస్టు చేయకుండా పోలీసులు ఆధిపత్య కులాలకు అధికార పార్టీ వాళ్ళకి తొత్తులుగా మారారని ఆరోపించారు.ఈ సందర్భంగా బాధిత మహిళలు వేల్పూరి మేరీ రాణి,కొరబండి కేజియా,మేరీ,వేల్పూరి జ్యోత్స్నలు జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ సునీల్ వద్ద కనీ్నటీ పర్యంతమయ్యారు.మాకు న్యాయం జరగకపోగా మా భర్తలను అబద్దపు కేసులతో జైలు పాలుచేశారని వాపోయారు. గరుడాచల పాలెం దళితులకు అండగా ఉన్న ప్రముఖ సామాజికవేత్త



జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్ ను కలసి వినతిపత్రం అందజేస్తున్న గరుడాచలపాలెం గ్రామ బాధితులు

డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందర్‌బాబు జాతీయ ఎస్సీకమిషన్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ ఎస్సీఎస్టీ చట్టం ప్రకారం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సిఐడి విభాగంలోని పిసిఆర్ సెల్ చేత విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన ఎస్సీ కమీషన్‌కు విజ్ఞప్తి చేశారు.జాతీయ ఎస్సీ కమీషన్ డైరెక్టర్‌ను కలసివారిలో ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శాంతకుమార్ ,గుంటూరు జిల్లా అధ్యక్షులు వెంకట్రావు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పును పున:పరిశీలన చేయాలి

### -ఏఎన్యూలో ఎన్‌డిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం డిమాండ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 5,ప్రభాతవార్త :** భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈనెల 1వ తేదిన ఎస్సీ రిజర్వేషన్స్‌కు సంబంధించి వెలువరించిన తీర్పును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జాతీయ దళిత విద్యార్థి సమాఖ్య ఎన్‌డిఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ విషయంపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి సోమవారం విద్యార్థి,పరిశోధక,అతిధి అధ్యాపక బృందాలు వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మాట్లాడుతూ రిజర్వేషన్ విధానం వలన ఎస్సీలు లబ్ది పొందటం అనేది కేవలం ఊహాజనితమే అన్నారు.వాస్తవానికి ఎస్సీలను ఉప కులాలుగా వర్గీకరించి రిజర్వేషన్ ఫలాలలను అందించడం వలన సరైన ప్రాతినిధ్యం పొందని వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341,342 ప్రకారం తీర్పు ఇవ్వాల్సిన న్యాయస్థానం వాటిని విస్మరించి తీర్పును ఇవ్వడం ఖచ్చితంగా రాజ్యాంగ విఘాతమే అని





పేర్కొన్నారు. మనువాద భావజాల పాలనలో ఈ దేశ మూలవాసులుగా ఉన్న దళితులను ఒక పథకం ప్రకారం విభజించు పాలించు అనే సిద్ధాంతం ద్వారా వివిధ రకాలుగా వర్గీకరించి తిరిగి వారిని బానిసత్వంలోనికి నెట్టే ప్రయత్నాలు ఈ మనువాద ప్రభుత్వాలు చేపట్టాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ అస్వస్థమైన తీర్పులో అన్ని దళిత సంఘాలతో కలసి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో దళిత విద్యార్థులను చైతన్యం చేసి తమ నిరసనలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుత అధికార ప్రభుత్వాలు ఈ రిజర్వేషన్ విషయంలో ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ అస్పష్ట తీర్పును వారి రాష్ట్రంలో అమలు చేయవద్దని ఎన్‌డిఎస్ఎఫ్ కోరింది.ఈ విషయం సరైన న్యాయం జరిగే వరకు ఎన్‌డిఎస్ఎఫ్ ఉద్యమిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్‌డిఎస్ఎఫ్ అధ్యక్షుడు రత్నసాగర్, కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షుడు రత్నకిషోర్, పరిశోధకులు హర్షవర్ధన్, పావనమూర్తి, శ్రావణ్ పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## క్రీడా ఆణిముత్యానికి ఎమ్మెల్యే నసీర్ ప్రోత్సాహం

**గుంటూరు క్రైమ్,ఆగస్టు 5,ప్రభాతవార్త :** ఢిల్లీలో జాతీయస్థాయిలో జరగబోయే ఐస్‌స్కేటింగ్ పోటీల్లో పాల్గొనేందుకు గుంటూరు తూర్పు నియోజకవర్గం ఆనందపేటకు చెందిన బాలుడు షేక్ పీర్‌బాషకు ఎమ్మెల్యే నసీర్ ఆదేశాలతో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పఠాన్ మహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదగా రూ.8వేలు స్పాన్సర్‌షిప్ అందజేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలు ఉంటాయని వాటిని వెలికి తీసి సానబెడితే అద్భుతాలు సృష్టిసా్తరని ఎమ్మెల్యే అన్నారు.గుంటూరు తూర్పు నియోజకవర్గానికి చెందిన ఐస్ స్కేటింగ్ క్రీడాకారుడు పీర్‌భాష గతంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో మూడు స్వర్ణ పతాకలు,రెండు వెండి పతకాలు సాధించాడని,జిల్లా స్థాయిలో మరెన్నో పతకాలు సాధించాడని ఈనెల 13న ఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించి మన గుంటూరు కీర్తిని దేశస్థాయిలో నిలబెట్టాలని బాలుడికి ఎమ్మెల్యే నసీర్ సూచించారు.అలాగే



అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇచ్చి పిల్లలను ప్రోత్సహించాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఎమ్ నిజాం, జాదా,కోచ్ నైముద్దీన్ పాల్గొన్నారు.

## తిరుమలశెట్టికి ఘన సన్మానం

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమా శంకర్‌ను శ్రీకాళహస్తిలో ఘనంగా సన్మానించారు. శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో తిరుమలశెట్టిని ఘనంగా సత్కరించారు. తిరుమలశెట్టి ఉమాశంకర్ బ్లడ్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ఎవరికి రక్తం అవసరమైనా స్పందించి సకాలంలో రక్తదానం అందించే విధంగా సభ్యులను తయారు చేశారని, ఇది శుభ పరిణామమన్నారు. తిరుమలశెట్టికి సేవా కార్యక్రమాలపై ఉన్న అంకితభావాన్ని తెలియజేస్తుందని సంఘం సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా తిరుమలశెట్టి మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులకు, సేవకులకు, రక్తదాతలు, అన్నదాన దాతలకు ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కిషోర్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### అనంతపురం - విజయనగరం జట్ల మధ్య క్రికెట్ పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో సోమవారం అనంతపురం - విజయనగరం జట్ల మధ్య క్రికెట్ పోటీ జరిగింది. వివరాలను గ్రౌండ్ ఇన్‌ఛార్జి సీతాపతిరావు తెలియజేశారు. అనంతపురం తన మొదటి ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేసింది. జయంతి కృష్ణ 32 పరుగులు చేశారు. విజయనగరం మొదటి ఇన్నింగ్స్‌లో 33 ఓవర్లలో 164 పరుగులు చేసింది. ఆ జట్టును మనుదర్శన్ 61 పరుగులు చేశారు. విజయనగరం జట్టు 23 పరుగుల ఆధిక్యతలో నిలిచింది.

## నరసరావుపేట తహశీల్దార్‌గా కొనికినేని వేణుగోపాల్

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** నరసరావుపేట తహశీల్దార్‌గా కొనికినేని వేణుగోపాల్ సోమవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు రెవిన్యూపరంగా సేవలందించడంలో ముందుంటామన్నారు. మండల అభివృద్ధికి తమవంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు. అదే విధంగా రెవిన్యూపరమైన సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చన్నారు. తనకు తహశీల్దార్‌గా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు ఈ సందర్భంగా తహశీల్దార్ వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యం పదిలం

**మంగళగిరి,ఆగస్టు 5,ప్రభాతవార్త :** బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా బిడ్డ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు.మంగళగిరి పట్టణం గాలిగోపురం గండాలయపేట అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కావ్య హాజరై గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు.తల్లిపాల శ్రేష్టతను వారికి వివరించారు.బాలింతలు గర్భవతులు తీసుకోవలసిన ఆహార అలవాట్లు,పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకొని ప్రభుత్వం అందించే సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్,ఏసిడిపిఓ సరిత,సూపర్‌వైజర్ రత్నకుమారి,ఎయిమ్స్ ప్రతినిధులు హేమంత్ ,లీల,అంగన్‌వాడీ టీచర్స్ సిహెచ్ వినీల,గాయత్రి, విజయలక్ష్మీ, హేమలత, కృష్ణకుమారి బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

### బీరవల్లిపాయ నూతన సర్పంచ్‌గా పసుపులేటి వెంకటస్వామి బాధ్యతలు

రాజుపాలెం, ఆగస్టు 5 ప్రభాతవార్త : మండలంలోని బీరవల్లిపాయ నూతన సర్పంచ్‌గా పసుపులేటి వెంకటస్వామి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గణపవరం -2 నూతన సచివాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన కన్నా లక్ష్మీనారాయణకు, సహకరించిన పార్టీ నాయకులకు ఈ సందర్భంగా వెంకటస్వామి కృతజ్ఞతలు తెలియజేశారు.

### కోరం లేక మండల పరిషత్ సమావేశం వాయిదా

**కారంపూడి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి సోమవారం తెలిపారు. మండలంలో 14 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా, ఒప్పిచర్ల 1 ఎంపీటీసీ శ్రీనివాసరావు, పెద్దకొదమగుండ్ల ఎంపీటీసీ మేకల శారద, పేటసన్నెగండ్ల ఎంపీటీసీ గాడిపర్తి పూర్ణయ్య, మిరియాల ఎంపీటీసీ విజయ మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో మెజార్టీ సభ్యులు లేని కారణంగా వాయిదా వేశామని హాజరు కాని సభ్యులకు నోటీలు ఇవ్వడం జరుగుతుందని ఎంపీడీఓ తెలిపారు.

**సమావేశానికి తెదేపా నేతలు రాక**

కారంపూడి మండల పరిషత్ సమావేశం జరగుతుందని తెలుసుకొని తెదేపా నేతలు కార్యాలయానికి చేరుకున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎంపీటీసీ సభ్యులను ఏకగ్రీవం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో అప్పటి నుంచి వైకాపా నేతలు కార్యాలయాలకు దూరంగా ఉన్నారు. సమావేశానికి వైకాపా నేతలు వస్తారని ఊహించిన తెదేపా నేతలు వారు రాకపోవడంతో వెళ్లిపోయారు.

### ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో పిహెచ్‌డి ప్రధానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 5,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగంలో పరిశోధన చేసినందుకు ఆచంట సంగీత సంఖ్యాయని కి పిహెచ్‌డి (డాక్టరేట్) డిగ్రీని ప్రధానంచేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు.డాక్టర్ పి.బ్రహ్మాజీరావు పరిశోధన పర్యవేక్షణలో సంగీత క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో కాపర్ ఆక్సైడ్ పర్టికుల్స్ ఎక్రాక్ట్ ఫ్రం ఈవేస్ట్ అండ్ ఎఫిషియన్సీ అండ్ వాటర్ క్వాలిటీ క్రైటేరియా అనే అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు.

## స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు లంచ్ బాక్సులు పంపిణీ

**కొల్లూరు, ఆగస్టు 5 (ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొల్లూరులో సోమవారం హోఫ్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ డైరెక్టర్ విన్నకోట ఇమ్మానుయేలు కొల్లూరు పరిసర ప్రాంతాల్లోని 150మంది విద్యార్థులకు లంచ్ బాక్సులు, జామెంట్రీ బాక్సులు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంస్థ ద్వారా ఇప్పటి వరకు అనేక మంది విద్యార్థులకు చేయూతను ఇవ్వడం జరిగిందని, అంతే



కాకుండా కొల్లూరులో ఈ సంవత్సరం వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఈవూరు సురేష్, సంఘ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ మేనేజిమెంట్ ఎన్నికలు పక్కాగా నిర్వహించాలి

### -మండల విద్యాశాఖాధికారి ఎవిహెచ్ ప్రసాద్

**పొన్నూరు, ఆగస్టు 5,ప్రభాతవార్త:** అన్ని పాఠశాలల్లో ఈ నెల ఎనిమిదవ తేదీన జరిగే స్కూల్ మేనేజిమెంట్ ఎన్నికలను పక్కాగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి ఎవిహెచ్ ప్రసాద్ ఆదేశించారు. స్థానిక మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో సోమవారం జరిగిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేనేజిమెంట్ ఎన్నికలు ఎలా నిర్వహించాలి. పాటించాల్సిన నిబంధనలు, తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కలి్పంచారు. సమావేశంలో మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, నోడల ప్రధానోపాధాయులు వైఎస్టీ సాయి, సిఆర్‌ఎంటిలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా బట్టీ ధ్వంసం



**కారంపూడి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కారంపూడి శివారు అటవీ ప్రాంతంలో నాటుసారా బట్టీని పోలీసులు గుర్తించి ధ్వంసం చేసిన ఘటన సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. పిడుగురాళ్ల ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ స్థానిక పోలీసుల సహకారంతో కారంపూడి శివారులో నాటుసారా బట్టీని గుర్తించారు. అక్కడికి చేరుకొని రెండు వందల లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ఆరు లీటర్ల నాటుసారాను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా బట్టీ నిర్వాహకులు వల్లెపు కొండయ్య, బాణావత్ రామాంజినాయక్‌లను అదుపులోకి తీసకున్నారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఈబీ పోలీసులతోపాటు స్థానిక హెడ్ కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావు వారి వెంట ఉన్నారు.

## ఆదరణ కోల్పోయిన బ్రాహ్మణ కుటుంబానికి చేయూత

వినుకొండ,ఆగస్టు5,ప్రభాతవార్త: శావల్యాపురం మండలం కారుమంచి గ్రామానికి చెందిన శివాలయం అర్చకులు శ్రీరామమూర్తి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం నిలువ నీడలేక రోడ్డుపై పడింది. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ పి.వి సురేష్‌బాబు కొంతమంది బ్రాహ్మణ పెద్దలతో కలసి ఈ కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా, సమావేశం

**నూజెండ్ల,ఆగస్టు5,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో వీరభద్రాచారి అధ్యక్షతన ఓడిఎఫ్ ప్లస్ సర్వే, పారిశుద్ధ్య కార్యక్రమాలపై పంచాయితీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు, స్కూల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు, మహిళా పోలీసులు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 8:13 AM Page 1



# బదిలీ సౌకర్యంతో పింఛన్‌కు నో టెన్షన్

**రెంటచింతల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఒకటో తేదీ వస్తోందంటే ఇతర ప్రాంతాల్లో ఉన్న వారిలో ఒకటే ఆందోళన. సామాజిక పింఛన్ డబ్బులు తీసుకోవడానికి సొంతూరుకు పరుగులు తీస్తున్నారు. ఒక్క రోజులోనే పింఛన్లు పంపిణీ పూర్తయ్యేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఒక్క రోజు ముందే గ్రామాలకు చేరుకోవాల్సి వస్తోంది. పింఛన్‌దారులంతా సొంతూర్లకు రావాలని తొలుత పల్లె, పట్టణాల్లో చాటింపు వేయిస్తున్నారు. దీంతో వారందరూ వ్యయ ప్రయాసాలు పడడంతో పాటు రవాణా చార్జీలుగా చేతి చమురు వదిలించుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు పింఛన్‌ను బదిలీ చేయించుకుంటే అక్కడే డబ్బు తీసుకునే వీలుంటుంది

**ఇలా చేయాలి..**

ఎన్టీఆర్ భరోసా పింఛన్లను బదిలీ చేయించుకోవాలనుకునే లబ్ధిదారులు సచివాలయానికి వెళ్లి దరఖాస్తు చేయాలి. పింఛన్ వెబ్‌సైట్లో ఆప్షన్‌ను ప్రభుత్వం ఇచ్చింది. పెన్షన్ ఐడీ, ఏ ప్రాంతానికి బదిలీ చేయాలనుకుంటున్నారో చిరునామా ఇవ్వాలి. నివాసం ఉంటున్న జిల్లా, మండలం, సచివాలయం పేర్లను పేర్కొనాల్సి ఉంది. స్వగ్రామాలకు రాలేని వారు ఉంటున్న చోటే పింఛన్ తీసుకునేలా బదిలీ చేయించుకుంటే పంపిణీ శాతం పెరిగేందుకు మరింత దోహదపడుతుంది.

**సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో శంకరరావు**

ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు వారున్న ప్రాంతంలోనే తీసుకునేలా పింఛన్‌ను బదిలీ చేసుకోవచ్చు. ఈ ఆప్షన్ ప్రతినెలా ఉంటుంది. దీన్ని సద్వినియోగం చేసుకుంటే స్వగ్రామాలకు రావాల్సిన అవసరం ఉండదు.



# ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నామని, పట్టణ పరిధిలో ఎక్కడా అపరిశుభ్రత అనేది కనిపించకూడదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని 8,11,21,29,30 వార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ఆయన పర్యవేక్షించారు. స్వయంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు వార్డుల్లో, వీధుల్లో పర్యటించారు. ప్రత్యేకంగా ఫాగింగ్ చేశారు. అదే విధంగా కాలువలను పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు. వర్షంలోనూ మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తో పాటు పార్టీ నాయకులతో కలిసి శానిటేషన్ డ్రైవ్‌లో ఎమ్మెల్యే అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళుగా పట్టణ పరిధిలో పారిశుద్ధ్యం పూర్తిగా అశ్రద్ధ చేశారన్నారు. ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేశారన్నారు. ఏళ్ల తరబడి సిల్ట్ తొలగించకపోవడంతో మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. దోమలు పెరిగి అంటువ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలోనే దోమలపై దండయాత్ర అనే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో నరసరావుపేటలోనూ స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను పట్టణంలో పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, మున్సిపల్ కమిషనర్ తదితరులు

# తహశీల్దారుకు సత్కారం

**దుర్గి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** దుర్గి తహశీల్దారు ఫణీంద్రకుమార్‌కు ఘన సత్కారం జరిగింది. నూతనంగా తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఫణీంద్రకుమార్‌ను పోలేపల్లికి చెందిన టిడిపి నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. తమ గ్రామంలో సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. తహశీల్దారును కలసినవారిలో మాజీ సర్పంచ్ పాలువాయి బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు బూసాని నాగరాజు, దేశం వెంకటరెడ్డి, గోకాని వెంకటగురవయ్య, బిట్టు అనంత రామయ్య, బూసాని చిన్నసుబ్బారావు, మీసాల దేవసహాయం, నామసాని సైదయ్య తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దారును సన్మానిస్తున్న టిడిపి నాయకులు

# అన్న క్యాంటీన్ ఆధునీకరణకు రూ.12లక్షలు......

**వినుకొండ, ఆగస్టు5, ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్తపేట తల్లి పిల్లల ఆసుపత్రి సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ఈ నెల 15వ తేదిన పున: ప్రారంభం కానుంది. గతంలో రూ. 40లక్షలు వ్యయంతో భవనం నిర్మించగా వైకాపా అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లు మూసివేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మళ్లీ అన్న క్యాంటీన్లు ప్రారంభించడానికి ఆదేశాలు ఇవ్వడంతో రూ. 12లక్షలు వ్యయంతో ఆధునీకరణ చేసినట్లు అధికారులు తెలిపారు.



# పులిచింతలకు 1,32,000 క్యూసెక్కుల నీటి విడుదల

**రెంటచింతల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కృష్ణానదిపై నిర్మితమైన టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్ట్ నుంచి పులిచింతలకు 1,32,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజు తెలిపారు. తొలుత పూజలు నిర్వహించి 11 క్రస్ట్‌గేట్లను ఎత్తినట్లు పేర్కొన్నారు. ఎగువన ఉన్న నాగార్జున సాగర్ నుంచి 1,32,000 క్యూసెక్కులు నీరు వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్లు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌కున్న 20 క్రస్ట్‌గేట్లకు గాను 11 గేట్లను ఎత్తామని, అందులో 6 గేట్లు 25 మీటర్లు గేట్లు 2 మీటర్ల ఎత్తి 124000, రెండు యూనిట్ల ద్వారా విద్యుదుత్పత్తి అనంతరం టేల్‌రేస్ ఛానల్ ద్వారా 8 వేలు క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.01 మీటర్ల నీరుండగా ఆ నీరు 6.87 టీఎంసీలకు సమానమన్నారు. పూర్తి స్థాయి నీటిమట్టం 7.080 టీఎంసీలు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.9ఎంయూల విద్యుత్ తయారైందన్నారు. నదిలో చేపల వేటకు వెళ్లవద్దని మైక్ ద్వారా హెచ్చరిక జారీ చేశామన్నారు.

# బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**మాచర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త:** బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. కర్నూల్ జిల్లా డోన్‌కు చెందిన రేణుక యల్లమ్మ (21) మండల పరిధిలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకెండ్ ఇయర్ చదువుతోంది. సదరు కళాశాలకు చెందిన పట్టణంలోని హాస్టల్‌లో ఉంటోంది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో హాస్టల్‌లో ఫ్యాన్‌కు గురి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయ తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



# కార్డ్స్ సంస్థ సేవలు అభినందనీయం

## -మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు

మాచర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త: పేద వర్గాల విద్యాభివృద్ధికి బాలబాట ద్వారా కార్డ్స్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ వెంకటదాసు అన్నారు. పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీలో సోమవారం నిర్వహించిన బాలబాట ఆర్గనైజర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యా ద్వారానే సమాజంలో పేద వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందన్నారు. అనంతరం 1200 కుటుంబాలకు కార్డ్స్ సంస్థ ఆధ్వర్యాన 10 రకాల కూరగాయల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్, యేసుపోగు చంద్రరావు, బాలబాట ఏసీవో పేరుపోగు ప్రసాద్, వినుకొండ రాంబాబు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం లబ్దిదారులకు బిల్లులు చెల్లింపుపై హర్షం : జనసేన రాష్ట్ర నాయకుడు బాలాజీ

చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త: ఎన్టిఆర్ గృహ నిర్మాణ పథకం లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించిందని, గతంలో నిలిచిపోయాన ఇళ్లకు బిల్లులు చెల్లించడానికి ప్రభుత్వం సంసిద్దత వ్యక్తం చేయడం లక్షలాదిమంది లబ్దిదారులకు శుభవార్త అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ టిడిపి హయంలో ఎన్టిఆర్ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా సాగటంతో పాటు అంతే స్దాయిలో బిల్లులు చెల్లించేవారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎక్కడ బిల్లులు అక్కడ ఆగిపోయాయని గుర్తుచేశారు. ఇళ్లనిర్మాణం పూర్తయినా, వివిద ధశలతో ఉండటంతో బిల్లులు ఇవ్వాలంటూ ఐదేళ్లుగా కాళ్లు అరిగేలా తిరిగినా అప్పటి ప్రభుత్వం కరుణించలేదని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో నిర్మాణాలు చేశారన్న అక్కసుతో పేదల ఇళ్లపై కక్ష్య సాధింపుతో వ్యవహరించారని మండిపడ్డారు. టిడిపి హయంలో నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులకు బిల్లులు మంజూరు చేయాలని ఇటీవల గృహనిర్మాణంపై జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాటి ఇళ్ల లబ్దిదారులకు మేలు కలిగించేవిధంగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. టిడిపి హయంలో నిర్మాణం చేపట్టిన ఇళ్లకు బిల్లులు ఇస్తామని సియం ప్రకటించడంతోపాటు, మరో వైపు కొత్తగా ఇళ్ల నిర్మాణం చేపట్టేవారికి రూ4లక్షలు ఇవ్వాలని నిర్ణయించడంతో పేదలు సులభంగా స్వంత ఇళ్లు సాకారం చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. గత టిడిపి హయంలో ఇళ్ల నిర్మాణాలకు రూ 2లక్షలు ఇవ్వగా, వైసిపి అధికారంలోకి వచ్చిన అనంతరం నిర్మాణ సామాగ్రి భారీగా పెరిగినా, నిర్మాణ వ్యయం పెంచాల్సింది పోయి కేవలం రూ1.80లక్షలు మాత్రమే చెల్లించడంతో పేదలు స్వంత ఇళ్లు నిర్మించుకోలేక పోయారని అవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొత్తగా ఎంపిక చేయబోయే లబ్దిదారులకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇవ్వాలని నిర్ణయించడంతో నిర్మాణాలకు ఆసక్తి చూపే అవకాశం ఏర్పడిందన్నారు.


జనసేన సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**రొంపిచర్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకునికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నివాళులర్పించారు. సోమవారం మండలంలోని విప్పర్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఈ సందర్భంగా ఆయన పరామర్శించారు. సంఘటన పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. చేతికి అందిన బిడ్డలు అర్ధాంతరంగా తనువుచాలిస్తే ఆ తల్లిదండ్రుల కడుపు కోత భరించలేనిదన్నారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



**ఎమ్మెల్యే అరవింద్‌బాబును కలిసిన వడ్డెర సంఘం నాయకులు...**

పట్టణ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల పాండు రంగారావు, ఉపాధ్యక్షులు వల్లెపు కృపారావు, రాష్ట్ర కార్యదర్శి కుంచాల వెంకట్రావు, వేముల శంకరనారాయణ, ఒర్సు గోవిందు, వల్లెపు లక్ష్మయ్య, వేముల శివ తదితరులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డెర సంఘం నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేల్పుల సింహాద్రియాదవ్, నాయకులు వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్ధికి ఒక లక్ష్యం ఉండాలి: ఎమ్మెల్యే జీ.వీ

**వినుకొండ, ఆగస్టు5, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్ధి ఒక లక్ష్యాన్ని పెట్టుకొని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కష్టపడాలని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కాలేజి విద్యార్ధులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, రాతపుస్తకాలు, బ్యాంగులు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రిన్సిపల్ టి. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీ.వీ విద్యార్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. గతంలో స్కూల్ పిల్లలకు మాత్రమే పరిమితమైన పుస్తకాల పంపిణీ నేడు విద్యాశాఖమంత్రి లోకేష్ చొరవతో కళాశాల విద్యార్ధులకు కూడా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యూనిఫాం, పుస్తకాలు అందజేత

**సత్తెనపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం, వేద ప్రకాష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 400 మంది ఇంటర్ విద్యార్ధినీ విద్యార్ధులకు ఉచితంగా సమ దుస్తులు, నోట్, పాఠ్య పుస్తకాలు అందజేశారు. సోమవారం ఆశ్రమంలో మఠాధిపతి చింతాడ లలితాంబ మాతాజీ విద్యార్ధులకు రెండు జతల దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఆశ్రమం, సొసైటీ సంయుక్తంగా పేద విద్యార్ధులకు పుస్తకములు, దుస్తులు అందించిందన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆశ్రమ ట్రస్ట్ ద్వారా ఉచిత ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. సొసైటీ కార్యదర్శి ప్రభావతి మాట్లాడుతూ ఆశ్రమం ద్వారా పేద విద్యార్ధులకు సహాయం చేస్తున్న మఠాధిపతి మాతాజీకి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్ధులకు ఆశ్రమం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ ఎస్.అరుణ, పి.అనూష, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారికి రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆహ్వానం

**తెనాలి, ఆగస్టు 5 ప్రభాతవార్త :** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఢిల్లీకి రావలసినదిగా తెనాలి పట్టణానికి చెందిన చిరు వ్యాపారికి రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆహ్వానం రావడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే స్థానిక బాలాజీరావుపేటకు చెందిన తోపుడు బండిపై చిరు వ్యాపారం చేసుకునే మెగావత్తు చిరంజీవికి ఈనెల 15న జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు రావలసిందిగా రాష్ట్రపతి కార్యాలయం నుండి ఆహ్వానం లభించడం ఇది కూడా రాష్ట్రంలో చిరంజీవికి మాత్రమే ఈ అవకాశం లభించడం గమనించాల్సిన అంశం. కరోనా కష్టకాలంలో తన జీవన విధానాన్ని సక్రమమైన పందాలో నడిపించుకునేందుకు ప్రధాన మంత్రి స్వనిధియోజన పథకాన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా చిరంజీవికి ఈ అవకాశం లభించింది. మొదట రూ.10వేలు రుణం తీసుకున్న చిరంజీవి ఆ రుణాన్ని సక్రమంగా డిజిటల్ చెల్లింపుల ద్వారా చెల్లించి రుణాన్ని రద్దు చేశారు. ఆ తరువాత రూ.20వేలు, రూ.50వేలు రుణాలను సక్రమమైన పందాలో బ్యాంకులకు డిజిటల్ పద్దతిలో బకాయిలు చెల్లిస్తూ ప్రధాన మంత్రి స్వనిధియోజన పథకం సద్వినియోగం చేసుకున్న కోవలో చిరంజీవికి ఈ అవకాశం లభించింది. ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకుని డిజిటల్ మనీ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా చిరంజీవి తనదైన పందాలో ముందుకు వెళ్ళారు. తనకు లభించిన అవకాశం పట్ల చిరంజీవి మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చిరు వ్యాపారిగా తనకు అవకాశం లభించడం ఆనందంగా ఉందని, ప్రధాన మంత్రి స్వనిధియోజన పథకానికి తాను ఎంపిక అయ్యేందుకు తోడ్పిన మున్సిపల్‌శాఖలోని మెప్మా విభాగానికి, ఆర్‌పిలకు చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ డిజిటల్ మనీ విధానాన్ని కొనసాగించడం ప్రభుత్వం ద్వారా లభించిన రుణ పద్దతిని తన జీవితాన్ని సక్రమంగా మల్చుకునేందుకు వినియోగించుకున్నందు వలనే తనకు ఈ అవకాశం లభించిందని భావనను వ్యక్తం చేశారు.

# నూజెండ్ల తహశీల్ధార్‌గా రమేష్‌కుమార్

**నూజెండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** నూజెండ్ల మండల తహశీల్ధార్‌గా నూతనంగా రమేష్‌కుమార్ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. సాధారణ బదిల్లో భాగంగా నెల్లూరు నుంచి నూజెండ్ల మండలానికి వచ్చారు. గతంలో దుర్గి మండలంలో రమేష్‌కుమార్ బాధ్యతలు నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్రస్దాయి తైక్వాండో పోటీలలో సత్తాచాటిన చైతన్యలిటిల్స్ విద్యార్ధులు

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీపేటలో ఉన్న చైతన్యలిటిల్స్ విద్యార్ధులు ఈ నెల 2,3,4 తేదీలలో తాడిపర్తి, అనంతపురం జిల్లాలలో నిర్వహించిన రాష్ట్రస్దాయి తైక్వాండోపోటీలలో పాల్గొన్నారు. మొత్తం 6గురు విద్యార్ధులు చైతన్యలిటిల్స్ నుండి పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. వారిలో అనంతశ్రీ సాయిగణేష్, ఎస్‌కె హనీఫా, పి నీహారికలు కాంస్యపతకాలు సాధించారు. కాగా సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పతకాలు సాధించిన విద్యార్ధులను పాఠశాల డైరక్టర్ ఈవి గిరీష్‌బాబు అభినందించారు. ఈ సందర్భంగా గిరీష్‌బాబు మాట్లాడుతూ ఇలాంటి జాతీయ క్రీడలలో పాల్గొనటం ద్వారా విద్యార్ధులు స్పోర్ట్స్ కోటాలో అత్యుత్తమ అవకాశాలు అందిపుచ్చుకోగలరని తెలిపారు. మిగితా విద్యార్ధులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని క్రీడలపట్ల అవగాహన పెంపొందించుకొని క్రీడా స్పూర్తితో మెలగాలని తెలియచేశారు. విద్యార్ధులను తీర్చిదిద్దిన కోచ్ అనురాధయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డివి లక్ష్మి, ఎట రామకృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


తాడిపర్తి, అనంతపురం జిల్లాలలో జరిగిన రాష్ట్రస్దాయి తైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన చైతన్య లిటిల్స్ విద్యార్ధులు

# తల్లిపాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు..

**పొన్నూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తల్లిపాలు ముద్దు...డబ్బాపాలు వద్దు అనే నినాదాలతో వీవర్స్ కాలనీ మార్మోగి పోయింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ఐసిడిఎస్ ప్రాజెక్ట సూపర్‌వైజర్ శ్యామల మాట్లాడుతూ తల్లిపాలు అమృత మని...మనకు దేవుడిచ్చిన వరమన్నారు. మొదట వచ్చిన ముర్రుపాలలో ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, మినరల్స్ 90శాతం నీరు ఉంటుందన్నారు. అవి బిడ్డకు అంటువ్యాధులు సోకకుండా రక్షణ కవచంగా ఉంటాయన్నారు. తుకారం రైస్‌మిల్, గాజులపాలెం, వీవర్స్ కాలనీ, ఎస్టీకాలనీ, 27వ వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం ఝాన్సీ, శావర్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు ఫహీమ్, జబీనా, వెంకాయమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.


తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

# ఈ క్రాప్ పంట నమోదు త్వరగా పూర్తిచేయాలి : తహశీల్ధార్ నెహ్రుబాబు

**అమృతలూరు, ఆగస్టు 5, ప్రభాత వార్త:** రెవిన్యూ, వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో " ఈ క్రాప్ పంట నమోదు"ను త్వరగా పూర్తి చేసి మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో ఉంచాలని తహశీల్ధార్ కె.నెహ్రుబాబు తెలిపారు. స్థానిక తహశీల్ధార్ కార్యాలయంలో సోమవారం జాయింట్ అజిమాయిషిపై ఈ పంట నమోదుకు సంబందించి మండల పరిధిలోని విఆర్‌ఓలకు, విఏఏలకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహశీల్ధార్ నెహ్రుబాబు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సర్వే నంబర్లు వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలియజేయడంలో విఆర్‌ఓల పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఎట వి.లోకేశ్వరి మాట్లాడుతూ నిజమైన పంట సాగుదారులను, కౌలు రైతులను గుర్తించి 2024లకు సంబందించిన ఈ పంట నమోదు సెప్టెంబర్ 15వ తేది లోపు పూర్తి చేయాలన్నారు. అనంతరం రైతుల అభ్యర్థనలు ఏమైన ఉంటే వాటిని స్వీకరించి సెప్టెంబర్ 30లోపు సామాజిక తనిఖీ పూర్తి చేయాలని ఎట తెలిపారు. కార్యక్రమంలో విఆర్‌ఓలు, విఏఏలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎట లోకేశ్వరి

# క్రీడాకారులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**నాదెండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామంలో టిడిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన పల్లె క్రీడా వికాసం కార్యక్రమంలో బాగంగా సచిన్‌స్పోర్ట్స్ అధినేత పూదోట కిషోర్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని క్రీడా కారులకు అందచేశారు. ప్రతిపల్లెకు ఇదేవిధంగా భవిష్యత్‌లో దశలవారీగా పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా పూదోట కిషోర్ వివరించారు. గతంలో పార్టీ గురించి కృషిచేసిన యువతకు ఆర్దికంగా, సామాజికంగా ఎదిగేలా చేస్తామని గ్రామ టిడిపి అధ్యక్షుడు పూదోట అంతయ్య తెలిపారు.



# పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు : సి.ఐ. విజయ్‌చరణ్

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** పోలీసులపై దాడులు చేసినా, వారి విధులకు ఆటంకం కలిగించినా కఠినచర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అర్ధ రాత్రి గడియారస్తంభం వద్ద పోలీసులపై ఇద్దరు యువకులు దాడికి ప్రయత్నించారన్నారు. రాత్రి 11 గంటల సమయంలో ఇద్దరు యువకులు మద్యం మత్తులో ఒక యువకుడిని ఇబ్బంది పెడుతున్నారని పోలీసులకు సమాచారం వచ్చిందన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో వారిపై సైతం యువకులు దాడికి ప్రయత్నించారని తెలిపారు. పోలీసుల పట్ల అణుచితంగా ప్రవర్తించి విధుల్లో ఉన్న అధికారులను దుర్భాషలాడిన వారిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించడం జరిగిందన్నారు. భవిష్యత్తులోనూ ఇష్టానుసారంగా రాత్రి వేళ మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 11 గంటల తర్వాత అర్ధరాత్రి సమయంలో అత్యవసరం అయితేనే బయటకు రావాలన్నారు. పట్టణంలో అసాంఘిక చర్యలు ఏమైనా జరిగితే నేరుగా తమకు సమాచారం అందించాలని, ప్రజలు ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సి.ఐ. విజయ్‌చరణ్ సూచించారు.

# తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం.....

**నూజెండ్ల, ఆగస్టు5, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో వీరభద్రాచారి, ఈవోపిఆర్డి రవికుమార్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ విన్యాసమ్మ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన 1లోపు తల్లిపాలు తాగించాలన్నారు. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ పౌష్టికాహారం అని చెప్పారు. 6నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని 7నెల నుంచి తల్లిపాలు కొనసాగిస్తూనే అనుబంధ ఆహారాన్ని అలవాటు చేయాలని వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగలక్ష్మి, కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఏఎం ఇంజనీరింగ్ కళాశాలలో యోగా

**నరసరావుపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఎంఏఎం ఇంజనీరింగ్ కళాశాలలో యోగా శిక్షణా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్యలు యోగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగా ట్రైనర్ రామిశెట్టి లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ యోగా వలన శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. నిరంతర యోగా ప్రక్రియతో అనేక రకాలైన వ్యాధుల నుండి దూరం కావచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, అధ్యాపకులు, విద్యార్ధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు చిలకలూరిపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

**చిలకలూరిపేట, ఆగస్టు5, ప్రభాతవార్త:** చిలకలూరిపేట మండలంలో మంగళవారం ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంటవరకు పసుమర్రు, మానుకొండవారిపాలెం, గొట్టిపాడు, మిట్టపాలెం, ఈవూరివారిపాలెం, నాగబైరువారిపాలెం, గోరంట్ల వారిపాలెం, మరియు పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

6-8 pg 9.qxd:6-8 pg 9.qxd 01/01/01 8:02 AM Page 1



# పెంపకాన్ని బట్టి ఎదుగుతారు..



**పిల్లలకు మొదటి పాఠశాల ఇల్లే.. తల్లిదండ్రుల ప్రభావం, వారి పెంపకంలోనే వ్యక్తిత్వం తీర్చి దిద్దుకుంటారు. భవిష్యత్తులోకి అక్కడి నుంచే అడుగులేస్తారు. పెంపకానికి ఇంతటి ప్రాముఖ్యం ఉంది. అయితే దీని వెనక ఉన్న తల్లిదండ్రులు, వారు పెంచే విధానాలు పలు రకాలు. వీటిని బట్టి పిల్లలెలా ప్రభావితులు అవుతారో నిపుణులు చెబుతున్నారిలా..**

దండించి చెబితే.. పిల్లలపట్ల తల్లిదండ్రులు నిరంకుశత్వాన్ని ప్రదర్శిస్తారు. క్రమశిక్షణ తప్పిందా.. దండిస్తారు. ప్రతి విషయం తమకు నచ్చేలా చేయాలని పిల్లలపూ ఒత్తిడి తెస్తారు. నియమనిబంధనలు పాటించేలా చేస్తారు. ఎదురు ప్రశ్నించే అవకాశాన్నివ్వరు. ఈ పెంపక ప్రభావంతో పిల్లలు యుక్త వయసుకొచ్చేసరికి నలుగురితో కలవలేకపోవడం, కుంగుబాటు లాంటి మానసిక అనారోగ్యా లకు లోనవుతారు. యూనివర్సిటీ ఆఫ్ లూవెన్ అధ్యయనంలో ఇది వెల్లడైంది కూడా. కొరవడిన ఆత్మవిశ్వాసంతో, చిన్న వైఫల్యాన్ని కూడా అంగీకరించలేని స్థితిలో ఉంటారు.

**మీరే లక్ష్యాన్ని నిర్ణయిస్తే..** ఈ రకమైన పెంపకంలో పిల్లలు తమ అభిప్రాయాలను చెప్పడానికి తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తారు. పొరపాట్లు చేస్తే వాటి నుంచి పాఠాలు నేర్చుకోవడానికి అవకాశాలన్నిస్తారు. అయితే తమ లక్ష్యాలనే పిల్లలు సాధించాలని కోరుతారు. పిల్లలకంటూ ప్రత్యేక అభిప్రాయం ఉండటం వీరికి నచ్చదు. తప్పటడుగు వేసినా, అనుకున్న ఆశయాలను వారు చేరలేకపోయినా శిక్షిస్తారు. ఇలా పెరిగిన పిల్లల్లో క్రమశిక్షణ ఉన్నా..నచ్చిన రీతిలో ఉండే స్వేచ్ఛ లేదనే వేదన ఉంటుంది. అందరికన్నా ముందు ఉండాలనీ, ఎదుటివారితో నిత్యం పోటీగా ఉంటూ.. అన్నింటిలో తామే నెగ్గాలనే ఆలోచన వీరిలో కనిపిస్తుంది. తల్లిదండ్రులకోసం నచ్చని లక్ష్యాన్ని చేరుకొని అసంతృప్తిగా జీవిస్తారు. స్నేహంగా ఉంటూ.. అరుదుగా పిల్లలను క్రమశిక్షణలో ఉంచుతారు. సంతానం నుంచి ఎక్కువగా ఆశించరు. పిల్లలతో స్నేహంగా ఉంటారు. వారి ఆశయాలు, లక్ష్యాలకు విలువనిచ్చి స్వేచ్ఛనిసానతరు. పిల్లలపట్ల బాధ్యతగా ఉంటారు తప్ప, అధికారాన్ని ప్రదర్శించరు. ఈ పెంపకంలో పిల్లలు అనుకున్నంత ఉన్నతస్థానాలు చేరుకోలేకపోయినా.. జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా పరిష్కరించుకోగలుగుతారు.

బాధ్యత లోపిస్తే... పిల్లలపట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్య ధోరణి ప్రదిర్శస్తారు. మాటామంతీ ఎక్కువ ఉండదు. కన్నందుకు బాధ్యత వహిస్తామనే ధోరణి కనిపిస్తుంది. అవసరాలన్నీ తీరుస్తారు తప్ప పిల్లల భవిష్యత్తును పరిగణనలోకి తీసుకోరు. సలహా సూచనల్విరు. మరి కొందరైతే పిల్లల బాధ్యతను కొంచెం కూడా పట్టించుకోరు. అవసరాలు తీర్చాలనే ఆలోచనా ఉండదు. వేధింపులకూ గురి చేస్తుంటారు. ఇటువంటి తల్లిదండ్రుల వద్ద పెరిగిన పిల్లలు యుక్తవయసుకొచ్చేసరికి స్వీయ నియంత్రణ కోల్పోతారు. పెద్దగా సక్సెస్ కాలేక, కారణం ఎదుటివారే అనే భావనలో ఉంటారు. ◻

# చేతి వృత్తులకు చేయూత ఇవ్వాలని..

మన దేశంలో హస్తకళా నైపుణ్యానికి కొదవలేదు. కానీ, వాటికి సరైన ఆదరణ గుర్తింపు దక్కితేనే.. అది కలకాలం నిలుస్తుంది. దేశం ఆర్థికంగానూ స్థిరపడుతుంది. ఆ ఆశయంతోనే మా 'గ్రామ్యం' ఏర్పాటైంది అంటారు దీని కోఫౌండర్ రక్కీ తిమోతి.

రక్కీ స్వస్థలం కేరళ. అర్థశాస్త్రంలో పిహెచ్‌డి చేశారు. ఆపై కొచ్చిలోని సెంటర్ ఫర్ సోషియో ఎకనామిక్ అండ్ ఎన్విరాన్మెంటల్ స్టడీస్‌లో ఫెలోషిప్ చేశారు. లేబర్ ఎకానమిస్ట్‌గా దేశ వ్యాప్తంగా పర్యటించారు. అప్పుడే, అసంఘటితకార్మికులు, చేతివృత్తుల కళాకారుల పరిస్థితిని గమనించారామె. అదే రక్కీ జీవితాన్ని మలుపు తిప్పింది. పేదరికంలో మగ్గుతూ కూడా కళను బతికించుకోవాలని తాపత్రయపడుతోన్న వారి గాథలు రక్కీ మనసుని తాకాయి. దాంతో వారికోసం ఏదైనా చేయాలనుకున్నారు. అయితే, భర్త ఉద్యోగరీత్యా వీరు కొంతకాలం సింగపూర్‌లో ఉండాల్సి వచ్చింది. అక్కడ ఉన్నా రక్కీ మనసంతా ఇక్కడే ఉండేది. తిరిగొచ్చాక ఇలాంటివారికోసం పనిచేయాలని భర్త సాయంతో 2020లో కొచ్చి కేంద్రంగా 'గ్రామ్యం' ప్రారంభించారు. యంత్రాల సాయం లేకుండా, పర్యావరణహితంగా చేసిన ఉత్పత్తులకు జాతీయ అంతర్జాతీయ స్థాయుల్లో గుర్తింపు తీసుకురావాలనుకున్నారు. వీటిని అమ్మేందుకు తమ సంస్థ పేరుతో ఓ ఈ-కామర్స్ సైట్‌నీ ఏర్పాటు చేశారు. ఇందుకోసం మొదటగా ఆయా భౌగోళిక ప్రాంతాల్లో పేరున్న కిల్లిమంగళం (నేచురల్ ఫైబర్) కుథంపుల్లి, చేందమంగళం (చేనేత), కన్నాడిపాయ(నేచురల్ డై), కలవూరు (బాస్కెట్రీ), అరువాకోడ్, నిలంబూర్ (టెర్రాకోట మట్టి పాత్రలు) చేసే వివిధ కమ్యూనిటీలతో పనిచేయడం ఆరంభించారు. ఆధునిక వినియోగదారుల అవసరాలకు తగ్గట్టుగా వాటిని తీసుకువచ్చారు.



**నష్టపోయినా ఆపలేదు....**

ప్రొఫెషనల్స్‌గా కెరియర్ ఆరంభించిన రక్కీ జంట.. ఆమె స్థాపించిన సోషల్ వెంచర్‌ని విజయపథంలో నడిపించడానికి మొదట్లో చాలా కష్టపడ్డారు. ముందు దీనికోసం ఓ చిన్నపాటి పరిశోధన చేశారు. కొత్తతరం హస్తకళల మీద ఆసక్తి చూపించకపోవడానికీ, పాతవారు తమ వృత్తుల్ని కొనసాగించకపోవడానికీ.. తగిన ఆదాయం పొందలేకపోవడం, గౌరవం దక్కకపోవడమే కారణం అని గుర్తించారు. వారి భయాల్నీ, అపోహల్నీ తొలగించి భరోసా ఇచ్చారు. హమ్మయ్య అని ఊపిరి పీల్చుకునేలోగా దేశంలోకి అడుగుపెట్టిన కొవిడ్ వీరిని మరింత ఇబ్బందుల్లో ఇక నెట్టేసింది. అయినా, వెనక్కి తగ్గాలనుకోలేదు. ఒక్కక్కరుగా క్రాఫ్ట్స్‌మెన్ పని మొదలుపెట్టారు. వీటి నాణ్యత, డిజైన్లు, ఎక్కువమందిని ఆకర్షించడంతో



తక్కువ సమయంలోనే ఎక్కువ పాపులారిటీ సంపాదించుకున్నారు. చీరలు, దుప్పట్లు, స్టోల్స్, బుట్టలు, టెర్రాకోట సామగ్రి ఇలా ఒకటేమిటి ఎన్నో రకాలు ఇక్కడ దొరుకుతూన్నాయి. ప్రస్తుతం వేలమంది కళాకారులు పనిచేస్తున్నారు. మహిళలే ఎక్కువ. ఇక, వీరిలో దుర్భరస్థితిని అనుభవిస్తోన్న కుటుంబాలకు చేయూత నిచ్చేందుకు లక్షల రూపాయలతో ఓ నిధినీ ఏర్పాటు చేశారు. ఆయా కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్నీ, మెరుగైన జీవితాన్నీ కల్పిస్తున్నారు. సంస్థకు వచ్చే లాభాల్లో ఇరవై ఐదు శాతాన్ని యువతకు ఉపాధి శోణ, మెరుగైన వసతి సౌకర్యాల ఏర్పాటు, కమ్యూనిటీ బిల్డింగ్‌ల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్రాలకు తమ సేవల్ని విస్తరించనున్నామని చెబుతారు రక్కీ. ◻

# ఆడపిల్లలకు అందెలు





రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లు మన్నాదిరో గుండె జల్లుమనాననదిరో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము అనే ఐదు లోహాల కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపు ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. ◻



# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్ టీ

అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

◆ సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

◆ రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

◆ తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది.ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇ లు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. ◻

# మెరిసే అందం కోసం..



అందా నికీ, ఎంటర్‌టైన్ మెంట్‌కీ హద్దులుండ వుకదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లూ ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే చర్మం కావాలా.. వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

డబుల్ క్లెన్సింగ్... మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్య మివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచు కోవాలి. లేదంటారా.. కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవు తుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖానినన శుభ్రం చేస్తే సరి. టోనింగ్ తప్పని సరి.. ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచు కుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతో పాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నియాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. ◻

# సిస్టమ్‌ని తదేకంగాచూస్తే..



తదేకంగా సిస్టమ్‌ని చూస్తే.. ప్రతి గంటకోసారి కుర్చీలోంచి లేచి అలా నాలుగు అడుగులు వేయాలన్నది తెలిసిందే కదా! కానీ చాలామంది ఉద్యోగినులు రోజు మొత్తంలో మరీ అవసర మైతే తప్ప సీటులోంచి లేవడానికి ఇష్టపడటం లేదట. తదేకంగా సిస్టమ్‌ని చూసీ చూసీ సాయంత్రానికి కళ్లు లాగడం, మంటలు వగైరా! మీదీ అదే ఇబ్బందా? అయితే 20-20-20 సూత్రాన్ని పాటించేయండి.¯. అసలు కళ్లార్పుతున్నారా.. గమనించుకోండి. పని హడావుడిలో ఇవేం పట్టించుకుంటాం అంటారా? సిస్టమ్ చూసేప్పుడు సాధారణంగానే కళ్లు ఆర్పడం మార్చిపోతుంటాం. దీంతో అవి పొడిబారి నొప్పులు, మండటం లాంటివి కనిపిస్తాయి. ప్రతి 20 నిమిషాలకు ఓసారి పని పక్కన పెట్టండి. కనీసం 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్లపాటు కళ్లార్పకుండా చూడండి. ఇలా చేస్తూ ఉంటే కళ్లకూ వ్యాయామం, విశ్రాంతీ దొరుకు తుంది. సమయం గుర్తుండదు అనిపిస్తే అలారం పెట్టుకున్నా సరే! తరచూ తలనొప్పి, పనిపై దృష్టి పెట్టలేక పోవడం, మెడనొప్పి.. వగైరా వచ్చినప్పుడు తెగ ఇబ్బంది పడతాం కదా!

నిజానికి కళ్లు మూసుకోండి. తర్వాత నెమ్మదిగా తెరిచి, అర నిమిషంపాటు ఆపకుండా కళ్లార్చాలి. అప్పుడు తేమ అంది ఉపశమనం కలుగుతుంది. ప్రతి అరగంటకు ఓసారి సిస్టమ్ నుంచి కళ్లు మరల్చి, వేరే పనిమీద దృష్టిపెట్టండి. వీలుంటే గంటకోసారి అలా పక్కకు వెళ్లినా మంచిదే. కళ్లతోపాటు శరీరానికీ మేలు కలుగుతుంది. సమయం వృథా అనుకుంటాం కానీ, ఇలా చేయడం వల్ల మెదడూ శాంతపడుతుంది. కనీసం అయిదు నిమిషాలైనా అలా నడుస్తూ ఉండండి మరి. సిస్టమ్ నుంచి వచ్చే వెలుతురు, సన్నని అక్షరాలు కూడా కళ్లపై ప్రభావం చూపేవే ! కాబట్టి, వెలుతురు మరీ ఎక్కువ కాకుండా చూసుకోండి. అలాగే అక్షరాల సైజును పెంచుకోండి. చాలావరకూ వాటిపై భారం తగ్గుతుంది. ◻

**బరువు తగ్గడానికి మనలో చాలామంది ఏవేవో ప్రయత్నాలు చేస్తుంటాం కదా! వాటిలో ఎక్కువమంది ఆకర్షిస్తోందీ డుకన్ డైట్. జెన్నిఫర్ లోపేజ్ కిమ్ కర్దాషియన్ సహా ఎందరో తారలు దీన్ని ప్రయత్నించడంతో మనవాళ్ల చూపూ దీనిపై పడింది. ఇతకీ ఏమిటీ డైట్?**

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్.. ఈ డైట్ ప్రధాన సూత్రం. ఇంకా ఇది నాలుగు దశల్లోనూ సాగుతుంది. అవేంటంటే..

ఎక్కువ ప్రొటీన్, తక్కువ మొత్తం కార్బోహైడ్రేట్స్.. ఈ డైట్ ప్రధాన సూత్రం,

# ఆకర్షిస్తున్న డుకన్ డైట్



ఇంకా ఇదినాలుగు దశల్లోనూ సాగుతుంది, అవేంటంటే.

అటాక్ ఫేజ్:. ఇది వారం రోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్ ప్రొటీన్‌కే ప్రాధాన్యమివ్వాలి. అంటే స్కిన్‌లెస్ చికెన్, గుండ్లు, చేప, సోయాలతో పాటు కొవ్వులేని పాలు, పెరుగు, చీజ్ వంటివి తినొచ్చు. రోజులో నూనె స్పూనుకి మించకూడదు. కూర గాయలు,పండ్లు, కొవ్వులు, చక్కెరలను అసలు దగ్గరికి రానివ్వకూడదు. అందుకే స్పూను వరకూ ఓట్ బ్రాన్ తొనొచ్చు. వీటితోపాటు రోజూ 8 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగాలి.

క్రూయిజ్ ఫేజ్: ఇది 12 నెలల వరకూ ఉంటుది. ఈ సమయంలో పిండి పదార్థాలు లేని కాయగూరలు, ఆకుకూరలు, దుంపలు, మాష్రూమ్స్, ఉల్లి, బ్రకలీ, క్యాలీఫ్లవర్ వంటి వాటిని ప్రాధాన్యమివ్వాలి. ఒకరోజు లీన్ ప్రొటీన్ డైట్ తీసుకుంటే మరోరోజు కాయగూరలను తీసుకోవాలి. ఓట్ బ్రాన్, రెండు స్పూన్ల నూనెనీ తీసుకోవచ్చు. పండ్లు, బంగాళదుంప, మొక్కజొన్న, గోధుమ, వరి, బార్లీ, మిల్లెట్లు, చక్కెర వంటివి తినకూడదు. కన్సాలిడేషన్ ఫేజ్: బరువు తగ్గడం మొదలయ్యాక ఇది ప్రారంభమవుతుంది. అరకేజీ తగ్గిన ప్రతిసారి దీన్ని పాటించాలి. ఇది అయిదురోజులు ఉంటుంది. ఈ సమయంలో లీన్‌ప్రొటీన్లు, పిండిపదార్థాలు లేనికాయగూరలతోపాటు కార్బొహైడ్రేట్స్ కొవ్వు ఉన్న పదార్థాలు, ఒక పండునీ తీసుకోవచ్చు. ఒకరోజు రైస్, నిచ్చన ఆహారాలు తీసుకోవచ్చు. రెండు స్పూన్ల ఓట్ బ్రాన్ రోజూ తప్పనిసరి అయితే తీపిపదార్థాలు, అరటి, ద్రాక్ష, చెర్రీస్‌కి అనుమతి ఉండదు. ఈ సమయంలో రోజూ కనీసం 25 నిమిషాలు ఏదైనా వ్యాయామం తప్పనిసరి.

స్టెబిలైజేషన్ ఫేజ్: కోరుకున్నంత బరువు తగ్గగానే క్రూయిజ్ ఫేజ్‌ని పక్కన పెట్టి, ఈ దశ కొనసాగిస్తూ వెళ్లొచ్చు. ఇక్కడ మరీ నోరు కట్టుకోవాల్సిన పని ఉండదు. లీన్ ప్రొటీన్లను వారానికోసారి తీసుకోవచ్చు. వారంలో 2-3 సార్లు అన్నం, తీప పదార్థాలు, రోజూ పండ్లు, కాయగూరలు తినొచ్చు. అయితే రోజూ 3 స్పూన్ల ఓట్ బ్రాన్ తప్పనిసరి. నచ్చినవన్నీ తినమన్నారు కదాని ఇష్టానుసారం లాగిస్తే బరువు పెరుగు తారు. ◻

# శంఖం

అర్జునుడి శంఖం సాగరాన్ని అమృతం కోసం మధించిన సమయంలో శ్రీలక్ష్మీదేవితో చంద్రుడు, కామధేనువు, కల్పవృక్షం, శంఖం ఆవిర్భవించాయి. వైకుంఠనాథుడైన శ్రీ మహా విష్ణువు పాంచజన్యం అనే శంఖవును ధరించాడు. అందుకనే శంఖానికి పవిత్రత చేకూరింది. లక్ష్మీదేవితో పాటు జన్మించి నందున ఆమె రూపమని కొలుస్తారు. శంఖం నుంచి వెలువడే శబ్దం అనేక రుగ్మతలను నివారిస్తుంది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జున రథసారథిగా జగన్నాటక సూత్రధారియైన శ్రీకృష్ణుడు పాంచజన్యాన్ని పూరించగా ధనంజయుడు దేవదత్తం అనే శంఖాన్ని పూరిస్తాడు. అలాగే పాండవ అగ్రజుడైన ధర్మరాజు అనంత విజయం అనే శంఖాన్ని భీముడు పౌండ్రకమ్, నకులుడు సఘోషం, సహదేవుడు మణిపుష్పకం అనే శంఖాలు పూరించారు. శంఖం ఆవిర్భావానికి సంబంధించి బ్రహ్మవైర్త పురాణంలో మరో కథ ఉంది. శంఖచూడుడనే రాక్షసుడు బ్రహ్మ అనుగ్రహంతో కృష్ణకవచాన్ని పొందాడు. తర్వాత స్వర్గంపై దండెత్తగా ఇంద్రుడు ఆ శంకరుడిని శరణుకోరాడు. శంఖచూడుడిని నిర్మూలించేందుకు విష్ణుమూర్తి సాయాన్ని పరమేశ్వరుడు కోరాడు. దీంతో విష్ణువు బ్రాహ్మణ రూపంలో శంఖ చూడుని అభిమానాన్ని పొంది కృష్ణకవచ ఉపదేశం పొందాడు. తరువాత శివుడు ఆ రాక్షసున్ని సంహరించాడు. అతని దేహం సముద్రంలో పడిపోగా ఆయన సతీమని తులసి తన పాతివ్రత్య మహిమతో శంఖంగా మార్చిందని తెలుస్తోంది. శంఖంలో పోసిన నీరు కొద్ది గంటల తరువాత శక్తిగత నీరుగా మారుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. దీని వల్లనే శంఖంలో పోస్తేనే తీర్థం అన్న నానుడి వచ్చింది. శంఖాల్లో పలు రూపాలు న్నాయి. దక్షిణభాగం తెరచివుంటే దోణావర్త శంఖం అంటారు. ఇది శ్రేష్ఠమైన ˇదిగా భావిస్తారు. పూజామందిరంలో శంఖాన్ని కింద పెట్టకుండా పళ్లెంలో పెట్టాలి. శంఖం ఊదడం కూడా సాధన ద్వారానే అలవడుతుంది. ◻

ఆధ్యాత్మికం

# చిన్నారులు అబద్ధాలా!



చిన్న వయస్సులో అబద్ధాలా! ఎదిగే చిన్నారులు చెప్పే ముద్దు ముద్దు మాటలకు మురవకుండా ఉండలేం. కానీ, చిన్న విషయానికే వారు అబద్ధాలు చెబుతోంటే మాత్రం అడ్డుకట్ట వేయాల్సిందే అంటారు మానసిక నిపుణులు.

అంచనా వేయండి.. పిల్లలు అబద్ధం చెబుతున్నారని తెలిసినవెంటనే వారిని కొట్టడమో, తిట్టడమో చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. పైగా అలా చేస్తే వారు తరవాత కూడా మీ నుంచి తప్పించుకోవడానికి ఈ అలవాటుని కొనసాగించే అవకాశం ఉంది. అందుకే, ముందు అలా ఎందుకు చెప్పారో తెలుసుకోండి. దీనికి మీ ఇంటి వాతావరణం లేదా మరే ఇతర ప్రభావాలన్నా వాళ్ల మీద పనిచేస్తున్నాయో గమనించి పరిష్కారం వెతకండి. వాస్తవాలను వివరించండి.. వారేదైనా విషయం దాచడానికే ఆ పని చేస్తుంటే అలా చేయడం వల్ల జరిగే నష్టాన్ని వివరించండి. దాన్ని మీతో పంచుకోవడం వల్ల కలిగే ప్రయోజనం చెప్పండి. ఒకవేళ వారు చెప్పిన విషయంలో అసలు వాస్తవాలు మీకు తెలిస్తే.. వారికి అర్థమయ్యేలా చెబితే మరోసారి ఆ పని చేయరు. మీరే రోల్‌మోడల్.. చాలా ఇళ్లల్లో పెద్దలు పిల్లలు ఏం చేయకూడదో, ఎలా ఉండకూడదో చెబుతారు. కానీ, ఆచరణ లో తాము మాత్రం ఆ పనిచేయరు. పైగా ఒక్కోసారి చిన్నారు లతోనే నేను ఇంట్లో లేనని చెప్పు, గొలుసు కొనుక్కున్నామని నానమ్మకి చెప్పకు అంటూ వారితోనే అబద్ధాలు చెప్పిస్తుంటారు. మీరు మాత్రం అలా చేయొద్దు. ఆపత్కాలానికి తప్ప మరెప్పుడూ అబద్ధమాడకూడదని అర్థమయ్యేలా మీరు ప్రవర్తించాలి. ◻

# పెసర మామిడి పచ్చడి

**కావాల్సినవి :** మామిడికాయ ముక్కలు-ముప్పావు కప్పు, పెసరపప్పు-అరకప్పు, ఎండుమిర్చి-ఎనిమిది, జీలకర్ర-టీస్పూన్, బెల్లం-అర టీస్పూన్, ఉప్పు తగినంత. తాలింపు కోసం: ఆవాలు-అర టీస్పూన్, మినపప్పు-అర టీస్పూన్, ఎండుమిర్చి-రెండు, ఇంగువ - చిటికెడు, కరివేపాకురెబ్బ- ఒకటి, నూనె టేబుల్ స్పూన్.

**తయారీ :** పెసరపప్పును తక్కువ మంట మీద ఎర్రగా వేయించి చల్లార్చుకోవాలి. అలాగే జీలకర్ర, ఎండుమిర్చిలను కూడా వేయించి,చల్లార్చాలి. ఇప్పుడు పెసరపప్పు; జీలకర్ర, ఎండుమిర్చిలను మిక్సీలో వేసి పొడి చేయాలి. తర్వాత మామిడికాయ ముక్కలు, ఉప్పు, బెల్లం వేసి కొద్దిగా నీళ్లు పోసి మిశ్రమంలా తయారుచేసుకుని పక్కన పెట్టాలి. ఇప్పుడు కడాయిలో నూనె పోసి ఆవాలు, మినపప్పు వేసి కాస్త వేగాక ఎండుమిర్చి, కరివేపాకు, ఇంగువ వేసి కొనినన సెకన్లపాటు వేయించి స్టవ్ కట్టేయాలి. ఈ తాలింపును పచ్చడిలో వేయాలి. ఈ మామిడికాయ, పెసర పచ్చడి అన్నం, రోటీల్లోకే కాకుండా దోసెల్లోకీ బాగుంటుంది. ◻



# వయనాడ్ బాధితులకు చిరంజీవి రూ.కోటి విరాళం



కార్గిల్ వార్ సందర్భంలో కానీ, గుజరాత్ భూకంపం సంభవించినప్పుడు, సునామీ వచ్చిన ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఉత్తరాఖండ్ వరదలు, కోనసీమ వరదల సమయంలో కానీ, వైజాగ్‌లో హుదూద్ వచ్చినప్పుడు, కోవిడ్‌తో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు..ఇలా ఒకటేమిటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వారికి అండగా నిలబడతూ తనదైన స్పందన తెలియజేసే మొట్టమొదటి వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి. ఇప్పుడు కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడి వందలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది సాయం కోసం ఎదురు చూస్తున్నారు. కేరళ ప్రభుత్వానికి సినీ ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు ఇపనపటికే తమ మద్దతుని తెలియజేసిన సంగతి తెలిసిందే. తాజాగా మెగాస్టార్ చిరంజీవి, రామ్‌చరణ్ వయనాడ్ బాధితుల కోసం కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించింది. 'వయనాడ్ జిల్లాలో ప్రాణాలు కోల్పోయిన వారి విషయంలో నా గుండె తరుక్కుపోతుంది. బాధితులు కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని ఆయన సోషల్ మీడియా వేదికగా సానుభూతిని ప్రకటించారు.

# 15న 'తంగలాన్' రిలీజ్

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' సినిమా పార్వతీ తిరువోతు, మాళవి మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ పీల్డ్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల15న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్



థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. తాజాగా ఈచిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. డైలార్ రైటర్ రాకేందు మౌళి మాట్లాడుతూ, నేను విక్రమ్ పెద్ద అభిమానిని, ఆయనతో మా నాన్న వెన్నెలకంటి వర్క్ చేశారు. మా బ్రదర్ శంశాంక్ వెన్నెలకంటి విక్రమ్‌గారి నాన్న సినిమాకు వర్క్ చేశాను నేను ఈ సినిమాకు డైలాగ్స్ రాయడం సంతోషంగా వుంది. 'తంగలాన్' సినిమాని థియేటర్‌లో ఎంజాయ్ చేయండి. తప్పకుండా ఆగస్టు 15న చూస్తారని కోరుకుంటున్నానని అన్నారు. హాలీవుడ్ నటుడు డేనియల్ మాట్లాడుతూ,ఈ మూవీలోకి తీసుకొచ్చి జ్ఞానవేల్‌కు

డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడు తూ, ప్రేక్షకుల్ని మరో ప్రపంచానికి తీసుకెళ్లే సినిమా ఇది 'తంగ లాన్' సినిమా పెద్ద విజయాన్ని అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ నుంచి శశి మాట్లాడుతూ, నాకీ అవకాశాన్నిచ్చిన జ్ఞానవేల్‌కి థ్యాంక్స్. ఆగస్టు15 రిలీజై 'తంగలాన్' సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నాని అన్నారు. నిర్మాత ధనంజయ్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమా మీ టీమ్‌తో పాటు ప్రేక్షకులకు మెమొరబుల్ మూవీ అవుతుంది. తప్పకుండా థియేటర్ల చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, 'తంగలాన్' ఒక అరుదైన ప్రయత్నం అని చెప్పాలి. పెద్దహిట్‌కావాలి అనిఅన్నారు. పాయల్ రాజ్‌పూత్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు నన్ను ఇన్వైట్ చేయడం హ్యాపీగా వుంది. తంగలాన్ అన్ని బాక్సాఫీసుల రికార్డులుబ్రేక్ చేస్తుందన్నారు.

హీరోయిన్ మాళవిక మోహనన్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమాలో ఆరతి క్యారెక్టర్‌ను ఇచ్చిన దర్శకుడికి థాంక్స్. నా టీమ్ అందరికీ థాంక్స్. ఈ నెల 15న 'తంగలాన్' సినిమా థియేటర్లో చూడండని అన్నారు. నిర్మాత ఎస్‌కే ఎన్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రేక్షకుల్ని ఒక కొత్త అనుభూతికిలోనుచేస్తుంది.'తంగలాన్' సినిమా టీమ్ అందరికీ బ్లాక్ బస్టర్ ఇవ్వాలని అన్నారు. డైరెక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ, 'తంగలాన్'లో విక్రమ్ పర్‌ఫార్మెన్స్ అద్భుతం. 'తంగలాన్' మూవీ ప్రతి ఒక్కరూ చూడాలని కోరుకుంటున్నాని అన్నారు. థ్యాంక్స్.'తంగలాన్' అమెజింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. థియేటర్లో చూడండని అన్నారు.

హీరో కార్తి 'సర్దార్2' సినిమా తమిళం, తెలుగు భాషల్లో బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఇటీవలే సర్దార్ 2 రెగ్యులర్ షూటింగ్ చెన్నైలో భారీ సెట్స్‌లో స్టార్ట్ అయింది. ప్రీక్వెల్‌కి దర్శకత్వం వహించిన పిఎస్‌మిత్రన్ సర్దార్2కి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో మాళవిక మోహన్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తుండగా ఎస్ జె సూర్య ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా మేకర్స్ మరో క్రేజీ అప్డేట్ ఇచ్చారు. 'సర్ధార్2'లో డాజ్లింగ్ బ్యూటీ ఆషికా రంగనాథ్ మరో ఫిమేల్ లీడ్‌గా కనిపించనున్నారు.

# 'సర్దార్2' హీరోయిన్‌గా ఆషికా రంగనాథ్



ఆషికా రంగనాథ్‌కు బర్త్‌డే విషెస్ అందించిన మేకర్స్ ప్రాజెక్ట్‌లోకి స్వాగతం పలికారు. సర్ధార్2 భారీ బడ్జెట్‌తో హ్యూజ్ స్కేల్‌లో తెరకెక్కుతోంది. ఈ సినిమా టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సర్దార్2 చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. జార్జ్ విలియమ్స్ ఫొటోగ్రఫీ డైరెక్టర్, దిలీప్ సుబ్బరాయన్ స్టంట్ డైరెక్టర్. రాజీవ్ నంబియార్ ప్రొడక్షన్ డిజైనర్. విజయ్ వేలు కుట్టి ఎడిటర్. ఎపి పాల్ పాండి ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఎ.వెంకటేష్ సహ నిర్మాతగా, ఎస్.లక్ష్మణ్ కుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

తారాగణం : కార్తి,ఎస్‌జెసూర్య, మాళవిక మోహన్, ఆషికా, రంగనాథ్.

సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: పిఎస్‌మిత్రన్, నిర్మాత: ఎస్‌లక్ష్మణ్ కుమార్, బ్యానర్: ప్రిన్స్‌పిక్చర్స్, సహనిర్మాత: ఎ వెంకటేష్, సంగీతం: యువన్ శంకర్‌రాజా, డీవోపీ: జార్జ్ సి విలియమ్స్, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవ్ నంబియార్, స్టంట్స్: దిలీప్ సుబ్బరాయన్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఏపీ పాల్ పాండి, పీఆర్వో: వంశీ-శేఖర్ తదితరులు.

# ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గొప్ప మనసు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి దేశవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులున్నారు. సినిమాలతో పాటు, ఆయన పలు సేవా కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొంటారు. ఇటీవల కేరళలోని వయనాడ్‌లో వరద సృష్టించిన విధ్వంసం మన అందరికీ తెలిసిందే. ఇప్పటికీ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తన వంతుగా 25లక్షల రూపాయలని కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ప్రకటించారు అల్లు అర్జున్. తెలుగు రాష్ట్రాల తర్వాత, కేరళలో యెనలేని



అభిమానాన్ని సొంతం చేసుకున్న అల్లు అర్జున్, అక్కడ అందరికీ మల్లు అర్జున్‌గా సుపరిచితం సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా విరాళాన్ని ప్రకటించిన అల్లు అరుజన్ ఒక ట్వీట్ చేసారు. కేరళ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి తనని బాధించిందని, అక్కడి ప్రజలు అంతన్ని ఎంతగానో ప్రేమించారని చెప్తూనే తన వంతు సాయంగా 25 లక్షల రూపాయలని విరాళంగా ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అల్లు అర్జున్ ఇటువంటి సహాయక కార్యక్రమాల్లో ఎప్పుడూ చురుగ్గా పాల్గొంటారు. 2013లో ఉత్తరాఖండ్‌లో వరదలు వచ్చినప్పుడు పది లక్షల రూపాయలు, 2014లో ఆంధ్రప్రదేశ్‌లో హుద్ హుద్ తుఫానొచ్చినప్పుడు 25 లక్షల రూపాయలు, 2015లో చెన్నైలో తుఫా నొచ్చినప్పుడు 25లక్షల రూపాయలు, 2018లో తిట్లి తుఫాను సహాయక చర్యలను 25లక్షల రూపాయల విరాళంతో పాటు, మూడు ఆర్ ఓ వ్యాటర్ ప్లాంటని, ఒక బోర్ వెల్‌ని స్థాపించారు. అదే సంవత్సంలో కేరళలో వరద సహాయక చర్యలకు 25 లక్షల విరాళం అందించారు. అంతేకాకుండా, కారోనా సమయంలో అత్యధిక కోటి నలభై ఐదు లక్షల రూపాయలను, 2021లో ఆంధ్రప్రదేశ్ వరద సహాయక చర్యలకుగాను 25 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. ఇలాంటి కార్యక్రమాలే కాకుండా, 2019లో తన వంతు సొంతూరు పాలకొల్లులో పదిలక్షల రూపాయలతో కళ్యాణ మండపం నిర్మించారు. ఇలా ఎప్పటికప్పుడు సాయం అందించడంలో అల్లు అరున్ ముందుం టూనే అభిమానులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

# 'ఫస్ట్ లవ్' బిగ్ హిట్ : ఎస్ఎస్ తమన్


దీపు జాను, వైశాలిరాజ్ లీడ్‌రోల్స్‌లో బాల రాజు ఎం డైరెక్ట్ చేసి బ్యూటీఫుల్ మ్యాజికల్ ఆల్బం 'ఫస్ట్ లవ్'. వైశాలిరాజ్ నిర్మించిన ఈ ఆల్బం టీజర్ హ్యూజ్ బజ్ క్రియట్ చేసింది. తాజాగా సెన్సేషనల్ కంపోజర్ ఎస్ఎస్ తమన్ ఫస్ట్ లవ్ సాంగ్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. సాంగ్ ఈవెంట్‌లో ఎస్ఎస్ తమన్ మాట్లాడుతూ, ఫస్ట్‌లవ్ మ్యూజిక్ వీడియో చాలా బ్యూటీఫుల్‌గా వుంది. సాంగ్‌లో ఒక అద్భుతమైన కథ చూపించారు ఒక మంచి సినిమా చూసిన ఫీలింగ్ కలిగింది. కొత్తవారు చేసిన ఈ మంచి ప్రయత్నానికి సిద్ శ్రీరామ్ సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా వుంది. ఈ ఈవెంట్‌కు రావడం చాలా ఆనందంగా వుంది. ఆల్బం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. హీరోయిన్, ప్రొడ్యూసర్ వైశాలి రాజ్ మాట్లాడుతూ, మాస్పెషల్ గెస్ట్ తమన్‌కి థాంక్‌యూ సోమచ్. చాలా బీజీ వుండి కూడా మమ్మల్ని సపోర్ట్ చేయడానికి రావడం ఆనందాన్ని ఇచ్చింది. మేము చాలా కష్టపడి ప్రేమతో ఈ సాంగ్ చేశాం.మా సాంగ్ ఇంత అద్భుతంగా రావడానికి సాగర్ చాలా సపోర్ట్ చేశారని అన్నారు. థాంక్యూ ఆల్ అని అన్నారు.

దీపు జాను మాట్లాడుతూ, తమన్ గారికి థాంక్‌యూ సో మచ్. ఆయన ఈ వేడుకకు వచ్చి మా సాంగ్ పెద్దది చేశారు. డైరెక్టర్ ప్రొడ్యుసర్‌కి థాంక్‌యూ వెరీ మచ్.ఈ సాంగ్ అందరికీ నచ్చుతుందని, వైరల్ అవుతుంది అని అన్నారు.

డైరెక్టర్ బాలరాజు మాట్లాడుతూ, మా స్పెషల్ గెస్ట్ తమన్ గారికి థాంక్‌యూ సో మచ్.అందరూ సెలబ్రేట్ చేసుకునే చాలా స్పెషల్ ఆల్బం ఇది. దీపు,వైశాలి రాజ్ అద్భుతంగా పెర్మార్మ్ చేశారు. మా టీం అందరికీ థాంక్స్. ఈ సాంగ్ తప్పకుండా మీ అందరికీ నచ్చుతుందని అన్నారు. ఈ ఈవెంట్‌లో యూనిట్ అంతా పాల్గొన్నారు. నటీనటులు: దీపుజాను, వైశాలిరాజ్.

బ్యానర్: డి అండ్ డి పిక్చర్స్, రచన అండ్ దర్శకత్వం: బాలరాజు ఎం, నిర్మాత: వైశాలిరాజ్, డీవోపీ: మారుతి పెమ్మసాని, సంగీత దర్శకుడు: సంజీవ్.టి, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: మధు పొన్నాస్, సాహిత్యం: కిట్టువిస్సాప్రగడ, విఎఫ్ఎక్స్: దిలీప్, సునీల్, వెంకట్, డిఐ: విష్ణు బాలమురుగన్, ఎడిటర్: దుర్గా నరసింహా, పబ్లిసిటీ డిజైనర్, ఎమ్‌కెఎస్ మంజూ, వంశీకృష్ణ డిజైన్స్, పీఆర్వో: తేజస్వి సజ్జా, తదితరులు.






# '35 చిన్న కథ కాదు' సయ్యారే సయ్యా సాంగ్

నివేతథామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35- చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈ మాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఫస్ట్ సింగిల్ సయ్యారే సయ్యా పాట రిలీజైంది. ఫ్రెండ్షిప్‌ని సెలబ్రేట్ చేసుకునే ఈ పాట వివేక్‌సాగర్ చాలా లైవ్లీగా కంపోజ్ చేశారు. వినగానే మనసుని హత్తుకునే ఈ ట్యూన్ డిలైట్ ఫుల్‌గా వుంది. కిట్టు విస్సాప్రగడ రాసిన లిరిక్స్ చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహాలను గుర్తుకు తెస్తోంది. సింగర్ కార్తీక్ ఈ సాంగ్ జాయ్‌ఫుల్‌గా పాడారు. ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ ఫ్రెండ్ షిప్ డే పెర్ఫెక్ట్ ట్రీట్. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టిసి ప్రసన్న ఎడిటర్. '35- చిన్న కథ కాదు' ఆగస్టు 15న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. నటీనటులు: నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్.



# 'మెకానిక్ రాకీ' ఫస్ట్ సింగిల్

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్‌సేన్ మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'తో అలరించబోతున్నారు. డెబ్యూటెంట్ రవితేజ్ ముళ్లపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. రీసెంట్‌గా రిలీజైన గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌కి కిక్ స్టార్ట్ చేస్తున్నారు. మెకానిక్ రాకీ ఫస్ట్ సింగిల్ గుల్లెడు గుల్లెడు ఆగస్టు 7న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. సాంగ్ అనౌన్స్‌మెని పోస్టర్‌లో విశ్వక్, మీనాక్షి చౌదరి బ్యూటీఫుల్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ చార్ట్ బస్టర్ ఆల్బం అందించారు. సాంగ్స్ అన్నీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రెయాంగిల్ లవ్‌స్టోరీ వైరల్ హిట్ కాబోతున్నాయి. ట్రెయాంగిల్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తునానరు. మనోజ్ కటసారి డీవోపీ, అన్వర్ అలీ ఎడిటర్, కాంతిప్రియం ప్రొడక్షన్ డిజైనర్, సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. ఈ చిత్రం దీపావళి కానుకగా అక్టోబర్31న విడుదలకానుంది.

నటీనటులు: విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి, నరేష్, వైవా హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్ తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని,ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతిప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ, ఎడిటర్: అన్వర్ అలీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యం రాజేష్, విద్యాసాగర్‌జె.



# 'డబుల్ ఇస్మార్ట్' ట్రైలర్ లాంచ్

ఉస్తాద్ రామ్‌పోతినేని, డైనమిక్ పూరి జగన్నాద్ డెడ్లీ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్ థియేట్రికల్ ట్రైలర్ లాంచ్ అవ్వడంతో మెంటల్ మాస్ మ్యాడ్‌నెస్ థ్రిల్లింగ్ డోస్ నెక్స్ట్ లెవల్‌కి చేరుకుంది. డబుల్ ఇస్మార్ట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ వైజాగ్‌లో చాలా గ్రాండ్‌గా జరిగింది. ట్రైలర్ డబుల్ ఇస్మార్ట్ స్టోరీలైన్‌లోని ఒక గ్రిప్పింగ్ గ్లింప్స్‌ని అందిస్తుంది. ఎక్సయిటింగ్, హైస్టేక్స్‌తో కూడిన ప్లాట్‌ను రివిల్ చేస్తుంది. బిగ్ బుల్ సంజయ్‌దత్ అమరత్వం కోసం ఓ సెన్సేషనల్ ఎక్సపెరిమెంట్ చేస్తాడు. డబుల్ ఇస్మార్ట్ బాడీలోకి తన బ్రెయిన్‌ని ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం అతనిప్లాన్. ఇది రెండు బిగ్ డైనమోల మధ్య ఇంటెన్స్‌వార్‌కి స్టేజ్‌ని సెట్ చేస్తోంది. ట్రైలర్ అన్ని కమర్షియల్ హంగులతో అదరగొట్టింది. లవ్ ట్రాక్ యూత్‌ఫుల్‌అయితే, మదర్ సెంటిమెంట్ మరో ఎలిమెంట్. అలాగే మూవీ పూరి ట్రేడ్‌మార్క్ మాస్, యాక్షన్ అంశాలు ఉన్నాయి. వన్‌లైనర్లు బుల్లెట్‌లా పేలాయి. పూరి టేకింగ్ చాలా స్టైలిష్‌గా వుంది. సినిమా విజువల్‌గా అద్భుతంగా వుంది. శివలింగం వ్దద క్లైమాక్స్ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్‌గా వుంది. రామ్ డబుల్ ఇస్మార్ట్ పాత్రలో అద్భుతంగా కనిపించారు. తన పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్‌తో డబుల్ ఎనర్జీని తెచ్చారు. సంజయ్ దత్ బిగ్ బుల్‌గా టెర్రిఫిక్‌గా వున్నారు. కావ్యథాపన్ సూపర్-హాట్‌గా కనిపించింది. రామ్‌తో అద్భుతమైన కెమిస్ట్రీని పంచుకుంది. ట్రైలర్‌లో సినిమాటోగ్రాఫర్‌లు సామ్ కె నాయుడు, జియాని గియానెలీ ఎక్స్‌ట్రార్డినరీ వర్క్‌తో కట్టిపడేశారు, వారి విజువల్స్ మూవీని డైనమిక్ ఎనర్జీతో నింపింది, మణిశర్మ అద్భుతమైన మ్యూజిక్ స్కోర్ ట్రైలర్‌ను మరింత ఎలివేట్ చేసింది. పూరి కనెక్ట్స్ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌లో వున్నాయి. గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌కి ప్రామిస్ చేశాయి. స్టైలిష్ డైరెక్షన్, ఇంపాక్ట్‌ఫుల్ డైలాగ్‌లు, ఇంటెన్స్ యాక్షన్‌ల బ్లెండ్‌తో డబుల్ ఇస్మార్ట్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. ఇది మెమరబుల్ సినిమాటిక్‌వండర్‌ని అందిస్తోంది. రామ్, పూరి కాంబో కలసి మాస్ హంగామా క్రియేట్ చేశారు. ఈ ట్రైలర్ నిస్సందేహంగా ఇటీవలి కాలంలో మనం చూసిన బెస్ట్ ట్రైలర్. భారీ అంచనాలను క్రియేట్ చేస్తూ సినిమా ఎఫెక్టివ్ స్టేజ్ చేసింది. పూరి జగన్నాథ్, ఛార్మీ కౌర్ నిర్మించిన ఈచిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఆగస్టు15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఉస్తాద్ పోతినేని మాట్లాడుతూ,2018లో పూరిని గోవాలో కలిశాను. ఎలాంటి సినిమాచేద్దామని అనుకుంటున్నప్పుడు పదేళ్ల తర్వాత గుర్తిండిపోయే క్యారెక్టర్‌చేద్దామనిఅన్నాను. ఆయన ఇస్మార్ట్ శంకర్ రాశాను. ఇస్మార్ట్ శంకర్ క్యారెక్టర్ గురించి చెప్పాలంటే మెంటల్ మాస్‌మ్యాడ్‌నెస్‌వాడు. కమర్షియల్‌సినిమా హిట్ అయితే ఆ కిక్ వుంటుందని ఆశిస్తున్నారు. అందరం చాలా ఇష్టపడి చేశాం. విష్ చాలా హార్డ్‌వర్క్ చేశారు. తను ఛార్మికి రైట్‌హ్యాండ్ చాలా కష్టపడ్డాడు. థాంక్‌యూ ఛార్మి ఫ్యాన్స్ నుంచి ఎనర్జీ వస్తుంది. వైజాగ్ వచ్చిన ప్రతిసారి ఆ ఎనర్జీ తీసుకెళ్లా. ఆగస్టు 15న కలుద్దాం. మార్ ముంతా చోడ్ చింతా, థాంక్‌యూ.



6-8pg5f.qxd:6-8pg5f.qxd 01/01/01 9:24 AM Page 1



# ఆర్టికల్ 370రద్దుకు ఐదేళ్లు పూర్తి



న్యూఢిల్లీ, ఆగస్టు 5 : ఆర్టికల్ 370ను రద్దు చేసి ఐదేళ్లు పూర్తయిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370 ఆర్టికల్ కేంద్రం రద్దు చేసి నేటికి ఐదేళ్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అంత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. ఇటీవలి వరుస ఉగ్రఘటనల నేపథ్యంలో భద్రతా బలగాలను హై అలర్ట్‌లో ఉంచింది. అలాగే సైనిక సిబ్బందిని తరలించే కాన్వాయ్‌ల రాకపోకలను నిలిపివేసినట్లు ఉన్నతధికారులు వెల్లడించారు. జవాన్ల కాన్వాయ్‌లపై దాడి జరిగేందుకు అవకాశం ఉందనన్న నిఘా వర్గాల సమాచారం మేరకు వాటి రాకపోలకలపై కఠిన ఆంక్షలు విధించామని సంబంధిత అధికారులు చెప్పారు. అమర్‌నాథ్ యాత్ర వాహనాలపై కూడా ఇవే ఆంక్షలున్నాయని తెలిపారు. జమ్ములో దాడి ముప్పు పొంచి ఉన్నందున బలగాలు ఒంటరిగా ఉండొద్దని హెచ్చరించారు. అలాగే ఇప్పటకే అదనపు భద్రతా సిబ్బందిని ఆ ప్రాంతానికి తరలించారు. తొలిసారి అస్సాం రైఫిల్స్‌ను ఈ ప్రాంతంలో మోహరించారు. చొర బాట్లు, అనుమానస్పద కదలికలను పర్యవేక్షించేందుకు సరిహద్దుల వద్ద భద్రతను మరింత కట్టు దిట్టం చేశారు. ఇదిలా ఉంటే.. ఈ ఉదయం నియంత్రణరేఖ సమీపంలోని అఖ్నూర్, సుందర్‌బనీ సెక్టార్ల వద్ద అనుమానా స్పద కదలికలను గుర్తించడంతో ఆర్మీవార్నింగ్ షాట్స్‌ను పేల్చింది. ఈ ప్రాంతాల్లో మమ్ముర గాలింపు చేపడుతోంది. జమ్మకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ప్రత్యేక హోదాను కల్పించే

## జమ్మూ కాశ్మీర్‌లో హై అలర్ట్!

370 ఆర్టికల్ కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రానికి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జమ్మూకశ్మీర్‌కు చెందిన పలు పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఆర్టికల్ 370రద్దు రాజ్యాంగ బద్ధమే అని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు నిచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఆర్టిల్ తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదని తేల్చి చెప్పింది. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది.

**బిజెపి ర్యాలీతో అమర్నాథ్ యాత్ర నిలిపివేత**

మోడీ ప్రభుత్వం 'ఆర్టికల్ 370'ని రద్దు చేసి నేటికీ అంటే ఆగస్టు 5వ తేదీకి అయిదేళ్లు పూర్తయింది. ఈ నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఆర్‌ఎస్ పురాలోని బానాసింగ్ స్టేడియంలో ఏకాత్మ మహోత్సవ ర్యాలీని బిజెపి చేపట్టనుంది. సరిగ్గా అయిదేళ్ల క్రితం ఇదే రోజున అంటే 2019,ఆగస్ట్ 5వ తేదీన ఆర్టికల్ 370ని మోడీ ప్రభుత్వం రద్దుచేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏకాత్మ మహోత్సవ్ పేరిట ర్యాలీ నిర్వహించాలని బిజెపి సంకల్పించింది. మరోవైపు ఈ రోజును ప్రతిపక్షాలు బ్లాక్‌డేగా అభివర్ణించాయి. ఆర్టికల్ రద్దుచేసి నేడు వేడుకలు జరపడం సిగ్గుచేటంటూ బిజెపికి చురకలంటిం చారు. ఆర్టికల్ 370 రద్దుకు నిరసగా మహా రాజా హరిసింగ్ పార్క్ వద్ద ఈ రోజు ఆందోళన నిర్వహిస్తామని డెమొక్రాటిక్ ప్రోసీసీవ్ ఆజాద్ పార్టీ ప్రతినిధి పేర్కొన్నారు. మరోవైపు అమర్నాథ్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విరామం ప్రకటించింది.

దీంతో అమర్నాథ్ యాత్రికులు భగవత్ క్యాంప్‌లో ఉండిపోయారు. ఇంకోవైపు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. 2019 ఎన్నికల్లో మోడీ వరుసగా రెండోసారి అధికారాన్ని చేపట్టారు. ఆ కొద్ది రోజు లకే ఆయన జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలున్న ఆర్టికల్ 370ని రద్దు చేశారు. దాంతో ఆ ఆర్టికల్ రద్దు అయి నేటికి అయిదేళ్లు పూర్తి అయింది. మరోవైపు జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహ కాలు చేస్తుంది. అందులో భాగంగా ఆగస్ట్ 8వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు మూడు రోజులపాటు కేంద్రఎన్నికలసంఘం ఆ రాష్ట్రంలో పర్యటించ నుంది. అనంతరం కొద్దిరోజులకే అసెంబ్లీ ఎన్నికల నగారాను మోగించనుందని తెలు స్తుంది. ఇంకోవైపు ఇటీవల జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో జమ్మూకశ్మీర్ ప్రజలు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. అయితే ఆర్టికల్ 370 రద్దు అనంతరం తొలిసారిగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కావడంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నారు.



## బంగ్లాదేశ్ ప్రధాని నివాసం ధ్వంసంచేసిన నిరసనకారులు

### దేశ ఆర్థిక వ్యవస్థకు 10 బిలియన్ డాలర్ల నష్టం

ఢాకా, ఆగస్టు 5: ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం కోటాకు సంబంధించి ఆందోళనకారులు, ప్రభు త్వానికి మధ్య నెలకొన్న ఆందోళన ఉగ్ర రూపం దాల్చడంతో మిలిటరీ జోక్యం అనివార్యం అయింది. సరిహద్దుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేయడంతోపాటు ఆమె దేశం వీడి వెళ్లిపోయారు. భారత్‌మీదుగా ఆమె ప్రయాణిస్తున్న విమానం వెళ్లినట్లు చెపు తున్నా భారతప్రభుత్వంనుంచి ఎలాంటి నిర్ధారణ కాలేదు. ప్రధాని అధికారిక నివాసమైన గణభ బన్‌ను ముట్టడించి ఆందోళనకారులు విధ్వంసం సృష్టించారు. విలువైన వస్తువుల్ని లూటీచేసినట్లు స్థానిక మీడియా ప్రసారాలు స్పష్టంచేస్తున్నాయి. చికెన్, ఫిష్, కూరగాయలు, ఫర్నిచర్ ఇతర విలువైన వస్తువులు పట్టుకుపోయినట్లు తేలింది. సుదీర్ఘకాలం దేశాన్ని పాలించిన ప్రధాని నిష్క్రమణతో పలువురు వీధుల్లోకివచ్చి జెండాలు ఊపుతూ సంతోషం వ్యక్తంచేసారు. ఢాకాలో పార్క్‌చేసిన యుద్ధట్యాంక్‌పైకి ఎక్కి డాన్సులు చేసారు.

ఉద్యోగాలు లేక అసహనంతో ఉన్న విద్యార్థులు చేపట్టిన ఉద్యమం ఫలితంగా పది బిలియన్ డాలర్లవరకూ ప్రభుత్వానికి నష్టం ఏర్పడుతోం దని ప్రాథమిక అంచనాలున్నాయి. 1971లో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడినవారి కుటుంబ సభ్యులకు 30శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం తెచ్చిన రిజర్వేషన్లను రద్దుచేయాలన్న డిమాండ్ తోనేఈ ఆందోళన నడిచింది. 2018లోనే ఈ విధానం అమలుచేసేందుకు నిర్ణయించినా నిరసనలతో వెనక్కి తగ్గింది. జూన్‌లో బంగ్లా హైకోర్టులో కోటా పునరుద్ధరిస్తూ తీర్పు వచ్చింది. మళ్లీ ఆందోళనలు లేచాయి. తర్వాత సుప్రీం కోర్టు ఐదుశాతానికితగ్గించింది. అయితే విపక్షాలు కూడా తోడవడంతో రాజకీయ రంగు పులుము కున్న ఆందోళన ప్రధాని షేక్ హసీనా రాజీ నామా చేయాలన్న ఏకైక డిమాండ్‌తో ఉధృత రూపం దాల్చింది. ఈనేపథ్యంలో దేశవ్యాప్తంగా కర్ఫ్యూ అమలుచేస్తూ ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం సేవలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మొబైల్ ఇంటర్నెట్ మొత్తం నిలిపివేసారు. ప్రజాభద్రత దృష్ట్యా మూడురోజులు సెలవులు ప్రకటించారు. కర్ఫ్యూను దాటుకుని నిరసనకారులు ప్రధాని నివాసం ముట్టడించి విధ్వంసంచేసారు. అన్ని లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడటంతో బంగ్లా ఆర్థిక వ్యవస్థకు పది బిలియన్ డాలర్లనష్టం చేకూరిందని అంచనా.



## 'ఏ అధికారికి క్షమాపణ చెప్పను'

### బెంగాల్ మంత్రి రాజీనామా

కోల్‌కతా, ఆగస్టు 5: ఏ అధికారికి తాను క్షమాపణ చెప్పబోనని పశ్చిమబెంగాల్ మంత్రి అఖిల్ గిరి తెలిపారు. సోమవారం తన మంత్రి పదవికి ఆయన రాజీనామా చేశారు. సిఎం మమతా బెనర్జీ కార్యాలయానికి రాజీనామా లేఖ పంపినట్లు చెప్పారు. నేను ప్రధాన కార్యదర్శి ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి రాజీ నామా లేఖ పంపించినానన్నారు. కానీ నేను ఏ అధికారికి క్షమాపణ చెప్పను. అవసరమయితే ముఖ్యమంత్రికి క్షమాపణ చెబుతానని మీడి యాతో అన్నారు. ఆ రోజు ప్రజల కష్టాలు చూసి, అటవీశాఖ వారు చిరు వ్యాపారులను ఎలా హింసిస్తున్నారో చూసి తానుసహించలేక పోయాయని కరెక్షనల్ సర్వీసెస్ మంత్రి అయిన అఖిల్ గిరి తెలిపారు. తాను మాట్లాడినందుకు కాదని, ఒక ప్రత్యేకమైన పదం వాడినందుకు క్షమించాలని కోరారు. కాగా, పూర్బా మేదినీపూర్ జిల్లా తాజ్‌పూర్‌లోని సముద్ర తీరంలో అటవీశాఖ భూమిలో కొన్ని షాపులను అక్రమంగా ఏర్పాటుచేశారు. సముద్రానికి చాలా దగ్గరగా, ప్రమాదకరస్థితిలో ఉన్న అక్రమ షాపు లను అటవీ శాఖ సిబ్బంది తొలగించారు. చిరు వ్యాపారుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న అఖిల్‌గిరి అక్రమ షాపులను తొలగించడంపై మహిళా ఫారెస్ట్ రేంజర్ మనీషా సాహుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా అధికారిణిని దుర్భాషలాడటంతో పాటు ఆమె సర్వీస్‌ను తగ్గిస్తామని బెదిరించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకోవా లని బెంగాల్ బిజెపి డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రివర్గం నుంచి వైదొలగాలని తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఆయనను ఆదేశించింది. దీంతో మంత్రిపదవికి ఆయన రాజీనామా చేశారు.

## ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడితో అమెరికా అప్రమత్తం!



వాషింగ్టన్, ఆగస్టు 5 : పశ్చిమాసియాలో ఉద్రిక్త తలు అలాగే కొనసాగుతున్నాయి. ఏ క్షణంలో ఏ దేశం నుంచి దాడులు జరుగతాయోనని అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలను చల్లార్చేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని అగ్రరాజ్యం అమెరికా వెల్లడించింది. అందులో భాగంగా పశ్చిమాసియా ప్రాంతంలో అదనపు బలగాలను మోహరిస్తు న్నామని తెలిపింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా ఇటీవల దాడుల్లో హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతిచెందారు. హమాస్,హెజ్‌బొల్లా, గ్రూప్‌లక ఇరాన్ మద్దతున్న సంగతి తెలిసిందే. ఈ రెండు పరిణామల తర్వాత పశ్చిమాసి యాలో ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఇప్పటికే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంతో వేడెక్కిన ఈ ప్రాంతం తాజా పరిణామాలతో మరింత అల్లకల్లోలంగా మారింది.

పశ్చిమాసియాలో తాజా పరిస్థితులపై సమీక్షించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సోమవారం జాతీయ భద్రతా మండలి సమావేశం కానున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. జోర్డాన్ రాజు అబ్దుల్లాతోనూ ఆయన చర్చించ నున్నట్లు తెలిపింది. తాజా పరిస్థితులపై విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెంట్ జి 7 దేశాల మంత్రులుతో మాట్లాడినట్లు అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ పై ఇరాన్, హెజ్‌బొల్లా సోమవారం దాడులు చేసే ప్రమాదం ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఆయన వారికి వివరించారు. అయితే ఎలా, ఏ సమయంలో ఈ దాడులు ఉండొచ్చ నేది మాత్రం ఖచ్చితంగా తెలియదని చెప్పారు. ఈ నేపథ్యంలో ఉద్రికత్తలను వీలైంత త్వరగా చల్లబర్చాల్సి అవసరం ఉందని తెలిపారు. మొత్తంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణ పూరిత పరిస్థితులను విచ్ఛిన్నం చేయాలను కుంటున్నామని శ్వేతసౌధం ప్రతినిధి ఒకరు వెల్లడించారు. ఎలాంటి పర్థితులనైనా ఎదుర్కొ నేందుకు ఇజ్రాయెల్‌తో కలిసి సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

## సర్వేలో ట్రంప్‌ను దాటేసిన కమలా హారిస్



వాషింగ్టన్,ఆగస్టు 5 : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్ కంటే ముందజలో ఉన్నట్లు తాజాగా నిర్వహించిన పోల్ సర్వే వెల్లడించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచ దేశాలు దృష్టి పెట్టాయి. ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందో అని ఎదురు చూస్తున్నాయి. మరోవైపు అమెరికాలోని పలు సంస్థలు దీనిపై సర్వేలు నిర్వహిస్తున్నాయి. తాజాగా పోల్ సర్వేలో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు, డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ ట్రంప్‌కంటే ముందంజలో ఉన్నట్లు పేర్కొంది. కొన్ని రాష్ట్రాల్లో పోటీ పోటీ ఉండనుందని తెలిపింది. నవంబర్ 5న ఎన్నికలు జరగనుండగా ఇరువురు అభ్యర్థులు వేగంగా పావులు కదుపుతున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు బైడెన్ అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకోవడంతో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌కు విజయావకాశాలు మెరుగ య్యాయి. భారీ మొత్తం విరాళాలు సైతం వచ్చాయి. ఆమె సభలకు జనం పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు.

కాగా త్వరలో ఆమె తన రన్నింగ్ మేట్‌ను ప్రకటించనున్నట్లు సమాచారం కమలా హారిస్‌కు దేశ మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మద్దతు పలికారు. ఈ విషయాన్ని ఆయన మనవడు జాసస్ తాజాగా విలేకర్లకు వెల్లడించారు. కార్టర్ 1977-81 మధ్య అమెరికా అధ్యక్షుడిగా పని చేశారు. మిన్నెసోటా గవర్నర్ టీమ్ వాల్జ్, పెన్సిల్వేనియా గవర్న్ జోష్ షాపిరో, అరిజోనా సెనేటర్ మార్క్‌కెల్లీ వాషింగ్టన్‌లో కలిసినట్లు వాష్టిగ్టన పోస్ట్ నివేదించింది.

కాగా గత నెలలో హత్యాయత్నం జరిగిన అనంతరం ట్రంప్‌నకు విజయావకాశాలు పెరిగినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఆయన నిర్వహించిన పలు ర్యాలీల్లో మాట్లాడుతూ హారిస్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో విమర్శలు ఎదు ర్కొన్నారు.



## మద్రాస్ ఐఐటికి కృష్ణా చివుకుల భూరి విరాళం!

చెన్నై,ఆగస్టు 5 : అమెరికా, బెంగళూరుల్లో కార్పొరేట్ సంస్థలు నెల కొల్పి, ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న తెలుగు తేజం కృష్ణా చివుకుల తన ఉదారతను చాటుకున్నారు. అమెరికాలో స్థిరపడ్డా, మాతృదేశంపై మమకారంతో ఇక్కడి పేద పిల్లలకు విద్యాదానం చేయడం ఆదినుంచీ ముందున్నా రాయన. తాజాగా తాను ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన ఐఐటీ మద్రాస్‌కు రూ.228 కోట్ల భారీ విరాళం ప్రకటించారు. ఐఐటీ నిబంధన ప్రకారం విరాళాలిచ్చే దాతలతో ఒప్పందం చేసుకోవల్సి ఉంటుంది. ఈ నెల 6న క్యాంపస్‌లో జరిగే ఒప్పందం కార్యక్రమంలో పాల్గొనేందుకు కృష్ణా చివుకుల అమెరికా నుంచి చెన్నైకి వస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్లకు చెందిన డాక్టర్ చివుకుల కృష్ణారావు మధ్యతరగతి విద్యావంతుల కుటుంబం నుంచి వచ్చారు. ఐఐటీ బాంబేలో బీటెక్ చదివాక, ఐఐటీ మద్రాస్‌లో 1970 నాటికి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ఎంటెక్ పూర్తి చేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ ఉంచి ఎంబీఏ డిగ్రీ అందుకున్నారు. తుముకూర్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. యూఎస్‌లో ప్రముఖ హాఫ్‌మన్ ఇండస్ట్రీస్‌కి తొలి భారతీయ గ్రూప్ ప్రెసిడెంట్, సీఈవోగా సేవలందించారు. అప్పటికి ఆయన వయసు కేవలం 37 ఏళ్లు. ఆ కంపెనీ నుంచి బయటకొచ్చి న్యూయార్క కేంద్రంగా 'శివ టెక్నాలజీస్‌ను నెలకొల్పారు. మాస్ స్పెక్ట్రోస్కోపిక్ సాంకేతికను పరిచయం చేసింది కృష్ణానే. ఆ తర్వాత 'ఇండో ఎంఐఎం్ల సంస్థ బెంగళూరులో ప్రారంభించారు. ప్రస్తుతం 'ఇండో యూఎస్ ఎంఐఎం టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో నెలకొల్పిన సంస్థకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. భారత్‌లో వీరి టర్నోవర్ రూ. వెయ్యికోట్లకు పైనే. 2009లో ఆయన తిరుపతి జిల్లా రేణిగుంట కేంద్రంగా గౌరి వెంచర్స్‌ను స్థాపించారు.

## రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో తీర్మానం

కోల్‌కతా, ఆగస్టు 5: పశ్చిమ బెంగాల్ విభజనకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్‌తో కూడిన ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటు చేయాలని పలు వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార తృణమూల్ కాంగ్రెస్ సోమవారం రూల్ 185 కింద అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. సిఎం మమతా బెనర్జీ ఈ తీర్మానం గురించి అసెంబ్లీలో మాట్లాడారు. కో ఆపరేటివ్ ఫెడరలిజాన్ని తాము నమ్ముతామని, అయితే రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని అన్నారు. కాగా, బెంగాల్ విభజన డిమాండ్‌ను తెరపైకి తెచ్చిన ప్రతిపక్ష బిజెపి కూడా విభజన వ్యతిరేక తీర్మానానికి మద్దతిచ్చింది. అయితే ఉత్తర ప్రాంతాల అభివృద్ధిని కోరుతున్నట్లు పేర్కొంది. తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడైన సువేందు అధికారి మాట్లాడారు. ఐక్య పశ్చిమ బెంగాల్ సమగ్ర అభివృద్ధిని మేం కోరుకుంటున్నాం. రాష్ట్రాన్ని విభజించే ఏ ప్రయత్నానికైనా మేం వ్యతిరేకం అని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్



సమగ్ర అభివృద్ధి గురించి తీర్మానంలో ప్రస్తావించాలని కోరారు. మరోవైపు ఈ ప్రతిపాదనను తీర్మానంలో చేర్చేందుకు సిఎం మమతా బెనర్జీ అంగీకరించారు. చర్చల అనంతరం ఎలాంటి విభజన డిమాండ్ చేయకుండా బెంగాల్‌ను ఆదుకుంటాం, బెంగాల్ అభివృద్ధికి కృషి చేస్తాం అన్న ప్రత్నామ్యాయ తీర్మానాలను సభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. గత ఏడాది ఫిబ్రవరిలో కూడా రాష్ట్ర విభజన ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఒక తీర్మానాన్ని వాయిస్ ఓటింగ్ ద్వారా అసెంబ్లీలో ఆమోదించారు.

## వయనాడ్ సూపర్ హీరో గల్లంతు?



వయనాడ్, ఆగస్టు 5: సూపర్ హీరోలను సినిమాల్లో చూసే ఉంటాం. వాళ్లంతా రీల్ హీరోలైతే.. ఆపద సమయాల్లో ఆదుకుంటూ కొందరు రియల్ సూపర్ హీరోలు అనిపించుకుం టున్నారు. ఇలాంటి కోవలోకే వస్తారు ప్రజీష్ అనే యువకుడు. కేరళ రాష్ట్రం వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 300 మందికిపైగా ప్రజలు మరణించగా, వందకుపైగా గాయపడిన విషయం విదితమే. అయితే కొండల్లో చిక్కుకున్న బాధితులను రక్షించేందుకు ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహా, యువత చురుగ్గా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. వీరంతా బాధితులను రక్షించి పునరావాస శిబిరాలకు తరలిస్తున్నారు. అయితే బాధితులను రక్షించేందుకు వెళ్లి ప్రజీష్ అనే కుర్రాడు తప్పిపోయాడు. అప్పటికే తన జీపులో రెండుసార్లు బాధితులను ఎక్కించుకుని పునరా వాస కేంద్రాలకు తరలించగా.. మూడోసారి సాయం చేసేందుకు వెళ్లిన అతని ఆచూకీ ఇప్పటికీ లభ్యం కాలేదు.

ప్రజీష్ స్నేహితులు తెలిపిన వివరాల ప్రకారం.. వయనాడ్ జిల్లా చూరాల్‌మలలో ప్రజీష్ అనే యువకుడు నివసిస్తుంటాడు. చిన్నప్పటి నుంచి తోటివారు కష్టాల్లో ఉంటే ఆదుకోవాలనే మనస్తత్వం అతనిది. జులై 30 తెల్లవారు జామున ముండక్కై, చూరాల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయని తెలియగానే తోటి స్నేహితులతో ప్రజీష్ హుటాహుటిన ఘటనాస్థలనానికి చేరుకున్నాడు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చేరుకునే లోపే అతను రంగంలోకి దిగాడు. కొండల్లో చిక్కుకుపోయిన బాధితులను రక్షించేందుకు ప్రమాదకర కొండ ప్రాంత మార్గంలో జీప్‌లో వెళ్లారు. అలా రెండుసార్లు పదులు సంఖ్యలో బాధితులను కాపాడగలిగాడు. అంతా అయిపోయిందనుకున్న సమయానికి పక్కనే ఉన్న మరో కొండలో ఇంకెవరో చిక్కుకు న్నారనే సమాచారం వచ్చింది. మళ్లీ తన జీప్‌లోనే కొండపైకి వెళ్లాడు. రిస్క్ చేసి వెళ్లిన ప్రజీష్ తిరిగి రాలేదని అతని స్నేహితులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. 'ప్రజీష్ అంటే మా అందరికీ ఇష్టం. మా ఇళ్లలో ఏ కార్యక్రమమైనా ముందుండి తన వంతు సహకారం అందిస్తాడు. నా కుమార్తె పెళ్లికి అతను చేసిన సహాయం మరువలేనిది' అని ఓ స్థానికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ప్రజీష్ జీపు తుక్కుగా మారి చూరల్ మలలో ఓచెట్టు పక్కన ఉన్నట్లు గుర్తిం చారు. కానీ జీపులో అతని జాడ కనిపించక పోవడంతో ప్రజీష్ కుటుంబసభ్యులు, స్నేహి తులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సరిహద్దులపై బిఎస్ఎఫ్ నిఘానేత్రం

### కోల్‌కతాకు చేరుకున్న బిఎస్ఎఫ్ చీఫ్

న్యూఢిల్లీ, ఆగస్టు 5: బంగ్లాదేశ్‌లో వెల్లువెత్తిన హింస, అల్లర్ల కారణంగాను, మిలిటరీ రంగం లోకి దిగడం వంటిచర్యలతో సరిహద్దులు అప్రమత్తంచేసారు. సరిహద్దుభద్రతా దళం చీఫ్ దల్జీత్‌సింగ్ చౌదరి ఇతర కమాండర్లు కోల్‌కత్తాకు ఇప్పటికే చేరుకున్నారు. క్షేత్రస్థాయి కమాండర్లం దరూకూడా అన్నివైపులా పర్యవేక్షణ చేయాలని, సరిహద్దుల్లోవిధులు వెంటనే మరింత పటిష్టం చేయాలని ఆదేశాలు జారీచేసారు. మొత్తం సిబ్బందిని బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి గస్తీకి నియమించారు. సరిహద్దులకు సైతం ఈ కోటా మంటలు ఎగబాకడంతో బిఎస్ఎఫ్ తమ దళాలను అప్రమత్తంచేసింది. గడచిన కొన్ని వారాలనుంచే సరిహద్దుల్లో భద్రతను మరింత పెంచారు. ఆందోళన రానురాను ఉధృతం అవుతుండటంతో ముందుగానే భారత్ బిఎస్ఎఫ్‌ను అప్రమత్తంచేసింది. భారత్‌వైపు ఉన్న తూర్పు కమాండింగ్ దళాలు ఐదురాష్ట్రాల వెంబడి గస్తీని ముమ్మరంచేసాయి. సోమవారమే ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి మిలిటరీ హెలికాప్టర్‌లో అదృశ్య ప్రాంతానికి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆర్మీచీఫ్ వాకర్ ఉజ్‌జమాన్ పాలన పగ్గాలుచేపట్టారు.

## ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్‌కు చుక్కెదురు!

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. అరెస్ట్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. మద్యం విధానం కుంభకోణంలో ఢిల్లీ సీంఎ, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదు రైంది. మద్యం విధానంలో అక్రమాలపై సిబిఐ అరెస్టును సమర్థించింది. తన అరెస్టును సవాలు చేస్తూ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేయగా.. జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. సరైన కారణం లేకుండా అరెస్ట్ జరిగిందనడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తునూ కొట్టివేసింది. అయితే బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెర్ డైరెక్టరేట్ ఈ ఏడాది మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఊరటలభించినప్పటికీ .. మద్యం విధా నంలో అక్రమాలపై కేసు నమోదు చేసిన సిబిఐ తీహార్ జైల్లో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. మనీలాండరింగ్ కేసులో జులై12న సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరైన ప్పటికీ సిబిఐ కేసు కారణంగా ఆయన జైల్లో ఉన్నారు.



## సుప్రీంకోర్టులో ఆప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: సుప్రీంకోర్టు ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఎపి) నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసిడి) సభ్యులను నామినేట్ చేసే అధికారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉందని స్పష్టం చేసింది. ఆ నామినేషన్ విషయంలో స్థానిక ప్రభుత్వం సలహా అవసరంలేదనితేల్చి చెప్పింది. ఎంసిడిలో 10 మంది సభ్యులను మంత్రి మండలి సలహా మేరకు నామినేట్ చేయాలంటే ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని విచారించిన న్యాయస్థానం ఆ అవసరం లేదని వెల్లడించింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొ రేషన్ యాక్ట్ నుంచి ఈ అధికారం వచ్చిందని, కాబట్టి లెఫ్టినెంట్ గవర్నర్ స్థానిక ప్రభుత్వ సలహాను పాటించాల్సిన అవసరం లేదని కోర్టు పేర్కొంది. ఆయనకు చట్టం ప్రకారం ఆ అధికారం లభించిందని వ్యాఖ్యానించింది.

2022 డిసెంబరులో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధిం చింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్ (126)ను దాటి.. 134 స్థానాలను కైవసం చేసుకుంది.

అయితే.. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్ల చేత ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి కారణమ య్యింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆప్ ఆశ్రయిం చగా.. తాజాగా తీర్పు వెలువడింది.

6-8Pg6exHMNWJQE.qxd:6-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:36 AM Page 1



# మృతి చెందిన రైల్వే కార్మికుని కుటుంబానికి సహకార సొసైటీ రూ.5లక్షల చేయూత



రైల్వే కార్మికుడి కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల చెక్కును అందజేస్తున్న రైల్వే మజ్దూర్‌యూనియన్ డివిజనల్‌కార్యదర్శి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 05 ప్రభాతవార్త** ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాదంలో మృతిచెందిన దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార సొసైటీ సభ్యులు కొత్తకోట లోకేష్ కుటుంబానికి సొసైటీ తరపున రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్. విజయ్‌కుమార్ ఐదులక్షల రూపాయల చెక్కును అందజేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌పరిధిలోని గుత్తి డీజిల్ షెడ్‌లో టెక్నీషియన్-2గా పని చేస్తున్న లోకేష్ ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాదంలో మృతిచెందాడు. అతను రైల్వే సహకార సొసైటీ సభ్యుడు కావడంచే ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో ఐదు లక్షల రూపాయలప్రమాద భీమా చెక్కును సోమవారం గుంతకల్లులో జరిగిన కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్‌లు రమేష , సుధాకర్‌లు మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ చేతుల మీదుగా బాధితుల కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శేఖర్‌బాబు, డివిజనల్ కోశాధికారి శ్రీనివాస్ శర్మ, సహాయ కార్యదర్శిలు నారాయణ, మధుసూధన్‌రావు, సొసైటీ డెలిగేట్లు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్లకు వంద రోజుల ప్రణాళిక



సచివాలయంలో కలెక్టర్లకు సూచనలు ఇస్తున్న సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్

- రాష్ట్ర పునర్నిర్మాణానికి కలెక్టర్ల సదస్సు ఎంతో కీలకం
- సదస్సు ప్రారంభోత్సవంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 05,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ పనితీరును,ప్రతిష్టను ఇనుమడింప చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ అన్నారు .సచివాలయంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు.ఇప్పుడు నిర్వహిస్తున్న ఈ సదస్సు అత్యంత కీలకమైంది,రాష్ట్ర పునర్ని ర్మాణానికి ఎంతో కీలకమైందన్నారు.రాబోయే 5సంవత్సరాల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుదూ ప్రతిష్టను ఇనుమడింపచేయాల్సిన బాధ్యత అంతిమంగా జిల్లా కలెక్టర్లదే అన్నారు. రాబోయే 100రోజుల్లో ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ప్రణాళిక రూపొందించిందని,దాన్ని కలెక్టర్లు సమర్థ వంతంగా అమలుచేయాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయడంలో సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యలకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని, ఒకవేళ మీ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోతే వాటిని ఆయా విభాగాల ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకొచ్చి వాటిని పరిష్క రించాలని కోరారు.ప్రభుత్వం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్లు చూపిన చొరవను అభినందిస్తున్నానని చెప్పారు.పెన్షన్ల పంపిణీలో కలెక్టర్లంతా యంత్రాంగంతో ఎంతో సమన్వయంతో సంఘటితంగా పనిచేసి విజయవంతంగా పెన్షన్లు పంపిణీచేశారన్నారు.ఇదే చొరవ,స్ఫూర్తిని మిగిలిన ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా చూపాలని సూచించారు.రాబోకే వంద రోజుల ప్రణాళిక జిల్లాలు ఒక సఫలీకృతమై ప్రగతిపథంలో ఫరిఢవిల్లేలా మీరందరూ పనిచేస్తారని ఆశిస్తున్నట్లు నీరబ్‌కుమార్ ప్రసాద్ అన్నారు.

# కలెక్టర్ల సదస్సులో ప్రభుత్వ శాఖల ప్రధాన కార్యదర్శులు

**సచివాలయం,ఆగస్టు 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఏశాఖల ద్వారా అభివృద్ధి జరిగితే రాష్ట్ర ఆర్థిక,ఉపాధికి అవకాశాలు మెరుగుపడుతుందో ఆయా శాఖల కార్యదర్శుల కలెక్టర్లకు పలు సూచనలు ఇచా ్చరు. సోమవారం ఎపి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖలో సాధించాల్సిన ఉపాధి, ఆర్థికప్రగతి, పశుపోషణ ద్వారా,పాల ఉత్పత్తుల ద్వారా,ఉద్యానవన పంటల ద్వారా అవకాశాలు మెండుగా ఉన్నందున కలెక్టర్లు గ్రామీణ ప్రాంత రైతాంగానికి వివరించి ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని వ్యవసాయశాఖ కార్యదర్శి బి.రాజశేఖర్ సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆమలు చేస్తున్న కార్యక్రమాలు కలెక్టర్లుకు వివ రించారు.నాబార్డు ఆధ్వర్యంలో తీసుకొంటున్న చర్యలు, ఎట్టికొప్పాక, బొమ్మలు, వెంకటగిరి చీరలు,కలంకారి,మాడుగుల హల్వా, కోనసీమ కొబ్బరి,కాకినాడ కాజ, గొంగూరు, బనానా ప్రసిద్ధి చెందిన ఉత్పత్తులపై వివరించారు.ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్యాచరణ ప్రణాళిక వివరించారు.పోర్టుల నిర్మాణం, నెల్లూరులో రామాయపట్నం పోర్టు, కృష్ణాజిల్లాలు మచిలీపట్నం పోర్టుల నిర్మాణం, శ్రీకాకుణం మూలపేట పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నాయని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. భోగాపురం, ఒర్వకల్లు, తిరుపతి, కర్నూలు ఎయిర్ పోర్టులు నిర్మాణాలకు భూసమీకరణ కలెక ్టర్లు చర్యల గురించి తెలిపారు.విద్యుత్ రంగంలో కరెంటు సరఫరా గురించి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ వివరించారు.సిఎం సూర్యంసుర్, ముప్ప్టి బిజిలి యోజన రాయితీల గురించి తెలిపి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి పేదకుటుంబానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో రహదారులు, నిర్మాణాలు,వంతెనల కోసం చేపట్టిన ప్రణాళికలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే వివరించారు. బెంగళూరు-కడప,

అనంతపురం-ముచ్చుకోట,జాతీయ రహదారులు నిరా ్మణాలు పరిస్థితులపై వివరించారు.విశాఖ కోస్టల్ రైల్వే జోన్, శ్రీకాళహస్తి రైల్వేజోన్, నడికుడి, కోటపల్లి, నరసాపురం, వాస్తవిక పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో తెలంగాణ ఎలక్షన్ కమిషనర్



నిత్యాన్నదాన పథక విరాళం దాతలకు అమ్మవారి చిత్రపటం ఇస్తున్న ఆలయ అధికారులు



తెలంగాణ రాష్ట్ర కమీషనరు పార్ధసారధి దంపతులకు జ్ఞాపిక ఇస్తున్న ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 5, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థమై తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ సి.పార్థసారథి దంపతులు రాగా, ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం ప్రసాదములు అందచేశారు. **-నిత్య అన్నదాన పథకమునకు విరాళాలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిరంతర అన్నదాన పథకమునకు విజయవాడ, భారతీనగర్‌కు చెందిన వి.మురళీకృష్ణ కుటుంబసభ్యులతో కలసి రూ.1,00, 000/-లు మరియు లబ్బీపేట, బృందావన్‌కు చెందిన పి.రామలింగేశ్వర ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,00, 000/-లు విరాళమును ఆలయాధికారులకు అంద చేయగా స్వామి అమ్మవార్ల దర్శనా నంతరంపండితులు వేదాశీర్వచనం చేసి, అమ్మవారి చిత్ర పటము, శేషవస్త్రము, ప్రసాదములు అందచేశారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పును పునఃపరిశీలన చేయాలి

- ఏఎన్యూలో ఎన్‌డిఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం డిమాండ్




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 05,ప్రభాతవార్త :** భారతదేశపు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈనెల 1వ తేదిన ఎస్సీ రిజర్వేషన్స్‌కు సంబంధించి వెలువరించిన తీర్పును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జాతీయ దళిత విద్యార్థి సమాఖ్య ఎన్‌డిఎస్‌ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించింది.ఈ విషయంపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి సోమవారం విద్యార్థి,పరిశోధక,అతిధి అధ్యాపక బృందాలు వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మాట్లాడుతూ రిజర్వేషన్ విధానం వలన ఎస్సీలు లబ్ది పొందటం అనేది కేవలం ఊహాజనితమే అన్నారు.వాస్తవానికి ఎస్సీలను ఉపకులాలుగా వర్గీకరించి రిజర్వేషన్ ఫలాలను అందించడం వలన సరైన ప్రాతినిధ్యం పొందని వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341,342 ప్రకారం తీర్పు ఇవ్వాల్సిన న్యాయ స్థానం వాటిని విస్మరించి తీర్పును ఇవ్వడం ఖచ్చితంగా రాజ్యాంగ విఘాతమే అని పేర్కొన్నారు. మనువాద భావజాల పాలనలో ఈ దేశ మూలవాసులుగా ఉన్న దళితులను ఒక పథకం ప్రకారం విభజించు పాలించు అనే సిద్దాంతం ద్వారా వివిధ రకాలుగా వర్గీకరించి తిరిగి వారిని బానిసత్వం లోనికి నెట్టే ప్రయత్నాలు ఈ మనువాద ప్రభుత్వాలు చేపట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అస్పష్టమైన తీర్పులో అన్ని దళిత సంఘాలతో కలసి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యా లయాల్లో దళిత విద్యార్థులను చైతన్యం చేసి తమ నిరసనలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.ప్రస్తుత అధికార ప్రభుత్వాలు ఈ రిజర్వేషన్ విషయంలో ఎటువంటి తొందరపాటు నిర ్ణయాలు తీసుకోవద్దని కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఈ అస్పష్ట తీర్పును వారి రాష్ట్రంలో అమలు చేయవద్దని ఎన్‌డిఎస్‌ఎఫ్ కోరింది.ఈ విషయం సరైన న్యాయం జరిగే వరకు ఎన్‌డిఎస్‌ఎఫ్ ఉద ్యమిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. కార్య క్రమంలో ఎన్‌డిఎస్‌ఎఫ్ అధ్య క్షుడు రత్నసాగర్, కార్యదర్శి గణేష్, పాధ్యక్షుడు ,పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో అభివృద్ధి పనులకు నిధులు

## శంకుస్థాపన కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**వికారాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రెవెన్యూ, గృహ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి రూ.60 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ముందుగా జిల్లా పర్యటనకు వచ్చిన శాసనసభ సభాపతి, మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వికారాబాద్‌లోని ఆలంపల్లి నుంచి రాళ్ల చిట్టంపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.12 కోట్లు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో 4 సూటెడ్ ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి రూ.6 కోట్లు, మర్పల్లి నుంచి కోట్‌పల్లి వరకు వివిధ అను సంధాన రోడ్ల నిర్మాణానికి రూ.42 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో వికారాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిల్లాను ఎవరూ ఊహించలేని విధంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనో హర్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్, ఎస్ఇ వసంత నాయక్, ఇన్‌చార్జ్ ఇఇ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ శంషాద్ బేగం పలుశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్వాస నిశ్వాసలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొ. జయశంకర్

## సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 5:** ప్రత్యేక రాష్ట్ర సాధనే ఉచ్వాస నిచ్వాసలుగా జీవిత పర్యంతం గడిపిన ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ రాష్ట్రాన్ని,ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడాన్ని ప్రొఫెసర్ జయశంకర్ సర్ వ్యతిరేకించారని,ఆంధ్రప్రదేశ్‌లో విలీనంతో తెలంగాణ ప్రాంతం,ప్రజలు ఏవిధంగా నష్టపోయారో గణాంకాలతో సహా ఎప్పటికప్పుడు వివరిస్తూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆరు దశాబ్దాలు సజీవంగా ఉంచిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సర్‌దేనని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని,ఆయన ఆశయ సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

### ప్రొ.జయశంకర్ స్ఫూర్తితో తెలంగాణ సాధించాం:మంత్రి కొండా సురేఖ

ప్రొ.జయశంకర్ కలలుగన్న ప్రజా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమవు తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్ 90వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన పోరాడిన తీరును మంత్రి కొండా స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను ప్రజల్లో రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా యువతను పోరుబాట పట్టించిన జయశంకర్ సార్‌కు తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం ఉంటుందని తెలిపారు. జయశంకర్ ఆశయ సాధన మేరకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి వారి అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. పదేళ్ల నియంతృత్వ పాలనలో తల్లడిల్లిని తెలంగాణకు నూతన జవసత్వాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# నెలాఖరులో డిఎస్సీ ఫలితాలు!

## ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు.. 87.61 శాతం హాజరు.. 56 పరీక్షా కేంద్రాల్లో నిర్వహణ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహి స్తున్న డిఎస్సీ-2024 పరీక్షలు సోమవారంతో ముగిశాయి. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయి. మొదటిసారిగా డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో పరీక్షలను నిర్వహిం చారు. డీఎస్సీ-2024 పరీక్షల ఫలితాలను నెలాఖరులోగా విడుదల చేయడానికి పాఠశాల విద్య శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 11,062 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం జారీ చేసిన డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5 వరకు జరిగాయి. డీఎస్సీ-2024 పరీక్షలకి 87.61 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలకి 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,45,263 మంది హాజరయ్యారు. మరో 34,694 మంది పరీక్షలకి హాజరు కాలేదు. మొత్తంగా పరీక్షలకి 87.61 శాతం మంది హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పరీక్షలకి 1,61,745 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,37,872 (85.24 శాతం) మంది హాజరయ్యారు. సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పరీక్షలకి 88,005 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 81,053 (92.10 శాతం) మంది హాజరయ్యారు. లాంగ్వేజ్ పండిట్స్(ఎల్‌పీ)కి 18,211 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 16,092 (88.36 శాతం) మంది హాజరయ్యారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పరీక్షలకి 11,996 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,246 (85.41 శాతం) మంది హాజరయ్యారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రంలోని 14 జిల్లా కేంద్రాల్లో.. 56 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,79,957 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు(జులై 18న) స్కూల్ అసిస్టెంట్.. ఫిజికల్ సైన్స్ మరియు సోషల్ స్టడీస్ పరీక్షలు జరిగాయి. అనంతరం వివిధ సబ్జెక్టుల వారీగా పరీక్షలను నిర్వహిస్తున్నారు. సోమవారంతో డీఎస్సీ పరీక్షలు ముగిశాయి. డీఎస్సీ ప్రాథమిక కీని పాఠశాల విద్య శాఖ అధికారులు రెండు మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ప్రాథమిక కీని విడుదల చేసిన అనంతరం.. అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించడానికి మూడు నుంచి నాలుగు రోజులు గడువును ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఫైనల్ కీని విడుదల చేయనున్నారు. ఫైనల్ కీ ఆధారంగా జనరల్ ర్యాంకింగ్ లిస్టును విడుదల చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. జనరల్ ర్యాంకింగ్ లిస్టు అనంతరం 1:3 మెరిట్ జాబితాను విడుదల చేయనున్నారు. 1:3 మెరిట్ జాబితా అభ్యర్థులకి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను సెప్టెంబర్‌లో నిర్వహించనున్నారు.

# బంగ్లాదేశ్‌లో సైనిక పాలన

>> పగ్గాలుచేపట్టారు. తాత్కాలికప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించిన ఆర్మీచీఫ్ 45 నిమిషాలు గడువు ఇచ్చి షేక్ హసీనాను దిగిపోవాలని హుకుం జారీచేసారు. దీనితో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామాచేసి తన సోదరితో కలిసి మిలిటరీ హెలికాప్టర్‌లో గుర్తుతెలీని సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయారు. ఆందోళన ప్రారంభంనుంచి నేటివరకూ 300 మందివరకూ చనిపోయారు. వందలాదిమంది గాయాలపాలయ్యారు. దీనితో మిలిటరీ పాలన తప్పదని ముందుగానే ఊహించిన హసీనా ముందురోజే కర్ఫ్యూవిధించారు. ఇందుకోసం సైన్యాన్ని కూడా అప్రమత్తంచేసారు. అయినా కూడా ఆందోళనకారులు మరింతరెచ్చిపోయి హసీనా ప్యాలెస్‌వైపు దూసుకురావడం, ఆమె నివాసాన్ని కూడా ధ్వంసంచేయడం, తగుల బెట్టడం వంటి పనులకు పాల్పడటంతో పరిస్థితి చేజారిపోతోందని గ్రహించిన ఆర్మీచీఫ్ అన్ని పార్టీలతో సమావేశం నిర్వహించిన తర్వాత హసీనాను గద్దెదిగిపోవాలని కోరారు. అందుకు అనుగుణంగానే ఆమె రాజీనామాచేసి వెళ్లిపోవడం జరిగింది. ప్రధాని అధికారిక నివాసం గనభబన్‌నుంచి వెళ్లిపోయారు. 76 ఏళ్లప్రధాని షేక్ హసీనా బంగ్లాదేశ్‌లో అప్రతిహతంగా పాలన కొనసాగించారు. 1971లో బంగ్లాదేశ్ విముక్తికోసం పోరాడిన అమరుల కుటుంబాల్లోని వారికి 30శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కేటాయిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులపైనే ఈనిరసనలు వెల్లువెత్తాయి.

## ఏమిటీ కోటా?

వాస్తవానికి ఈ రిజర్వేషన్ల కోటా 1972లోనే ఏర్పాటుచేసారు. ఆ తర్వాత రద్దుచేసి మజల్లీ 2018లో పునఃప్రారంభించారు. ఈ రిజర్వేషన్ వల్ల ఆవామీ లీగ్ మద్దతుదారులకే ప్రయోజనాలు కలుగుతున్నాయని,

ఇతర అర్హులైన అభ్యర్థులకు అవకాశాలు రావడంలేదని, రానీయడంలేదని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. ప్రధాని హసీనా చేసిన బహిరంగ సభల్లో వ్యాఖ్యలు ఇందుకు మరింత ఆజ్యంపోసాయి. దీనితో నిరసనకారులు తమ ఆందోళనను మరింత ఉధృతంచేసారు.కోటా వ్యతిరేక ఉద్యమం కాస్తా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారిపోయింది. ఈ ఉద్యమానికి అన్ని రంగాలు మద్దతిచ్చాయి. హసీనా రాజీనామా చేయాలన్న డిమాండ్ కూడా మరింతపెరుగుతూ వచ్చింది. ఢాకా మార్చ్‌తో మరింత ఉధృతంగా మారింది. ప్రజాప్రతినిధుల ఇళ్లు, 20 అవామీ లీగ్ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై దాడులుచేసారు.

మొత్తం 39 జిల్లాల్లో విధ్వంసం తీవ్రస్థాయిలో జరిగింది. అవామీలీగ్ నాయకులు,మద్దతుదారులు, నిరసనకారుల మధ్య హింసాత్మక ఘర్షణలు పెచ్చు మీరాయి. మొత్తం 14 చోట్ల మంత్రులు, సహాయ మంత్రులు, ఎంపిలు, అవామీ లీగ్ నాయకుల ఇళ్లు దగ్ధంచేసారు.

దీనితోప్రభుత్వం నిరవధిక కర్ఫ్యూ విధించింది. మూడురోజులపాటు శెలవులు ప్రకటించింది. అయినా కూడా నిరసనకారులు హైవేలన్నింటినీ బ్లాక్‌చేసారు. సహాయ

నిరాకరణ ఉధృతంచేసారు. భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు అన్నీ కూడా బంగ్లాదేశ్‌కు ప్రస్తుతం వెళ్లవద్దని,

ఆదేశంలో ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీచేసారు.

# షాద్‌నగర్ బాధితురాలికి రాష్ట్ర మహిళా కమిషన్ అండ

## పరామర్శించిన ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద

## పోలీసులపై కఠినచర్యలకు ఆదేశాలు



**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 5, ప్రభాతవార్త:** షాద్‌నగర్ బాధితురాలికి అండగా రాష్ట్ర మహిళా కమీషన్ అండగా ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు.ఆదివారం షాద్ నగర్ బాధితురాలిని ఆమె పరామర్శించారు.ఘటనకు బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆదేశించారు.రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ బాధితురాలిని పరామర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద బంగారం దొంగతనం కేసులో ఓ దళిత మహిళపై పోలీసులు ప్రవర్తించిన పాశవిక తీరుపై రాష్ట్ర మహిళా కమీషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.దొంగతనం కేసులో విచారించాల్సిన పోలీసులు మహిళా పోలీసులు లేకుండా ఒక మహిళను పోలీస్‌స్టేషన్‌కు ఎలా తీసుకు వెళ్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు.బాధిత మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెల్సుకుని ఉచిత వైద్య సదుపాయం అందించాలని ఆదేశించారు.ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర మహిళా కమీషన్‌కు నివేదిక సమర్పించాలన్నారు.

6-8P g7exHMNWJQE.qxd:6-8P g7exHMNWJQE.qxd 01/01/01 9:13 AM Page 1



# అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ సర్కారు ప్రాధాన్యం



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

## పదేళ్ల బిఆర్ఎస్ రాష్ట్రాభివృద్ధికి చేసింది శూన్యం

### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

### తాండూరులో రూ.200 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**తాండూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరులో రూ. 200కోట్ల అబివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అథితులుగా పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పటేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలుపరిచే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు రెండు విడతల్లో రూ.31వేల కోట్ల రుణమాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ నెలాఖరులోగా దాని స్థానంలో కొత్త చట్టాన్ని అమలు చేసేందకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కా అములు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణను అప్పుల పాలు చేసిందని విమర్శించారు. రూ. 3లోల కోట్లు అప్పులు చేసిందని ఎన్నికల ముందు అనుకుంటే.. అధికారంలోకి వచ్చి లెక్కలు చూస్తే రూ.7లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందని మండిపడ్డారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేపట్టకపోయినా.. గత ఏడు నెలల్లోనే ఇంత అబివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై అసెంబ్లీ సాక్షిగా ప్రజాస్వామ్య పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహాకారంతో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవం**

తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం అట్ట హాసంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాయిపూర్ పట్లోళ్ల బాల్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డితోపాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొం గులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డితో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో మార్కెట్ కమిటీ అధికారులు చైర్మన్ బాల్‌రెడ్డితోపాటు పాలక వర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

# నేడు మరో రూ.2 వేల కోట్ల రుణం

## రిజర్వ్‌బ్యాంక్ నేతృత్వంలో బాండ్ల వేలం

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కార్ మరో 2 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేయనుంది. దీనికి సంబంధించి ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో జరిగే బహిరంగ వేలంలో ఈ అప్పుకు సంబంధించి సేకరించనుంది. ఇందుకు గాను ఒక్కొక్కటి 1,000 కోట్ల రూపాయల విలువైన మూడు ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను రిజర్వ్ బ్యాంక్ వద్ద వేలానికి పెట్టింది. ఈ మూడు బాండ్లను వేర్వేరుగా 16 సంవత్సరాలు, 18 సంవత్సరాలు, 22 సంవత్సరాల కాలానికి అప్పు సేకరించనుంది. ఈ సెక్యూరిటీ బాండ్లను రాష్ట్ర ఆర్థిక శాఖ రిజర్వ్ బ్యాంకునకు దాఖలు చేసింది. కాగా ఈ ఏడాది జూలై 24వ తేదీ నాటికి 35,118 కోట్ల రూపాయల మేర అప్పు తీసుకున్నట్లు ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 62,012 కోట్ల రూపాయల మేర రుణాలను సమీకరించాలని అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. బహిరంగ మార్కెట్లో 57,112 కోట్ల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం నుండి 3,900 కోట్ల రూపాయలు, ఇతర రుణాల రూపంలో 1,000 కోట్ల రూపాయల చొప్పున రుణం సమీకరించనున్నట్లు ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో వెల్లడించింది.



# జీవన్‌దాన్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ

## మంత్రి దామోదర రాజనర్సింహకు అభినందన

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** జీవన్‌దాన్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ ఎంపికైంది. 14వ ఇండియన్ ఆర్గాన్ డొనేషన్ డే సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోని డా.బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి అనుప్రియా పటేల్ చేతుల మీదుగా అందజేసిన అవార్డును రాష్ట్ర జీవన్‌దాన్ నోడల్ ఆఫీసర్ డా.స్వర్ణలత, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా.క్రిస్టినాతో కలసి స్వీకరించారు. కాగా, ఆదివారం హైదరాబాద్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాష్ట్ర జీవన్‌దాన్ నోడల్ ఆఫీసర్ డా.స్వర్ణలతను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడిసి ఎండి హేమంత్ సహదేవ్, డీఎంఈ డా.వాణి, డీహెచ్ డా.రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్ మృతి కేసు.. స్థానికులపై హత్య కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** కేవలం రూ.200 కోసం ఓ క్యాబ్ డ్రైవర్‌పై 20 మంది దాడి చేసి అతని మరణానికి కారణమైన వ్యక్తులపై పోలీసులు హత్యానేరంపై కేసు నమోదు చేయనున్నట్లు తెలిసింది. వివరాలు ఇలావున్నాయి. నల్లగొండ సూర్యాపేట్‌కు చెందిన వెంకటేష్ అనే క్యాబ్ డ్రైవర్‌పై 2022 జూలై నెలలో ఉప్పరపల్లి ప్రాంతంలో అతని కారులో ప్రయాణించిన ఉప్పర్‌పల్లి వాసి వివేక్ రెడ్డి మధ్య క్యాబ్ చార్జీల విషయంలో వివాదం తలెత్తింది. దాంతో వివేక్ రెడ్డి తన అను చరులను ఫోన్ చేసి రప్పించాడు. దాదాపు 20 మంది యువకులు క్రికెట్ బ్యాట్లు, వికెట్లు, హాకీ బ్యాట్లతో వచ్చి క్యాబ్ డ్రైవర్ వెంకటేశ్‌పై విచక్షణారహితంగా దాడిచేసి కొట్టారు. దీంతో వెంకటేశ్ రోడ్డుమీదే కుప్ప కూలాడు. స్థానికులిచ్చిన ఫిర్యాదుతో ఘటనా స్థలికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు వివేక్ రెడ్డి అనుచరులను, గాయాలతో నీరసంగా పడున్న బాధితుడు వెంకటేశ్‌ను స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి, వివేక్ రెడ్డి పలుకుబడి వల్ల అతడినీ, అతడి అనుచరులనూ మత్రం వదిలేసి, తీవ్ర గాయాలు పాలైన క్యాబ్ డ్రైవర్ వెంకటేశ్‌ను ఆసుపత్రికి తరలించకుండా రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచారు. బాధితుడి పరిస్థితి విషమించడంతో ఆలస్యంగా గమనిం చిన పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వెంకటేశ్ కోమాలోకి వెళ్ళిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆరోజు నుంచీ అతడి చికిత్స కోసం కుటుంబీకులు ఉన్న పొలాలను, బంగారాన్నీ అమ్ముకుంటూ వచ్చినా బాధితుడి ప్రాణం దక్కలేదు. వెంకటేష్ ఈ నెల నాలుగవ తేదీన తెల్లవారు జామున మరణించాడు. దీంతో రెం డేళ్ల క్రితం నమోదు చేసిన ఈ కేసును మర్డర్ కేసుగా పోలీసు అధికారులు మార్చనున్నట్లు సమాచారం.



భారత రాజ్యాంగం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ జి.రాధారాణి, చిత్రంలో దేవేందర్‌గౌడ్, జస్టిస్ బి.చంద్రకుమార్ తదితరులు

# ప్రజలకు కానుకగా సరళ భాషలో రాజ్యాంగం

## దేవేందర్‌గౌడ్ గ్రంథాన్ని ఆవిష్కరించిన హైకోర్టు జస్టిస్ రాధారాణి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 5, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సాధికారత సంస్థ ఛైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యుడు టి.దేవేందర్‌గౌడ్ సంక్షిప్తంగా, సరళమైన భాషలో రచించిన 'భారత రాజ్యాంగం' ప్రజలకు కానుకగా అందించారని హైకోర్టు జస్టిస్ జి.రాధారాణి చెప్పారు. హనుమాన్ టేక్డిలోని బిసిసిఇ కార్యాయంలో 'భారత రాజ్యాంగం' గ్రంథాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. తాజా ఎన్నికల్లో దేశప్రజలు ఎంతో పరిణితి చూపించారని, అందులో భాగంగా గట్టి ప్రతిపక్షాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. పాలకులు తప్పులు చేస్తే సరిదిద్దే బాధ్యత ప్రజలే తీసుకోవాలని ఆమె సూచించారు. బిసిసిఇ ఇన్‌చార్జి, కవి, రచయిత ఇంద్రవెల్లి రమేష్ ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ 4 దశాబ్దాలపాటు చట్ట సభలలో తనకున్న సుదీర్ఘ అనుభవాన్ని జోడించి ఈ గ్రంథాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. ప్రజలే పాలకులుగా మారి విఫలమైన వ్యవస్థలను సరైన బాటలో నడిపించాలని సూచించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి రియాజ్, ఢిల్లీ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఐ. తిరుమలి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీజడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్, రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ నాగమ్మ పూలే, బహుజన ఫ్రంట్ నేత నల్లా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఆలోచింపజేసే రీతిలో రాజ్యాంగంపై చర్చనీయాంశాలు తెలియజేశారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, దిగంబర కవి నగ్న ముని, సిఎల్ఎన్ గాంధీ, ఎండి రఫీ, బిఎస్ రాములు, డాక్టర్ నాగన్న, దేవరపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై చిత్రహింసలు ఆరోపణల నేపథ్యంలో

# డిటెక్టివ్ సిఐ సహా ఐదుగురు కానిస్టేబుళ్ల సస్పెన్షన్



సిఐ రాంరెడ్డి (ఫైల్)

**షాద్‌నగర్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** చోరీ కేసు విషయంలో మహిళను చిత్ర హింసలకు గురిచేశారనే ఆరోపణలతో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిటెక్టివ్ సీఐ రాంరెడ్డి, మరో 5గురు కానిస్టేబుళ్లు సోమవారం సస్పెండ్‌కు గురయ్యారు. చోరీ కేసులో సునిత అనే బాధజతురాలిని విచారణ నిమిత్తం గత నెల 30న పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి సీఐ రాంరెడ్డి కానిస్టేబుళ్లు మొహాన్‌లాల్, అఖిల, జాకీర్, కరుణాకర్, రఫీలు థార్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురి చేశారని బాధిత మహిళ సునిత స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతు ప్రజా సంఘాలు, పార్టీల నేతల ముందు ఆరోపన చేశారు. ఈ ఘటనపై సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి విచారణ చేపట్టాలని ఏసీపీ రంగస్వామికి ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగానే సోమవారం సీఐ రాంరెడ్డిని, కానిస్టేబుళ్లు 5గురిని సస్పెండ్ చేస్తున్నట్లు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.

# పితృవాక్య పాలన పరమోకృష్టం.. అదే సనాతన ధర్మం

## విద్యాశంకరభారతి స్వామిజీ

### తల్లిదండ్రులను మరిచినవాడు మనిషేకాదు : విశ్రాంత ఐఎఎస్ అధికారి కె.వి.రమణాచారి



కె.వి.రాఘవాచార్యులు స్మారక పండిత పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న అభినవోద్దండ విద్యా శంకరభారతి స్వామిజీ, రమణాచారి, వెంకటరెడ్డి, మామిడి హరికృష్ణ, తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 5, ప్రభాతవార్త :** పితృవాక్య పరిపాలనంటే అది పాటించి తీరాల్సిన పరమోకృష్టమైన ధర్మమని, అదే మన భారతదేశ సనాతనధర్మమని జగద్గురువులు పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యా శంకరభారతి స్వామిజీ తన అనుగ్రహభాషలో సెలవిచ్చారు. తండ్రి వాక్యం సనాతనమని, సాధించమని చెప్పిన విజ్ఞానాన్ని సాధించి ఆ సనాతన ధర్మాన్ని ఆచరించి అధ్యయనం చేసి లోకానికి అందించిన పుత్రుడే పుత్రుడని, తండ్రి స్మారకాలు చేస్తున్న రమణాచారి అలాంటివారిలో ఒకరని, చివరిగా పెద్దలమాటలు సద్దిమూటలని స్వామిజీ స్పష్టం చేశారు. డా. కె.వి. రమణాచారి ప్రారంభోప న్యాసంలో తన తండ్రి కె.వి.రాఘవాచార్యులు పేరుమీద నిర్వహిస్తున్న కార్యక్రమ నేపథ్యాన్ని, పురస్కారాల ప్రాశస్త్యాన్ని సవివరపరిచారు. మన ఎదుగుదలకు కారణమైన నిస్వార్థ తల్లిదండ్రులను గౌరవించి దైవంగా భావించాల్సిన బాధ్యత అవసరం ముఖ్యంగా యువతకుందని, మన పుట్టుక, దశ, ఇబ్బందుల కుటుంబం నుండి వచ్చామో మరచిపోతే మనుషులమే కాదని, వారి ఆశయాలను సాకారం చేస్తేనే జన్మకు సార్ధకత అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తిరుమల ఛారిటబుల్ ట్రస్ట్, సాధన సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సోమవారం రాత్రి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాశంకర భారతీస్వామి కరకమలాలమీదుగా డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, అయాచితం శ్రీధర్, సిహెచ్.లక్ష్మీనాథాచార్యులు, దైవజ్ఞశర్మ తదితరులతో కలిసి సంస్కృతాంధ్ర పండిత శిరోమణి పాలెం ప్రాచ్యకళాశాల పూర్వ ప్రధానాచార్యుడు డా. పెరుంబుదూరు శ్రీరంగాచార్యులును ఘనంగా సత్కరించి శ్రీవేదాంత దేశిక సాహితీ వ్యాఖ్యాత శిరోమణి వాచస్పతి మహోపాధ్యాయులు కె.వి.రాఘవాచార్యులు స్మారక పండిత పురస్కారాన్ని; ప్రముఖ విద్యావేత్త భాష్యం శ్రావణకుమార్‌ను ఘనంగా సత్కరించి చైతన్యశీలి డా. కె.వి.రమణాచార్య స్ఫూర్తి పురస్కారాన్ని ప్రదానంచేసి ఎంతగానో ప్రశంసించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సభకు సాధన నరసింహాచార్య స్వాగతం పలుకగా డా. కె.వి.రమణాచారి శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారిని ఘనంగా సన్మానించారు. చివరిగా పురస్కార స్వీకర్తలు తమ స్పందన తెలియజేశారు.

# ఇకపై పరిశుభ్రంగా పాఠశాలలు

## స్కూళ్ల పరిశుభ్రతకు నిధుల కేటాయింపు

### ఉపాధ్యాయుల సమావేశంలో ప్రకటించిన సిఎం రేవంత్.. వెంటనే ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఇకపై పరిశుభ్రంగా ఉండనున్నాయి. పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కోసం నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లోని టాయిలెట్లను శుభ్రం చేయడానికి, పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లకి నీటిని పోయడానికి అలాగే శానిటేషన్ కోసం నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

పాఠశాల విద్య శాఖలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని ఈ నెల 2న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలకి ఇకపై పారిశుధ్య కార్మికులను కేటాయిస్తామని ప్రకటించారు. అందులో భాగంగా పాఠశాలల్లో సౌకర్యాల కల్పన కోసం స్కూల్ ఫెసిలిటీ మెయింటెన్స్ గ్రాంట్‌ను ఇవ్వనున్నట్టు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జీవో ఎంఎస్ నంబర్ 21ని విడుదల చేశారు. ఈ జీవో ప్రకారం పాఠశాలలో ఉన్న విద్యార్థులకనుగుణంగా నిధులను కేటాయించనున్నారు. ఈ నిధులను పాఠశాలల్లోని అమ్మ ఆదర్శ పాఠశల కమిటీలకి కేటాయిస్తారు. ఈ నిధులను డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ట్రస్ట్(డీఎంఎఫ్‌టీ) నుంచి రిలీజ్ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏడాదిలో 10 నెలలపాటు నిధులను కేటాయిస్తారు.

మూడు నెలల ముందుగానే నిధులను విడుదల చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. 30 మంది విద్యార్థులున్న పాఠశాలకి నెలకి రూ. 3000, 31 నుంచి 100 వరకు ఉంటే.. రూ. 6000.. 101 నుంచి 250 మంది విద్యార్థులుంటే నెలకి రూ. 8000.. 251 నుంచి 500 మంది ఉంటే.. రూ. 12,000, 501 నుంచి 750 మంది విద్యార్థులుంటే రూ. 15000.. 750 మంది కంటే ఎక్కువ విద్యార్థులుంటే నెలకి రూ. 20వేలు మంజూరు చేయనున్నారు. ఇవి పాఠశాలలకి ఇచ్చే కంపోజిట్ గ్రాంట్‌వి కాకుండా అదనంగా సమగ్రశిక్ష నుంచి విడుదల చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 30,154 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకి ఈ నిధులను విడుదల చేయనున్నారు.

# రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు

## విధులు బహిష్కరించి పోలీసుస్టేషన్ ఎదుట నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన

**హైదరాబాద్ (పంజగుట్ట), ఆగస్టు 5, ప్రభాతవార్త:** రెండు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా తమను ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపిస్తూ నిమ్స్‌లో సెక్యూరిటీ సిబ్బంది సోమవారం విధులు బహిష్కరించి ఆందోళనకు దిగారు. అనంతరం పంజగుట్ట ఏసీపీ కార్యాలయంలోను, పంజగుట్ట పోలీసు స్టేషన్‌లోను ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం నిమ్స్‌లో సెక్యూరిటీ కోసం క్యాపిటల్ ఏజన్సీ నుండి గత కొన్ని సంవత్సరాలుగా దాదపు వందమంది సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత రెండు నెలల నుండి ఏజన్సీ నిర్వాహ కులు వీరికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. ఎంత మొత్తు కున్నా వీరి బాధలు వినే నాథుడే కరువయ్యాడు. దీంతో పలుమార్లు నిమ్స్ యాజమాన్యానికి కూడా వీరు ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో సోమ వారం నిమ్స్‌లో విధులు బహిష్కరించి పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేసి తమ ఆకలి బాధలు తీర్చాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



పంజగుట్ట పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న నిమ్స్ సెక్యూరిటీ సిబ్బంది

సోమ వారం సాయంత్రం నిమ్స్ యాజమాన్యం సెక్యూరిటీ ఏజన్సీ వారిని పిలిపించి చర్చలు జరిపినట్లు సమాచారం.

# డ్రగ్స్ స్మగ్లర్ల కట్టడిలో టి.నాబ్ పోలీసులకు సవాళ్లు

## పొరుగు రాష్ట్రాల పోలీసులతో అనేక సమస్యలు..

### పలు రాష్ట్రాల్లోనైతే డ్రగ్స్ డాన్‌లతో మిలాఖత్

**హైదరాబాద్, ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత సమా జంగా మార్చేందుకు తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) చేస్తున్న కృషికి రాష్ట్రంలోని అన్ని సర్కారీ విభాగాల నుంచి సహకారం అందు తున్నా పొరుగు రాష్ట్రాల పోలీసులతో చిక్కులు తప్పడం లేదు. పలు రాష్ట్రాల పోలీసులు డ్రగ్స్ స్మగ్లర్లతో నేరుగా సంబంధాలు కలిగివుండడంతో అక్కడ దాక్కున్న నేరగాళ్లను పట్టుకోవడం టి,నాబ్ పోలీసులకు సవాల్‌గా మారు తోంది. రాష్ట్రంలో ప్రతీనెల సగటున ఐదు కోట్ల రూపాయల విలువ చేసే మాదక ద్రవ్యాలను టి.నాబ్ పోలీసులతోపాటు ఈ విభాగం అందించే సమా చారంతో ఆయా ప్రాంతాల పోలీసులు పట్టుకుం టున్నారు. అయితే రాష్ట్రానికి వస్తున్న డ్రగ్స్ విలువ అంతకు రెట్టింపుగా వుంటుందని, రాష్ట్రం గుండా ఇతర రాష్ట్రాలకు వెళ్లే సరుకు విలువ ఇంతకన్నా భారీగా వుంటు ందని అంచనా. అయితే ఇందులో రాష్ట్రంలో వస్తున్న నేరగాళ్ల పట్టుబడుతుండగా వీరితో సంబంధాలు కలిగి ఇతర రాష్ట్రాలలో తలదాచుకుంటున్న నేరగాళ్ల పట్టు బడడం లేదు. వీరికోసం ఆయా రాష్ట్రాలలో టి.నాబ్ పోలీసులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నా వీరు వెళ్లేసరికి అక్కడి పోలీసుల సహకారంతో అక్కడ తలదాచుకుంటున్న నేరగాళ్లు సులభంగా తప్పించుకుంటున్నారు. ఈ విషయమై టి.నాబ్ ఉన్నతాధికారులు డిజిపితో భేటీ అయి దీనిపై ఆయా రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టే విషయంలో సహకారం కోరేందుకు సిద్ధమవుతున్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించాలన్న సర్కారు సంకల్పం అంత సులభంగా నెరవేరేలా కనిపించడం లేదు. రాష్ట్రంలో వస్తున్న డ్రగ్స్ ఇతర రాష్ట్రాల నుంచే రవాణా అవుతుండడం తెలిసిందే. ఒకప్పుడు రాష్ట్రంలో గంజా యి పంటను పలువురు సాగుచేసేవారు. అయితే ఈ విషయంలో సర్కారు కఠినంగా వుండడంతో 90 శా తం వరకు ఇది నిర్మూలన అయ్యింది. కేవలం భద్రాద్రి జిల్లా ఏజెన్సీలో కొన్నిచోట్ల గంజాయి పంట సాగవుతున్నట్లు పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. గతంలో ఉమ్మడి మెదక్, వరంగల్ జిల్లాలలో గంజాయి పంట సాగయ్యేది. గంజాయి విషయం అలావుంచితే హెరాయిన్, కొకైన్ సహా పలు రకాల డ్రగ్స్ ఇతర దేశాల నుంచి ముంబాయి, ఢిల్లీ విమానాశ్రయాలకు అక్కడి నుంచి తెలంగాణకు రైలు, రోడ్డు మార్గాలలో వస్తుండడం విదితమే. ఇదే సమయంలో గుజరాత్, ముంబాయి ఓడ రేవు ల్లో కూడా భారీగా డ్రగ్స్ స్మగ్లింగ్ అవుతుండగా ఇందులో కొంత భాగం తెలంగాణకు రైలు, రోడ్డు మార్గాలలో వస్తోంది. వీటిని నియంత్రించే విషయంలో పొరుగు రాష్ట్రాల పోలీసుల సహకారం చాలా అవసరం. టి.నాబ్ అధికారుల అంచనా ప్రకారం సగటున ప్రతిరోజు తెలంగాణలో సుమారు 40 లక్షల రూపాయలకు పైగా డ్రగ్స్ రవాణా అవుతుండగా ఇందులో కేవలం 16 లక్షల రూపాయల సరుకు మాత్రమే పట్టుబడుతోంది. పట్టుబడుతున్న డ్రగ్స్‌లో ఎక్కువగా గంజాయి వుంటోంది. గంజా యి ఒడిషా, ఎపి నుంచి తెలంగాణకు రవాణా అవుతోంది. ఇదే సమయంలో సింథటిక్ డ్రగ్స్ తెలంగాణలోనే తయారవుతున్నా ఇతర ప్రాంతాలు, విదేశాల్లో తయారవుతున్న ఈ రకం మాదకద్రవ్యాలు సైతం తెలంగాణకు ఎక్కువగా వస్తున్నట్లు టి.నాబ్ గుర్తించింది. తెలంగాణలో మాదకద్రవ్యాలను సమూ లంగా నిర్మూలించాలంటే మొదట ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న సరుకును ఆపాలని టి.నాబ్ అధికారులు కోరుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర సరిహద్దులతో పాటు అన్ని మార్గాలలో గల చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘాను ఏర్పాటు చేయడంతోపాటు మాదకద్రవ్యాలను వాసనతో గుర్తించి పట్టు కోవడంలో పోలీసు జాగిలాల సేవలను వాడుకోవాలని టి.నాబ్ భావిస్తోంది. అయితే రాష్ట్రంలో వీటిని ప్రవేశించకుండా చేసేందుకు ఇతర రాష్ట్రాలలో గల మార్గాలలో ఆ రాష్ట్ర పోలీసుల చేత విస్తృతంగా తనిఖీలు జరిపేలా చేయాలని టి.నాబ్ కోరుతోంది. దీంతో పాటు రాష్ట్రంలో పట్టు బడుతున్న డ్రగ్స్‌తో లింకులుండి ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న మాదకద్రవ్యాల స్మగ్లర్లరు పట్టుకునే విషయంలో ఆయా రాష్ట్రాల పోలీసులు తమకు పూర్తిగా సహకరిం చాలని కూడా టి.నాబ్ కోరుతోంది. ఇలా చేయడం వల్ల పొరుగు రాష్ట్రాలలో తలదాచుకున్న డ్రగ్స్ స్మగ్లర్లకు భ యం పట్టుకుని ఈ దందాను వదిలి పెట్టడమో... లేదా పారిపోవడమో చేస్తారని, ఇందులో ఏది జరిగినా తెలంగాణకు మేలు జరుగుతుందని టి.నాబ్ అధికారులు భా విస్తున్నారు. ఇక టి.నాబ్ 2023 మే నెలలో ప్రారంభం కాగా ఇప్పటి వరకు 70 కోట్ల రూపాయల మాదకద్రవ్యాలను పట్టుబడింది. ఈ సందర్భంగా 790 కేసులను నమోదు చేశారు. ఈ కేసులకు సంబం ధించి 1556 మందిని అరెస్టు చేశారు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఇది రెట్టింపు కావడం గమ నార్హం. టి.నాబ్ ఏర్పా టయ్యాక కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుబడుతున్నా వందల సంఖ్యలో నేరగాళ్ల అరెస్టవుతున్నా తెలంగాణలో మాదకద్రవ్యాల రవాణా ఆగడం లేదు. కొత్తవారు అనేక మంది స్మగ్లర్లుగా మారుతుండగా పబ్‌లు, రేవ్ పార్టీలలోనూ వీటి వాడకం పెరిగింది. ఇలా జరగడానికి ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న స్మగ్లర్లు అక్కడి పోలీసులతో సన్నిహిత సంబంధాలు కలిగి వుండడం ప్రధాన కారణమని టి.నాబ్ భావి స్తోంది. గోవాకు చెందిన బడా డ్రగ్స్ డాన్ ఎడ్విన్ న్యూన్స్ గోవాలో కొన్నేళ్లుగా తనకంటూ ఒక సామ్రా జ్యాన్నే ఏర్పాటు చేసుకున్నా అక్కడి పోలీసులు అతన్ని ఏమీ చేయలేక పోయారు. ఇతని సహచరు లు పలువురు తెలంగాణలో పట్టుబడిన తరువాత ఎడ్విన్‌ను అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు గోవాకు వెళ్లినపుడు అక్కడి పోలీసుల నుంచి సహకారం కొరవడింది. చివరకు ప్రత్యేక ఆపరేషన్ ద్వారా అతన్ని పట్టుకున్నారు. ఇటు వంటివి అనేక ఉదంతాలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న నేరగాళ్లను పట్టుకోవడం టి.నాబ్‌కు సవాల్‌గా మారుతోంది.

# చరిత్ర సృష్టించిన మహిళల టేబుల్ టెన్నిస్ టీమ్

## పారిస్ ఒలింపిక్స్‌లో మనికా, శ్రీజ, అర్చనల హవా

## పరుగులో సెమీస్‌కు కిరణ్ పహాల్

## గోల్ఫ్‌లో నిష్క్రమించిన శుభంకర్, గగన్‌జిల్




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల టేబుల్ టెన్నిస్‌లో భారత్ టీమ్ సంచలనం సృష్టించింది. టేబుల్ టెన్నిస్ టీమ్ ఈ వెంట్‌లో క్వార్టర్స్‌కు భారత్ చేరింది. ప్రిక్వార్టర్స్‌లో 3-2 తేడాతో రొమేనియాపై విజయం సాధించింది. దీంతో మనికా బాత్రా, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ, అర్చనా కామత్‌లతో కూడిన త్రయం ఒలింపిక్స్‌లో టేబుల్ టేబుల్ టెన్నిస్ మహిళల టీమ్ ఈవెంట్‌లో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి భారత్ జట్టుగా చరిత్ర లిఖించింది. సోమవారం జరిగిన టేబుల్ టెన్నిస్‌లో తొలుత డబుల్స్‌లో ఆకుల శ్రీజ, అర్చనా కామత్ జోడీ అద్భుతంగా ఆడి మూడు గేమ్‌ల్లోనూ ఆధిక్యంలో నిలిచింది. 11-9, 12-10, 11-7తో దయాకోను, సమర ఎలిజబెటాను ఓడించడంతో భారత్ ఆధిక్యం దిశగా దూసుకెళ్లింది. ఆ తర్వాత సింగిల్స్ మెదటి మ్యాచ్‌లో మనికా బత్రా చెలరేగిపోయింది. 11-5, 11-7, 11-7తో బెర్నాడెట్టేను మట్టికరిపించింది. తర్వాత రొమేనియా పుంజుకుంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి 2-2తో స్కోరును సమం చేసింది. హోరాహోరీగా సాగిని సింగిల్స్ రెండో మ్యాచ్‌లో శ్రీజ 11-8, 4-11, 11-7, 6-11, 8-11 ఎలిజబెటా చేతిలో పోరాడి ఓడింది. మూడో మ్యాచ్‌లో అర్చనా కామత్ 5-11, 11-8, 7-11, 9-11తో బెర్నాడెట్టే చేతిలో పరాజయం చవిచూసింది. ఫలితాన్ని తేల్చే ఐదో మ్యాచ్‌లో దయాకోనుపై తొలి గేమ్‌లో మనికా 11-5తో సునాయసంగా గెలిచింది. రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుండి గట్టి పోటీ ఎదురైనా 11-9తో నెగ్గింది. కీలకమైన మూడో గేమ్‌లో మనికా 0-2తో వెనకబడినా, తదుపరి పుంజుకుని 8-5తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత ప్రత్యర్థి జోరు పెంచడంతో భారత్ త్రయం విజయంపై ఉత్కంఠ నెలకొంది. చివరకు మనికా 11-9తో మూడో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో భారత్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

**షూటింగ్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో పోరు**

పారిస్ ఒలింపిక్స్ షూటింగ్‌లో భారత్‌కు మరో కాంస్య పతకం సాధించే అవకాశం లభించింది. స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత్ షూటర్లు మహేశ్వరి చౌహాన్-అనంత్‌జిత్ సింగ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించారు. మూడు రౌండ్లలో కలిపి భారత్ 146 పాయింట్లు దక్కించుకుని నాలుగో స్థానంలో నిలిచింది. చైనా జోడీ జియాంగ్, జియాన్లిన్ కూడా 146 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది. మూడు రౌండ్లలో మహేశ్వరి వరుసగా 24, 25, 25 (మొత్తం 74), అనంత్ 25, 23, 24 (మొత్తం 72) సాధించారు.

**మెరుగైన ప్రదర్శన చేసి సెమీస్‌కు కిరణ్ పహాల్**

అథ్లెటిక్స్ మహిళల 400 మీటర్ల పరుగు తొలి రౌండ్‌లో కిరణ్ పహాల్ మెరుగైన ప్రదర్శన చేసింది. హీట్ 5లో 52.51 సెకన్లలో పరుగు పూర్తి చేసి ఏడో స్థానంలో నిలిచింది. దీంతో సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధించేందుకు రేపిచేంజ్ రౌండ్ రూపంలో మరో అవకాశం దక్కించుకుంది. రేపిచేంజ్ రౌండ్ ఈ నెల 6వ తేదీన ప్రారంభం కానుంది.

**గోల్ఫ్‌లో నిరాశే**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ గోల్ఫ్ ప్లేయర్లు నిరాశనే మిగిల్చారు. విశ్వ క్రీడల్లో గోల్ఫ్ ప్లేయర్లు శుభంకర్, గగన్‌జిత్ ఆట ముగిసింది. పారిస్ వేదికగా జరిగిన గోల్ఫ ఇండివిజ్యువల్ స్ట్రోక్ ప్లే రౌండ్-4లో శుభంకర్, గగన్‌జిత్‌లు ఇరువురూ నిష్క్రమించారు. ఈ పోటీలో శుభంకర్ 283 స్కోర్‌తో 40వ స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. అలాగే గగన్‌జిత్ 285 పాయింట్లతో 45వ స్థానానికి చేరుకోవడంతో పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అయితే గోల్ఫ్‌లో తక్కువ స్కోర్‌తో ఉన్న ప్లేయర్లు మెరుగైన ర్యాంక్ దక్కించుకోవడం విశేషం.



# పాక్ పర్యటనకు భారత్ నో

## రూ.544 కోట్లతో ప్లాన్ బి.. ఛాంపియన్ ట్రోఫీ కోసం ఐసిసి ప్రత్యమ్నాయం

**ఢిల్లీ:** ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ-2025 టోర్నీ నిమిత్తం పాకిస్థాన్ పర్యటనకు భారత్ అంగీకరించకపోవడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రత్యమ్నాయంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఛాంపీయిన్ ట్రోఫీ కోసం 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బిని ప్రతిపాదించింది. ఇదే సమయంలో ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఎలా సిద్ధమైందనే దానిపై ఇప్పటికీ ఈ విషయంపై ఏమీ చెప్పలేకుండా ఉంది. భారత్ జట్టు పాకిస్థాన్ వెళ్లి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడే అంశంపై ఇంకా పాక్ క్రికెట్ బోర్డు ఆశతో ఎదురు చూస్తూనే ఉంది. అంతేకాకుండా శ్రీలంకలో జరగబోయే ఐసీసీ టోర్నీకి తాము రాబోమని, ఇలా రకరకాలుగా భారత్‌పై పాక్ వత్తిడి తెచ్చే యత్నం చేస్తోంది. అయినా పాక్ వెళ్లే విషంలో ఏ మాత్రం భారత్ నిర్ణయంలో ఎటువంటి మార్పు వచ్చే అవకాశాలు మాత్రం కనిపించడం లేదు. దీంతో పాక్ ఛాంపీయన్ ట్రోఫీకి సంబంధించిన సన్నాహాలు సందిగ్ధంగా మారాయి. అయితే దీనిపై క్రికెట్ కౌన్సిల్ సన్నద్ధమవుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఆండేందుకు టీమిండియా పాకిస్థాన్ వెళ్లే అవకాశాలు కనిపించకపోవడంతో ఇటువంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు క్రికెట్ కౌన్సిల్ 544 కోట్ల రూపాయలతో ప్లాన్ బితో సిద్ధంగా ఉంది. కొలంబోలో ఇటీవల ముగిసిన వార్షిక సమావేశంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర బోర్డు సభ్యుల ముందు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ఇచ్చిన 65 మిలియన్ డాలర్లు (544 కోట్ల రూపాయలు కంటే ఎక్కువ)కు సంబంధించిన ప్లాన్ బిలో సమాచారం అందించింది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం ఈ మొత్తాన్ని పాకిస్థాన్‌కు ఇప్పటికే ఐసీసీ అందించినట్లు సమాచారం. ఈవెంట్ కోసం పిసిబి అందుకున్న మొత్తం, టోర్నమెంట్ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడం వల్ల అయ్యే ఖర్చులను కూడా కవలర్ చేస్తుంది. అంటే పిసిబి అదనంగా మరింత నిధులు అందిస్తోంది. ఈ సొమ్ముతో పాకిస్థాన్ వెలుపల వేరే వేదికలో టీమిండియా, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లను నిర్వహించేందుకు ఉపయోగించనుంది. అంటే భారత్, పాక్ మధ్య జరిగే మ్యాచ్‌లు హైబ్రీడ్ పద్ధతిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ఈ పద్ధతిన శ్రీలంక లేదా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాల్లో జరిపే విషయమై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పరిశీలిస్తోంది. హైబ్రీడ్ పద్ధతిన పాక్‌తో మ్యాచ్‌ల ఆడేందుకు ఇప్పటికే భారత్ ముందుకువచ్చినా, అందుకు పాక్ క్రికెట్ బోర్డు వ్యతిరేకించింది. అయితే క్రికెట్ కౌన్సిల్ మాత్రం ప్రత్యమ్నాయంలో భాగంగా హైబ్రీడ్ పద్ధతిన భారత్, పాక్ మధ్య మ్యాచ్ నిర్వహించేందుకు నిమిత్తమే ప్లాన్ బిని తెరముందుకు తెచ్చింది.



# పారిస్‌లో భారత్ హాకీ దూకుడు

## నేడు సెమీఫైనల్ పోరు

## విశ్వ క్రీడల్లో భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు

## గత ఒలింపిక్స్‌లో హాకీ ఖాతాలో 12 పతకాలు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ హాకీ జట్టు దూకుడును ప్రదర్శిస్తోంది. ఇప్పటికే క్వారన్టర్ ఫైనల్లో ప్రపంచ నంబర్ 2 బ్రిటన్‌ను ఓడించి సెమీస్‌కు చేరింది. 6న సెమీ ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధమైంది. ఏ మైనా ఈ ఒలింపిక్స్‌లో కూడా పతకాన్ని సాధించాలనే పట్టుదలతో భారత్ హాకీ జట్టు ఉంది. కాగా గత విశ్వ క్రీడల్లో భారత్ హాకీ జట్టుకు మంచి ట్రాక్ రికార్డు ఉంది. ఇప్పటి వరకూ జరిగిన గత ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ హాకీ జట్టు 12 పతకాలను సాధించింది. వీటిలో 8 స్వర్ణ పతకాలు, 3 కాంస్య పతకాలు, ఒక రజత పతకం ఉన్నాయి. 1928లో జరిగిన ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్‌లో ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను 3-0తో ఓడించిన భారత్ హాకీ జట్టు తన ఖాతాలో తొలి పతకాన్ని నమోదు చేసింది. ఒలింపిక్స్‌లో భారత్‌కు ఇదే తొలి, బంగారు పతకం కావడం విశేషం. అలాగే 1932లో లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ మరోసారి స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఈ ఫైనల్స్‌లో భారత్ హాకీ జట్టు అమెరికాను 24-1తో ఓటమిపాల్జేసింది. ఒలింపిక్స్ హాకీ చరిత్రలో ఇది అతి పెద్ద విజయంగా నమోదైంది. అలాగూ 1936లో బెర్లిన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో దిగ్గజ ప్లేయర్ ధాన్య చంద్ నేతృత్వంలో భారత్ జట్టు జర్మనీని 8-1 తేడాతో ఓడించింది. దీంతో హ్యాట్రిక్ గోల్డ్ మెడల్స్‌ను సాధించింది. కాగా రెండో ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఈ విశ్వ క్రీడలు జరగ లేదు. తదుపరి 1848లో లండన్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని సాధించింది. స్వాతంత్ర్యం అనంతరం భారత్ హాకీ జట్టు సాధించిన తొలి పతకం ఇదే కావడం గమనార్హం. ఇక 1952 హెల్సింకి ఒలింపిక్స్‌లో నెదర్లాండ్‌ను ఓడించి భారత్ బంగారు పతకాన్ని సాధించింది. వరుసగా భారత్ కాతాలో ఇది ఐదో గోల్డ్ మెడల్‌గా నమోదైంది. 1956 మెల్ బోర్స్ ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ హాకీ జట్టు మరో స్వర్ణాన్ని సాధించింది. దీంతో ఒలిపింక్స్‌లో భారత్ హాకీ జట్టుకు వరుసగా 6వ బంగారు పతకంగా రికార్డు చోటు చేసుకుంది. అదేవిధంగా 1960 రోమ్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో పాకిస్థాన్‌పై భారత్ హాకీ టమ్ ఓడిపోయింది. అయితే రెండో స్థానంలో ఉండటంతో భారత్‌కు రజత పతకం దక్కింది. 1964 టోక్యో ఒలిపిక్స్‌లో పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారాన్ని తీర్చుకుంది. ఈ ఒలిపింక్స్‌లో పాకిస్థాన్‌ను ఓడించి మరో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. 1968 మెక్సికో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం, 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్లో పాక్ చేతిలో ఓడిన భారత్ హాకీ టీమ్ కాంస్యం సాధించింది. 1980 మాస్కో ఒలింపిక్స్‌లో ఫైనల్‌లో స్పెయిన్‌ను ఓడించిన భారత్ మరో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. ఇక 41 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 2021 టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు కాంస్యం దక్కింది. 5-4 తేడాతో జర్మనీని ఓడించి పతకాన్ని దక్కించుకుంది. ఇప్పుడు ఈ పారిస్ ఒలింపిక్స్‌లో కూడా అదరగొట్టి మరో పతకాన్ని ఖాతాలో వేసుకోవాలని భారత్ హాకీ జట్టు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

# పారిస్‌లో భారత్ పురుషుల హాకీ టీమ్‌కు షాక్

## నిబంధనల ఉల్లంఘనపై డిఫెండర్ అమిత్ రోమిదాస్ సస్పెన్షన్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత పురుషుల జట్టుకు భారీ షాక్ తగిలింది. డిఫెండర్ అమిత్ రోహిదాస్ ఒక మ్యాచ్ సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతడు తాజాగా గ్రేట్ బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫనల్ మ్యాచ్‌లో హాకీ ఫెడరేషన్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించాడని ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్ఐహెచ్) పేర్కొంది. ఈ మేరకు అమిత్‌ను ఒక మ్యాచ్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఫెడరేషన్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. దీంతో అతడు ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్ మ్యాచ్‌కు దూరం కానున్నాడు కాగా ఈ నెల 6వ తేదీన జర్మనీతో టీమిండియా హాకీ జట్టు తలపడనుంది. దీంతో భారత్ ఈ మ్యాచ్‌లో 16 మందితో ఆడాల్సి ఉండగా, అమిత్ సస్పెండ్‌తో 15 మంది స్క్వాడ్‌తోనే బరిలోకి దిగాల్సి ఉంటుంది.

# వాణిజ్యం


# నేటి నుంచే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ మీట్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ఆగస్టు 6 నుంచి 8 వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీరేట్లను తగ్గిస్తారా లేదా అనేది నిర్ణయించనున్నారు. ఆర్‌బిఐ ఫిబ్రవరి 2023 నుంచి దేశంలో వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తోంది. మానిటరీ పాలసీకి సంబంధించి వివరాలనుఆగస్టు 8న ఆర్‌బిఐగవర్నర్ వెల్లడించనున్నారు. ఆర్‌బిఐ సమావేశం వేళ అందరి దృష్టి రెపో రేటు పైనే ఉంది. దాదాపు ఏడాదిన్నరగా ఆర్‌బిఐ రెపోరేటును 6.5శాతం వద్ద స్థిరంగా ఉంచింది. ఈ సారి కూడా రెపోరేటులో ఎలాంటి మార్పు ఉండబోదని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వడ్డీరేట్లను తగ్గించే ముందు ఆర్‌బిఐ మరికొంత కాలం వేచి ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయంతో ప్రస్తుతం ఆర్‌బిఐ రెపోరేటులో ఎలాంటి మార్పును చేయడం లేదు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ కూడా వడ్డీరేట్లను స్థిరంగా ఉంచింది. ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీరేట్లను తగ్గించే సూచనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో ఆర్‌బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావే శానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ ఆర్థిక వృద్ధిరేటు కూడా సరైన వేగాన్ని కొనసాగిస్తోందని నిపుణులు చెబుతున్నారు. చివరి సారిగా ఫిబ్రవరి 2023లో సెంట్రల్ బ్యాంకు రెపోరేటును 6.5 శాతానికి పెంచింది. దీని తర్వాత 7 సార్లు దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ద్రవ్యోల్బణం కూడా 5.1శాతంగా ఉంది. ఇది మరింత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం తగ్గితే ఆర్‌బిఐ వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉంది. ద్రవ్యో ల్బణాన్ని 4శాతం వద్దే ఉంచాలనుకుంటున్నామని ఆర్‌బిఐ గత సమావేశం తర్వాత చెప్పారు. నిర్ణయించుకోవడానికి వారికి మూడు నెలల సమయం ఇచ్చినట్లు తెలిపారు.



# రూ.15 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, ఆగస్టు 5:** దేశీయ స్టాక్ మార్కె ట్ సూచీలు సోమవారం భారీనష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఆరంభంలోనే 2,400 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్‌ను ఆరంభించిన సెన్సెక్స్, ఇంట్రాడేలో 2600 పాయింట్ల వరకు నష్టాల్లోకి జారుకుంది. నిఫ్టీ 24,300 దిగువన ఖాతా తెరిచిన నిఫ్టీ, ఓ దశలో 24వేల స్థాయిని కోల్పోయింది. ఆఖర్లో కాస్త కోలుకుని 24వేల ఎగువన ముగిసింది. దలాల్ స్ట్రీట్‌లో ఒక్కసారిగా ఏర్పడిన కుదుపు కారణంగా రూ.15 లక్షల కోట్లు ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.457 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 2,222.55 పాయింట్లు నష్టపోయి 78,759.40 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 662 పాయింట్లు నష్టపోయి 24,055 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.02గా ఉంది.



హిందుస్థాన్ యూనిలీర్, నెస్లే ఇండియా వంటి షేర్లు మాత్రమే లాభాల్లో కొనసాగా యి. టాటా మోటార్స్ 7.32శాతం, అదానీ పోర్ట్స్ 5.93శాతం, టాటా స్టీల్ 5.31శాతం, ఎస్‌బిఐ 4.34శాతం, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ 4.19శాతం ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 75.35డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్సు 2,465 డాలర్ల స్థాయిలో కొనసాగింది. అమెరికాలో జులైనెలలో ఉద్యోగాల కల్పన అంచనాల కంటే నెమ్మదించింది. దీంతో మాంద్యం ముంచుకొస్తుందనే ఊహాగానాలు బలపడ్డాయి. వ్యవసాయేతరరంగాల్లో జులై నెలలో 1.14 లక్షల ఉద్యోగాలు మాత్రమే నమోదైనట్లు అక్కడి లేబర్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. వాస్తవానికి ఇది 1.75 లక్షల వరకు ఉండొచ్చని ముందుగా అంచనా వేశారు. జనాభావృద్ధికి అనుగుణంగా ఉపాధి అవకాశాలను కల్పించాలంటే ఈ సంఖ్య 2 లక్షల వరకు ఉండాలని గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవంగా ఆ సంఖ్య చాలా దిగువన ఉండడంతో మాంద్యం రావొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. మరోవైపు అక్కడ నిరుద్యోగిత రేటు 4.3 శాతానికి చేరుకుంది.

# 70 యేళ్లకు గౌతమ్ అదానీ రిటైర్‌మెంట్



**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ తన వారసత్వ ప్రణాళికను ప్రకటించారు. 70యేళ్ల వయసులో బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన వయసు 62 యేళ్లు. 2023లో తన కుమా రులకు వ్యాపారాలను అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ విషయాలను ఆయన తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. బాధ్యతల బదిలీ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాఫీగా, సజావుగా జరగాలని రెండో తరానికి సూచించి నట్లు అదానీ పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు 213 బిలియన్ డాలర్లు. మొత్తం 10 నమోదిత సంస్థలు ఉన్నాయి. మౌలికం, పోర్టులు, షిప్పింగ్, సిమెంట్, స్వచ్ఛ ఇంధనం, విమానాశ్రయాలు, మీడియా సహా పలు రంగాల్లోకి అదానీ గ్రూప్ విస్తరించింది. తన తర్వాత వ్యాపారాలను ఉమ్మడిగా నిర్వహిస్తారా లేక ఎవరికి వారు వేరుగా ఉంటారా అని కుమారులు కరణ్, జీత్‌లతో పాటు సోదరుల వారసులు ప్రణవ్, సాగర్‌లను ప్రశ్నించినట్లు ఈ ఇంటర్వ్యూలో గౌతమ్ అదానీ వెల్లడించారు.

# ఆరోగ్య బీమాపై జిఎస్‌టి..

**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై వస్తు, సేవల పన్ను తొలగించాలన్న డిమాండ్ల వేళ ఆసక్తికర గణాంకాలను కేంద్రం పార్లమెంట్ ముందుంచింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంలపైనే రూ.8,263 కోట్ల జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం పార్లమెంట్‌కు తెలిపింది. ఈ మేరకు లోక్ సభ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి సోమవారం లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జిఎస్‌టిని తొలగించాలని ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖ రాశారు. తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఇదే తరహా విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీటిని తొలగించాలంటూ పలు విజ్ఞప్తులు వచ్చినట్లు పంకజ్ చౌధరి వెల్లడించారు. ఈ రెండు రకాల బీమా ప్రీమియంలపై ప్రస్తుతం 18శాతం చొప్పున జిఎస్‌టి వసూలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే పేదలు, దివ్యాంగుల కోసం ఉద్దేశించిన రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, జన ఆరోగ్య బీమా పాలసీ, నిర్మయ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ వంటి కొన్ని రకాల బీమీ పాలసీ ప్రీమియంలను జిఎస్‌టి నుంచి మినహాయించినట్లు చౌధరిచెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.8,262.94 కోట్లు, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7,638 కోట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.5,354 కోట్లు ఆరోగ్య బీమాపై జిఎస్‌టి రూపంలో వచ్చినట్లు మంత్రి చెప్పారు. జిఎస్‌టి తొలగింపుపై కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జిఎస్‌టి కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



# దేశీయ రూట్లలోనూ ఇండిగో బిజినెస్ క్లాస్




**న్యూఢిల్లీ, ఆగస్టు 5:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కీలక నిర్ణయం తీసుకుంది. 12 ఎంపిక చేసిన దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది. నవంబర్ మధ్య నుంచి ఇవి అందు బాటులోకి వస్తాయని తెలిపింది. సంస్థ కార్యకలాపాలు ప్రారంభమై 18 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ విషయాలు వెల్లడించింది. కొత్తగా ప్రవేశపెట్టనున్న బిజినెస్ క్లాస్ టిక్కెట్లు మంగళవారం నుంచే బుకింగ్‌కు అందుబాటులోకి వసానతయని ఇండిగో సిఇఒ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, విస్తారా మాత్రమే దేశీయ మార్గాల్లో బిజినెస్ క్లాస్ సీట్లను ఆఫర్ చేస్తున్నాయి. ఈ సందర్భంగా ఇండిగో బ్లూచిప్ పేరిట కస్టమర్ లాయల్టీ ప్రోగ్రామ్ ను కూడా తీసుకొస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం మరో ఏడు అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమాన సర్వీసులను ప్రారంభించనున్న ట్లు ఇండిగో తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థ రోజూ 2వేల విమాన సర్వీసులను 120 గమ్యస్థానాలకు నడుపుతోంది. వీటిలో 33 విదేశీ నగరాలున్నాయి. దేశీయ విమానయాన సర్వీసులలో ఇండిగో మార్కెట్ వాటా 61శాతం. జూన్ చివరి నాటికి ఈ కంపెనీ వద్ద 382 విమానాలున్నాయి. వీటిలో 18 లీజుపై తీసుకున్నారు.

# దిగివచ్చిన పప్పుల ధరలు!

**ముంబై, ఆగస్టు 5:** ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాల ధరలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు గుడ్‌న్యూస్ వచ్చింది. దాదాపు యేడాది కాలంగా పెరుగుతూ వస్తున్న పప్పుల ధరలు ఇప్పుడు తగ్గడం ప్రారంభించాయి. రానున్న నెలల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. గత నెల రోజులుగా దేశంలోని వివిధ మార్కెట్లలో పప్పుల ధరలు తగ్గుముఖం పట్టాయని కూడా కొన్ని కథనాలు



వెలువడ్డాయి. కందిపప్పు, పెసరపప్పు, మినప పప్పుల ధరలు తగ్గుతున్నాయని ఓ నివేదిక పేర్కొంది. పప్పుల రిటైల్ ద్రవ్యోల్బణం జనవరిలో 19.54శాతం ఉండగా, జూన్‌లో 16.07 శాతానికి తగ్గింది. వినియోగదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం కందిపప్పు రిటైల్ ధరలు కిలోకు రూ.160కి దిగివచ్చాయి. నెల క్రితంతో పోలిస్తే ఇది 5.8శాతం తగ్గుదల నమోదు అయింది. మైసూర్ పప్పు నెల క్రితం కంటే 10శాతం తగ్గింది. గత నెల రోజులుగా ప్రధాన మండీల్లో కందిపప్పు, ఇతర పప్పు ధరలు 4శాతం తగ్గాయని అధికారులు చెబుతున్నారు. రానున్న నెలల్లో పప్పుల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ప్రయత్నాల వల్ల దిగుమతులు పెరగడమే ధరలు తగ్గడానికి కారణంగా చెబుతున్నారు. పప్పుల ధరలను నియంత్రించడానికి, కందిపప్పు, పెసరపప్పు, మైసూర్ పప్పుల సుంకం రహిత దిగుమతిని ప్రభుత్వం 31 మార్చి 2025 వరకు పొడిగించింది. దీంతో పప్పుల దిగుమతి పెరుగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14